WWW.nindam.co.in


తెలుగు దినపత్రిక

# నినాదం

నిఖార్సైన జర్నలిజం

సోమవారం, జూలై 29, 2024 | సంపుటి - 20 | సంచిక 319 | వెల - 6 | పేజీలు - 12

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar.



## గోడమీది పిల్లిలా ఎంఐఎం..

- ఎవరు అధికారంలో ఉంటే వారి చెంతకు
- కేంద్ర మంత్రి బండి సంజయ్

**హైదరాబాద్, నినాదం:**

రాష్ట్రంలో ఎంఐఎం గోడమీది పిల్లిలాంటిదని, ఎవరు అధికారంలో ఉంటే వారి చెంతకు చేరుతుందని కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ ఎద్దేవా చేశారు. అధికారం పోగానే వారితో సంబంధాలు తెంపేసుకుంటుందని విమర్శించారు. పాతబస్తి లాల్‌దర్వాజ బోనాల సందర్భంగా చార్మినార్ వద్ద భాగ్యలక్ష్మి అమ్మ వారికి ప్రత్యేక పూజలు చేశారు. ▸▸2లో..

# గురి అదిరింది..



## పారిస్ ఒలంపిక్స్‌లో భారత్ బోణీ..

- షూటర్ మను భాకర్‌కు కాంస్యం
- 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ ఫైనల్‌లో మూడో స్థానం
- షూటింగ్ విభాగంలో తొలి మెడల్ సాధించిన మొదటి మహిళగా రికార్డ్

02

*కాంస్య పతకం గెలిచిన తర్వాత మను భాకర్ మాట్లాడుతూ.. "ఈ పతకం భారత్‌కు ఎప్పుడో రావాల్సింది. చాలాకాలం నిరీక్షణ తర్వాత ఈ పతకం మన దేశానికి అందింది. ఈ క్రీడల్లో భారత్ మరిన్ని పతకాలు సాధించాలని నేను కోర కుంటున్నా' : మను

న్యూఢిల్లీ, నినాదం:

పారిస్ ఒలంపిక్స్ 2024లో భారత్ ఎట్టకేలకు ఖాతా తెరిచింది. ఈ విశ్వ క్రీడలు ప్రారంభమైన మూడో రోజున ఓ కాంస్య పతకం భారత్ తన ఖాతాలో వేసుకుంది. ఈ మెడల్‌ను భారత షూటర్ మను భాకర్ అందించడంతో.. యావత్ భారతావని సంబరాలు మునిగితే లుతోంది. ఆదివారం చటీరోక్స్ షూటింగ్ సెంటర్ వేదికగా జరిగిన మహిళల 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ ఫైనల్ లో ఆమె మూడో స్థానంలో నిలిచి, కాంస్య పతకం సొంతం చేసుకుంది. దీంతో.. షూటింగ్ విభాగంలో తొలి మెడల్ సాధించిన మొదటి మహిళా షూటర్‌గా మను చరిత్ర సృష్టించింది.



## కాలజ్ఞానికి మనిషి ఎఫెక్ట్..!

### భూస్వామి స్వార్థానికి పూజలు కరువు

### బ్రహ్మంగారి గుడి నీట మునక

### ఆందోళన వ్యక్తం చేస్తున్న భక్తులు

**కోరుట్ల, జులై 28(నినాదం):**

ఓ భూ కబ్జాదారుని ఆకృత్యానికి బ్రహ్మంగారి జరపవలసిన పూజలు ఆగి పోయాయి. కోరుట్ల పట్టణంలోని ఐలాపూర్ రోడ్ లో పట్టణానికి చెందిన ఓ భూస్వామి మున్సిపల్ డ్రైనేజ్ ను, రోడ్డును కబ్జా చేశాడు. దీంతో వర్షపు వరద నీరు, మురికి నీరు బ్రహ్మంగారి ఆలయ పరిసరాలలో నిండిపోవడంతో గుడిని మూసి వేయవలసిన పరిస్థితి ఏర్పడింది. తరువాయి2లో..

బ్రహ్మంగారు అంటే కాలజ్ఞాని. ప్రస్తుత సమాజంలో కూడా బ్రహ్మంగారి వాక్కులను అందరూ గుర్తు చేసుకుంటారు. కొన్ని వందల సంవత్సరాల క్రితమే ఆయన చెప్పిన పలు అంశాలు ఇప్పటికీ జరుగుతున్నాయని ప్రజల నమ్మకం. అలాంటి కాలజ్ఞానికే ఓ మనిషి తన ఎఫెక్ట్ చూపించాడు. దేవుడిని పూజలు అందుకోకుండా చేశాడు. గుడి నీటి మునిగినప్పటికీ ఆయనలో ఎలాంటి చలనం లేదు. భక్తులంతా ఈయన వ్యవ హారంపై ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.





## ఢిల్లీ ఘటనపై సీఎం రేవంత్ ఆరా

**హైదరాబాద్, నినాదం:**

ఢిల్లీలో భారీ వర్షాలకు సివిల్స్ కోచింగ్ సెంటర్ సెల్లార్‌లోకి వరద నీరు చేరడంతో ముగ్గురు అభ్యర్థులు మృతిచెందారు. ఈ ఘటనపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్పందించారు. ఈ ఘటన చాలా బాధాకర మని సీఎం అన్నారు. తక్షణమే సహాయ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. తెలంగా ణకు చెందిన విద్యార్థులు ఎవరైనా ఉన్నారో అని ముఖ్యమంత్రి ఆరా తీశారు. ▸▸2లో

## మూడు బ్యారేజీలు తప్ప మిగితా రిజర్వాయర్లను వాడుకుంటాం

- మేడిగడ్డ నింపితే భద్రాద్రి రామునికి ముంపు ముప్పు
- కేటీఆర్ గోబెల్స్‌కి మించి అబద్ధాలు ప్రచారం
- నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి



**హైదరాబాద్, నినాదం:**

కాళేశ్వరంలో మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీలు తప్ప మిగిలిన అన్ని బ్యారేజీలు నింపుతామని రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. ఆదివారం(జులై 28) జలసౌధలో నిర్వ హించిన మీడియా సమావేశంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడారు. 'కాళే శ్వరం లో మూడు బ్యారేజీలు తప్ప మిగతా అన్ని రిజర్వాయర్లను వాడుకుంటాం. కాళేశ్వరం నీళ్లు రాక ఉత్తర తెలంగాణ ప్రజలు ఇబ్బంది పడితే దానికి కారణం గత బీఆర్ఎస్ ప్రభుత్వమే. మేడిగడ్డ, అన్నారం, సుందిల్ల మూడు బ్యారేజీలు డ్యామేజ్ అయ్యాయి. కేటీఆర్ బాధ్యత లేకుండా మాట్లాడుతున్నారు. కేటీఆర్ జోసఫ్ గోబెల్స్ కి మించి అబద్ధాలు ప్రచారం చేస్తున్నారు. మేడిగడ్డ, అన్నారం, సుందిల్ల బ్యారేజీల్లో నీళ్లు ఆపితే జరిగే ప్రమాదానికి ఎవరు భాధ్యత వహిస్తారు. తరువాయి2లో..

## ఢిల్లీలో జరిగింది.. తెలంగాణలో కూడా జరగొచ్చు..

- గోషామహల్ బీజేపీ ఎమ్మెల్యే రాజా సింగ్

**హైదరాబాద్, నినాదం:**

ఢిల్లీలో జరిగిన ప్రమాదం తెలంగాణలో కూడా జరుగవచ్చని, తెలంగాణ ప్రభుత్వం దీనిపై దృష్టి పెట్టాలిని కోరుకుంటున్నానని గోషామహల్ బీజేపీ ఎమ్మెల్యే రాజా సింగ్ అన్నారు. ఢిల్లీలో రావుస్ స్టడి సర్కిల్ లో సెల్లర్లో మునిగి ముగ్గురు చనిపోయారని తెలిపారు. తరువాయి 12లో..

## నిరంకుశ పాలనతో రాష్ట్రాలు కుదేలు

### ప్రజాగ్రహంలో కొట్టుకుపోయిన నేతలు

### ఆత్మవిమర్శతో పాలన చేస్తేనే అభివృద్ధి

**న్యూఢిల్లీ,జూలై27(నినాదం):**

అధికారం శాశ్వతమని ఏ రాజకీయ పార్టీ అయినా అనుకుంటే పొరపాటు. వివిధ రాష్ట్రాల్లో అధికారంలో ఉన్న ప్రాంతీయ పార్టీలు ఆర్థిక క్రమశిక్షణతో పాటు,రాజకీయ క్రమశిక్షణ కూడా పాటించకుంటే మట్టికరచి పోతాయని గతంలో అనేక సందర్భాల్లో చూశాం. ఇటీవలి ఎన్నికల్లో ఉభయ తెలుగు రాష్ట్రాల్లో ఇదే జరిగింది. నిరంకుశంగా పాలించి, అప్పులను మిగిల్చిన నేతల్లో పాశ్చాత్తాపం కానరావడం లేదు. వీరి పాలన దేశానికి ఓ హెచ్చరిక కావాలి. ▸▸2లో

## వరదలతో అంటువ్యాధుల ప్రమాదం

### పారిశుధ్య పనులకు పెద్దపీట వేయాలి

### సీజనల్ వ్యాధుల నివారణకు ఇదే మార్గం



వివరాలు 2లో..

## వైభవంగా గాంధారి మైసమ్మ జాతర

# అంబరాన్నంటిన సంబరం

### భారీగా ఆషాఢ బోనాల సమర్పణ

### పెద్ద ఎత్తున తరలివచ్చిన భక్తులు

### ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన జోగినులు







**రామకృష్ణాపూర్, నినాదం:**

ఆషాడ బోనాల పండుగ మంచిర్యాల జిల్లా కేంద్రంలోని గాంధారి మైసమ్మ ప్రాంగణంలో అంగరంగ వైభవంగా జరిగాయి. ఆషాడ మాస ప్రారంభం నుండి ప్రతిరోజు ఇక్కడ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. ఆదివారం లక్ష మందికి పైగా హాజరైన ఈ వేడుకలలో భారీగా మహిళలు పాల్గొని మైసమ్మకు బోనాలు సమర్పించారు. అంతకుముందు బొక్కలగుట్ట గ్రామం నుండి ఊరేగింపుగా మహిళలు బోనాలను ఎత్తుకొని వచ్చారు. అక్కడ జరిగిన ప్రత్యేక పూజలలో చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి, మంచిర్యాల జడ్పీ చైర్మన్ నల్లాల భాగ్యలక్ష్మి, మాజీ ఎమ్మెల్యే నల్లాల ఓదెలు, క్యాతనపల్లి మున్సిపల్ చైర్మన్ కళ, కౌన్సిలర్లు పారిపెల్లి తిరుపతి, పార్వతి విజయ,మాజీ ఎంపీపీ బొలిశెట్టి కనకయ్య తదితరులు ప్రత్యేక పూజలు చేసి బోనాలను ఎత్తుకున్నారు. అక్కడి నుండి ప్రదర్శనగా నేషనల్ హైవే వద్దనున్న మైసమ్మ ఆలయానికి వచ్చారు. ప్రత్యేక బోనాన్ని ఎత్తుకున్న జోగిని శ్యామలమ్మ తన ఆటపాటలతో అందరిని ఉత్సాహపరిచారు. తెలంగాణ నుండే కాక మహారాష్ట్ర, చత్తీస్గడ్, మధ్యప్రదేశ్, ఒరిస్సా రాష్ట్రాల నుండి కూడా మహిళలు ఈ వేడుకకు హాజరయ్యారు. ఈ వేడుకలలో హిజ్రాలు, జోగినిలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.రహదారి పై నెలకొని ఉన్న మైసమ్మ ఆలయంలో అమ్మవారిని ఎంతో ప్రత్యేకంగా అలంకరించారు. ▸▸2లో

# కాలజ్ఞానికి మనిషి ఎఫెక్ట్..!





**మొదటిపేజీ తరువాయి**

ఆలయ ప్రాంగణంలో మురికి నీరు నిండడంతో భక్తులు ఆ నీటిలో జారి పడి గాయాలు పాలవడంతో భక్తులు, పూజారి గుడిలోకి రావడానికి భయపడుతున్నారు. దానితో నిత్యం పూజలందుకునే బ్రహ్మంగారికి పూజలు చేయలేని పరిస్థితి ఏర్పడింది. ప్రతి సంవత్సరం ఆషాడ మాసంలో ఆలయ ప్రాంగణంలో బోనాల పండుగ జరుపుకునే విశ్వబ్రాహ్మణులు ఈ సంవత్సరం మురికి నీరు నిండి ప్రమాదకరంగా మారడంతో జరుపుకోలేని పరిస్థితి ఏర్పడింది. దాదాపు 40 సంవత్సరాల క్రితం నిర్మించబడ్డ బ్రహ్మంగారి దేవాలయానికి ఇలాంటి పరిస్థితి ఎప్పుడూ కలగలేదని భక్తులు, పూజారి ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జువ్వాడి రత్నాకర్ రావు దేవదాయ శాఖ మంత్రిగా ఉన్నప్పుడు కేటాయించిన నిధులతో దేవాలయ అభివృద్ధి చేసే క్రమంలో ఏర్పాటు చేసిన రోడ్డును, మురికి కాలువను తన స్వార్థం కోసం రోడ్డుకు అడ్డంగా కాల్వ పై గోడ కట్టి గేటును అమర్చాడు. దానితో పైనుండి వచ్చే వర్షపునీరు మురికి నీరు గుడి పరిసరాలలో నిండిపోయి దుర్గంధంగా మారిపోయింది. బ్రహ్మంగారి ఆలయ కమిటీ సభ్యులు స్థానిక మున్సిపల్ అధికారులకు విన్నవించుకున్నా పట్టించుకోకపోవడంతో, జగిత్యాల జిల్లా కలెక్టర్ ఆఫీస్ ప్రజావాణిలో నాలుగు సార్లు కంప్లైంట్ చేసినా ఇప్పటివరకు ఎవరు స్పందించలేదు. ఆర్థిక బలంతో రాజకీయ పలుకుబడితో రోడ్డును మురికి కాలువను కబ్జా చేసిన వ్యక్తిపై అధికారులు చర్యలు చేప కొట్టకపోవడంతో ఆలయ కమిటీ సభ్యులు ఆందోళనకు దిగే ఆలోచనలో ఉన్నారు.

**ఆందోళనకు దిగుతాం**

**ఇందూరి ప్రసాద్, ఆలయ కమిటీ అధ్యక్షులు**



40 సంవత్సరాల క్రితం మా పూర్వీకులు నిర్మించిన దేవాలయంలో ఇలాంటి పరిస్థితి ఎప్పుడూ ఏర్పడలేదు. ఇప్పటికే నాలుగు సార్లు ప్రజావాణిలో కంప్లైంట్ చేసినా అధికారులు పట్టించుకోవడం లేదు. అధికారులు పట్టించుకుని కబ్జాకు గురైన మురికి కాలువను, రోడ్డును పునరుద్ధరించకుంటే ఆందోళన చేపడుతాం.

**అధికారులకు కనబడుత లేదా .**

**బెజ్జారపు చందు, కార్యదర్శి**



రాజకీయ ఆర్థిక బలంతో మురికి కాలువను, రోడ్డున కబ్జా చేసిన వ్యక్తిపై చర్యలు తీసుకోవడానికి అధికారులు భయపడుతున్నారు. ఎన్నిసార్లు అధికారులకు విన్నవించుకున్నా పట్టించుకోవడం లేదు. అధికారుల తీరుతో ప్రతి సంవత్సరం జరుపుకునే బోనాల పండుగను ఈ సంవత్సరం బోనాలు జరుపుకోలేని పరిస్థితి ఏర్పడింది. ఇబ్బంది స్పష్టంగా చెప్పినప్పటికీ అధికారులు పట్టించుకోకపోవడం అనేది సరికాదు.

# ఢిల్లీ ఘటనపై సీఎం రేవంత్ ఆరా



ఈ విషయంపై ఢిల్లీలోని తెలంగాణ భవన్ రెసిడెంట్ కమిషనర్ గౌరవ్ ఉప్పల్‌తో సీఎం రేవంత్ మాట్లాడారు. ఘటన వివరాలు, తెలంగాణ వాసులు ఎవరైనా ఉన్నారా అని ప్రశ్నించారు. మృతుల్లో ఎవరైనా రాష్ట్ర వాసులంటే బాధిత కుటుంబాలకు అవసరమైన సహాయ సహకారాలు అందించాలని ఆదేశాలు జారీ చేశారు. తెలంగాణ వాసులు ఎవరూ లేరని రెసిడెంట్ కమిషనర్ గౌరవ్ ఉప్పల్ తెలిపారు. మృతుల్లో తానియా సోని బీహార్ రాష్ట్రానికి చెందిన యువతి అని, ఆమె తండ్రి విజయ్ కుమార్ సింగరేణి సంస్థలో సీనియర్ మేనేజర్‌గా మంచిర్యాలలో పని చేస్తున్నారని ముఖ్యమంత్రికి రెసిడెంట్ కమిషనర్ తెలిపారు. విజయ్ కుమార్ కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం తరఫున అవసరమైన సహాయ సహకారాలు అందించాలని రెసిడెంట్ కమిషనర్‌ను ఆదేశించారు. తానియా సోని మృతదేహాన్ని బీహార్ తరలించడానికి వారి కుటుంబ సభ్యులు ఏర్పాటు చేసుకుంటున్నారని రెసిడెంట్ కమిషనర్ చెప్పారు. వారి కుటుంబానికి అవసరమైన సహాయం అందిస్తామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి రెసిడెంట్ కమిషనర్ ఉప్పల్ తెలిపారు. మరోవైపు.. సెంట్రల్ ఢిల్లీలోని ఐఏఎస్ కోచింగ్ సెంటర్‌లోకి వరద పోటెత్తి ముగ్గురు అభ్యర్థులు మృతి చెందిన ఘటన తీవ్ర సంచలనం సృష్టించడం, అభ్యర్థులు ఆందోళనలకు దిగడంతో పోలీసులు తక్షణ చర్యలకు దిగారు. స్టడీ సర్కిల్ యజమాని, కోఆర్డినేటర్‌ను ఆదివారం అదుపులోనికి తీసుకున్నారు. కోచింగ్ ఇన్‌స్టిట్యూట్, బిల్డింగ్ మేనేజిమెంట్, ఆ ప్రాంతంలో డ్రైనేజ్ మేనేజిమెంట్‌కు బాధ్యులైన వారిపై కేసు నమోదు చేశామని డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ (డీసీపీ) సెంట్రల్ ఎం.వర్షవర్ధన్ తెలిపారు. కేసులు పెట్టామని, ఇంతవరకూ కోచింగ్ సెంటర్ యజమాని, కోఆర్డినేటర్‌ను నిర్బంధంలోకి తీసుకుని తదుపరి విచారణ జరుపుతున్నామని చెప్పారు. ఓల్డ్ రాజేంద్రనగర్ కోచింగ్ సెంటర్‌లో వరద పోటెత్తి మరణించిన అభ్యర్థులు ముగ్గురిని పోలీసులు గుర్తించారు. వీరిలో ఒకరిని ఉత్తరప్రదేశ్‌లోని అంబేద్కర్ నగర్ జిల్లాకు చెందిన శ్రేయా యాదవ్, మరొకరిని తెలంగాణకు చెందిన తాన్యా సోని, మూడో వ్యక్తిని కేరళలోని ఎర్నాకుళంకు చెందిన నెవిన్ డాల్విన్‌గా గుర్తించారు. ఢిల్లీ పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది, ఎన్‌డీఆర్‌ఎఫ్ సిబ్బంది సమన్వయంతో రెస్క్యూ ఆపరేషన్ నిర్వహించి కోచింగ్ సెంటర్ బేస్‌మెంట్ నుంచి ముగ్గురు అభ్యర్థుల మృతదేహాలను వెలికితీశారు. ముగ్గురినీ గుర్తించి కుటుంబసభ్యులకు సమాచారం తెలియజేసినట్టు డీసీపీ తెలిపారు. అభ్యర్థుల మృతదేహాలను పోస్టుమార్టం కోసం రామ్ మనోహర్ లోహియా ఆస్పత్రికి పంపారు.

## అభ్యర్థుల ఆందోళన...

కాగా, అభ్యర్థుల మృతిపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ నిరసనలకు దిగిన విద్యార్థులను అడిషినల్ డిప్యూటీ కమిషనర్ సచిన్ శర్మ ఆదివారం ఉదయం కలిసి వారిని శాంతింపజేసే ప్రయత్నం చేశారు. పోలీసులు సమగ్ర విచారణ జరిపి చర్యలు తీసుకుంటారని హామీ ఇచ్చారు. ఈ ఘటనలో ముగ్గురు అభ్యర్థులు మృతి చెందారని, ఏ విషయాన్ని తాము దాచిపెట్టమని, చట్టబద్ధంగా అవసరమైన చర్యలన్నీ తీసుకుంటామని, విచారణ జరుగుతోందని చెప్పారు. ఢిల్లీ మున్సిపల్ కార్పొరేషన్, ఐఏఎస్ కోచింగ్ ఇన్‌స్టిట్యూట్ బాధ్యతారాహిత్యంపై అభ్యర్థులు ఆగ్రహం వ్యక్తం చేశారు. బాధ్యులపై తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రాజ్యసభ సభ్యురాలు స్వాతిమలివాల్ సైతం ఘటనా స్థలికి వెళ్లి అభ్యర్థుల ఆందోళనలకు సంఘీభావం ప్రకటించారు.

# దుర్గా మంటపాల నిర్వహణకు 365 కోట్లు

మమత బెనర్జీ నిర్ణయంతో నిధులు వృధా
నిధుల దుర్వినియోగంపై విపక్షాల మండిపాటు

**కోల్‌కతా:**

పశ్చిమ బెంగాల్‌లో దుర్గాష్టమి నవరాత్రులు అత్యంతం వైభవంగా జరుపుకుంటారు. అతిపెద్ద పండుగైన దుర్గాదేవి నవరాత్రులకు రెండు నెలల ముందునుంచే భారీగా ఏర్పాట్లు చేస్తుంటారు. పండుగకు సంబంధించి ఆ రాష్ట్ర ముఖ్య మంత్రి మమతా బెనర్జీ తీసుకున్న నిర్ణయం వివాదాస్పదమవుతోంది. పండుగ ఏర్పాట్లకు సంబంధించి అధికార యంత్రాంగం సిద్ధమవుతోంది. ఈ క్రమంలోనే.. ముఖ్యమంత్రి మమతా బెనర్జీ దుర్గాదేవి మండపాల నిర్వాహకులకు మరోసారి శుభవార్త చెప్పారు. దేవీ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా మండపాల నిర్వాహకులపై వరాల జల్లు కురిపించారు. బెంగాల్‌లోని 43వేల దుర్గాదేవి పూజా మండపాల నిర్వాహకులకు ఒక్కొక్కరికి 85వేల రూపాయలు ఇవ్వబోతున్నట్లు సంచలన ప్రకటన చేశారు. ఇది గతేడాది ప్రకటించినదానికంటే 15 వేలు ఎక్కువ కావడం ఆశ్చర్యం కలిగిస్తోంది. ఇదే ఇప్పుడు వివాదానికి దారి తీస్తోంది. వాస్తవానికి.. దుర్గాదేవి మండపాలకు ప్రతి ఏడాది నిధులను పెంచేలా సీఎం మమతా బెనర్జీ 2011లో నిర్ణయం తీసుకున్నారు. 2011లో దుర్గాదేవి పండుగ నిర్వాహకులకు ఇచ్చే ప్రోత్సాహం 25 వేలతో ప్రారంభం కాగా.. తాజాగా.. 85 వేల రూపాయలకు చేరుకుంది.

# నిరంకుశ పాలనతో రాష్ట్రాలు కుదేలు

**మొదటిపేజీ తరువాయి**

ప్రజలు క్షేత్రంగా చేసుకుని పాలన చేయాలి. ప్రజాగ్రహంలో ఎన్టీఆర్ లాంటి వారు కూడా కొట్టుకుపోయారు. ఎపిలో జగన్ ప్రభుత్వం విపక్షాలను అణచివేయడం, కేసులు పెట్టడంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నందుకు యమూల్యం చెల్లించుకుంది. తాను పుట్టి పెరిగిన పార్టీలను అణగ దొక్కడంలో కెసిఆర్ ఎలాంటి వెనకడుగు వేయలేదని రాష్ట్ర రాజకీయాలను చూస్తే అర్థం చేసుకోవచ్చు. కాంగ్రెస్, టిడిపిలు తెలంగాణలో ఉనికి లేకుండా పోవాలని కెసిఆర్ వేసిన ఎత్తుగడలు ఫలించలేదు. ఇప్పుడు ఆయనకే ఉనికిలేకుండా పోయింది. ఇక తెలంగాణలో తొలుత తెలుగుదేశం పార్టీని, ఆ తర్వాత కాంగ్రెస్ పార్టీని కోలుకోకుండా దెబ్బతీసిన కేసీఆర్, ఇప్పుడు ఇంతటి విపత్కర ఎదుర్కో వాల్సి వస్తుందిన ఊహించి ఉండక పోవచ్చు. విపక్షాలు పుంజుకోవడానికి అనేక కారణాలు ఉన్నాయి. ఓ రకంగా అది కెసిఆర్ వైఫల్యంగానే చూడాలి. ప్రజల్లో నిరసనలు నివురుగప్పితే నాయకుడనేవాడు ఏ పార్టీలో అయినా పుట్టుకుని వస్తారని గమనించాలి. ఈ కారణంగా కేసీఆర్‌కు ప్రత్యామ్నాయం కావాలనుకున్న వారికి కాంగ్రెస్ పార్టీ కనిపించింది. రేవంత్ రెడ్డిని ప్రత్యమ్నాయ నేతగా చూసి ఎన్నకున్నారు. అయినా కెసిఆర్ ఆయన కుటుంబ పార్టీలో మార్పు కానరావడం లేదు. ఎపిలో కూడా అరాచక పాలన సాగించిన జగన్ ఇప్పుడు టిడిపి ప్రబుత్వం అరాచకం చేస్తోందని గగ్గోలు పెడుతున్నారు. ప్రజలు ఓటుతో పక్కకు తప్పించడంతో కళ్లు బైర్లు కమ్మాయి. ప్రజాస్వామ్యం గురించి ఇప్పుడు జగన్ పలవరిస్తున్నారు. బెంగాల్లో కమ్యూని స్టులు ఇదే ధోరణిలో 30ఏళ్లపాటు రాజ్యమేలారు. తమకు తిరుగు లేదన్న ధోరణిలో వారు ప్రజల ఆశలను, ఆకాంక్షలను పట్టించు కోలేదు. తమ నిరంకుశ పాలనకు ప్రజాస్వామ్యం, అభివృద్ధి ముసుగేసారు. కానీ అక్కడా మమతా బెనర్జీ లాంటి వారు పుట్టుకుని వచ్చారు. కమ్యూనిస్టులను కూకటి వేళ్లతో పెకిలించారు. అయితే ఆమె కూడా అదే ధోరణిలో నిరంకుశ పాలన సాగించడంతో ఇప్పుడు మమతా బెనర్జీ పునాదులు కూడా కదులుతున్నాయి. కర్నాటకలో బిజెపి పాలనలను ఈసడిరచుకున్న ప్రజలు అక్కడ కాంగ్రెస్‌కు పట్టం కట్టారు. మొన్నటి పార్లమెంట్ ఎన్నికల్లో కూడా మోడీకి ప్రజలు గట్టి దెబ్బనే కొట్టారు. గతంలో 320 సీట్ల వరకు సంపాదించిన బిజెపి 240 సీట్లకు పరిమితం అయ్యింది. ఎన్‌డిఎ మిత్రపక్షాల ఊతకర్రతో ప్రభుత్వాన్ని నడుపుతున్నారు. అప్పుల కుప్ప చేసి పథకాలను ప్రకటించి ప్రజలను ఓట్ల రూపంలో మలచుకోవడంలో అధికార పార్టీ నేతలు ఆరితేరారు. దీంతో రాష్ట్రాలు అప్పుల ఊబిలో కూరుకుపోతున్నాయి. ఈ అప్పులు ఇప్పుడు తీర్చే శక్తి కూడా రాష్ట్రాలకు లేకుండా పోతున్నది. అందుకే ఆర్థిక క్రమశిక్షణ పాటించాలి. కెసిఆర్ లేదా జగన్ తన ఇష్టం వచ్చినట్లుగా ముందుకు సాగుతూ ప్రజలను విశ్వాసంలోకి తీసుకోకుండా, కేవలం తన సొంత నిర్ణయాలతో మభ్యపెట్టే ప్రయత్నాలు చేసి దివాళా తీయించారు. వరదలు వస్తే గట్టిగా వారి పక్షాన నిలబడి ఆదుకునే ప్రయత్నాలు సాగడం లేదు. అన్నింటికీ మసిపూసి మారేడుకాయ చేసే ప్రయత్నాలు మంచిది కాదు. ప్రజల్లో గూడు కట్టుకుంటున్న అసంతృప్తిని పసిగట్టడంలో ఇద్దరు నేతలు విఫలమవుతున్నారు. బిఆర్‌ఎస్ పార్టీలో ప్రజాస్వామ్యాన్ని మచ్చుకు కూడా కనిపించకుండా అంతా తామే అన్నట్టుగా కెసిఆర్, కెటిఆర్ వ్యవహారాలు నడిపారు. ప్రగతిభవన్ ఛాయలకు ఎవరు రాకుండా చేశారు. మంత్రులు, ఎమ్మెల్యేలు,ఎంపిలకు కూడా పర్మిషన్ ఉండాల్సిందే. అధికారం అంతా ఒక కుటుంబం వద్దనే కేంద్రీకృతమై ఉందన్న ఆరోపణల నిఉ నిర్లక్ష్యం చేశారు. పెరిగాయి. క్షేత్రస్థాయిలో ప్రజల మనోభావాలను తెలుసుకునే ప్రయత్నం చేయకుండా మీడియాను దూరం పెట్టారు. కేసీఆర్, జగగన్‌లు చిన్నపాటి విమర్శలను కూడా స్వీకరించ లేని స్థితికి చేరుకున్నారు. ఫలితంగా ప్రజల మనోభావాలను తెలియ జేయడానికి పార్టీలో కూడా ఎవరూ సాహసించలేని పరిస్థితి ఏర్పడిరది. ప్రజలు ఇది గమనించి వారినే దూరం పెట్టారు. ప్రజాస్వామ్యంలో నిరంకుశ విధానాలను ఎవరు అవలంబించినా పతనం తప్పదని రుజువు చేశారు. ఈ క్రమంలో ఆయా రాష్ట్రాల్లో ఉచిత హామీలను పక్కన పెట్టి పాలన సాగించాలి.

# అంబరాన్నంటిన సంబరం

**మొదటిపేజీ తరువాయి**

తెల్లవారుజామునుండే ప్రత్యేక పూజలు నిర్వహించగా మంచిర్యాల డిసిపి భాస్కర్ ఆధ్వర్యంలో బెల్లంపల్లి మంచిర్యాల ఏసీపీలు, రెండు సబ్ డివిజన్‌లలోని సిఐలు ఎస్సైలు ప్రత్యేక బందోబస్తు నిర్వహించారు. ఆలయ కమిటీ భక్తులకు సౌకర్యంగా అన్ని ఏర్పాట్లు చేయడంతో చిన్నపాటి వర్షంలో సైతం భక్తులు కుటుంబంతో సహా హాజరై మొక్కులు సమర్పించుకున్నారు. వేలాదిమంది బంధుమిత్రులతో కలిసి జంతుబలులు కూడా ఇచ్చి వనభోజనాలు సైతం చేశారు.

## ఆషాఢ బోనాల పండగ విశేషం

విరబోసుకున్న జుట్టు , నిప్పుకణికల్లాంటి ఎర్రని కండ్లు, బయటకు చాచిన పొడవాటి నాలుకతో.. ఉగ్రరూపంలోని మహంకాళి ఆకారాన్ని తెలంగాణ గ్రామాల్లో 'మైసమ్మ' అని పిలుస్తారు. ఆ తల్లికి ఎన్నో పేర్లు. ఆమె రూపాన్ని బట్టి రకరకాలుగా కొలుస్తారు. కోటనే మహంకాళిగా భావిస్తే ఆమెను 'కోట మైసమ్మ'. దొరల గడిని మహంకాళిగా తలిస్తే ఆమె 'గడి మైసమ్మ'. కట్టకు పడిన గండిని మహంకాళిగా భావిస్తే ఆమె 'గండి మైసమ్మ'. చెరువు (రూపంలో)ను మహంకాళిగా భావిస్తే ఆమె 'కట్ట మైసమ్మ'. జంట నగరాల్లో, తెలంగాణ గ్రామాల్లో మహంకాళి గుళ్లకు అనేక ప్రత్యేకతలు ఉన్నాయి. ప్రతి విశేషంలో ప్రకృతే ఉంది. ప్రకృతే దైవమనే సందేశం ఉంది. ఊరు అనే పర్యావరణమే గ్రామదేవత! మంచిర్యాల జిల్లాను ఆనుకొని ఉన్న గాంధారి గుట్టపై కాకతీయుల ఆరాధ్య దేవతగా ఉన్న మైసమ్మ ఇక్కడ కొలువై ఉన్నదని భక్తులు నమ్మకం. గాంధారి గుట్టమీద కొలువై ఉన్నందున ఇక్కడ ఈ అమ్మవారిని గాంధారి మైసమ్మగా పిలుస్తారు. ప్రకృతి వైపరీత్యం సంభవిస్తే 'దేవత కళ్లెర్ర జేసింది' అనే అనుకుంటాడు మనిషి. శరీర ధర్మంలో మార్పువల్ల వేడి చేసినట్టే, మహమ్మారి ప్రబలడం వల్ల ప్రకృతికి వేడి చేసిందని భావిస్తాడు. ఈ ఉష్ణమే ఉగ్రం. అందుకే ప్రకృతి వైపరీత్యాల పేర్లు అమ్మవారి నామాలుగా జనబాహుళ్యంలో స్థిరపడ్డాయి. ఆ మార్పులు పెద్ద ఎత్తున సంభవిస్తే అది మహమ్మారి (మహా + మారి) అవుతుంది. ఆ మహమ్మారిని అమ్మదేవతగా భావిస్తే మారెమ్మ (మహమ్మారి + అమ్మ) అవుతుంది. ఇలా జీవితాన్ని కబళించే ప్రకృతి ఉగ్రరూపాలకు పేర్లు ఇవ్వడమే కాదు.. రూపం కూడా ఇచ్చి గుడి కట్టుకున్నాడు మనిషి. భక్తుల రోగాన్ని అమ్మవారిగా భావించట్లేదు. దేవతగా భావించే ప్రకృతి ఆగ్రహాన్ని అమ్మవారి ఆగ్రహంగా భావిస్తున్నాడు. అదీ తేడా! మైసమ్మకు నల్ల పోచమ్మ, తెల్ల పోచమ్మ, ముత్యాలమ్మ, డొక్కలమ్మ, మారెమ్మ, ఉప్పలమ్మ తోబుట్టువులని జానపదుల ప్రగాఢ విశ్వాసం. ఈ ఏడుగురు అక్కచెల్లెళ్లదీ ఉగ్రరూపమే. ఒక్కొక్కరు ఒక్కో రకమైన ఉగ్రత్వం ప్రదర్శిస్తారు. ఒంటిమీద నల్లని పొలుసులు (పోచలు) సృష్టించే మహమ్మారిని నల్ల పోచమ్మ అంటారు. తెల్లని పొలుసులు (పోచలు) వస్తే అది తెల్ల పోచమ్మ. దేహంపై (బొబ్బల మాదిరిగా) కురుపులు ఏర్పడితే అది ముత్యాలమ్మ. రోగగ్రస్తమైన తర్వాత శరీరం బక్కచిక్కి డొక్కలు తేలేట్టు అయితే.. డొక్కలమ్మ. కరువు, వరదల నుంచి కాపాడి, అంటురోగాల బారినపడకుండా కాపాడమంటూ ప్రకృతిని శాంతింపజేసే (చల్లబరిచే) ఊరుమ్మడి కార్యక్రమం బోనాల పండుగ. ఈ వేడుకలు ఆషాఢం నుంచి శ్రావణ మాసం వరకు జరుగుతాయి.







# గురి అదిరింది..

ఫైనల్‌లో మను బాకర్ 221.7 పాయింట్లతో మూడో స్థానంలో నిలవగా.. దక్షిణ కొరియా షూటర్లు ఓహ్ యే జిన్ (243.2 పాయింట్లు) స్వర్ణం, కిమ్ యేజే (241.3 పాయింట్లు) రజతం గెలిచారు. ఈసారి వీలైనన్ని ఎక్కువ పతకాలు గెలవడం కోసం మేము ఎదురుచూస్తున్నాం. కాంస్య పతకం గెలిచినందుకు నాకెంతో సంతోషంగా ఉంది. నా ఆనందాన్ని మాటల్లో వర్ణించలేకపోతున్నా. ఆఖరి షాట్ వరకు కూడా నేను పూర్తి స్థాయిలో పోరాడాను. ఇప్పుడు కాంస్యం గెలిచాను, భవిష్యత్తులో మరింత మెరుగ్గా రాణించాలని అనుకుంటున్నాను'' అంటూ చెప్పుకొచ్చింది. తాను తరచూ భగవద్గీత చదువుతానని, అదే తన లక్ష్యంపై దృష్టి సారించేలా తోడ్పడిందని మను భాకర్ పేర్కొంది. ఇతర ఆటగాళ్లు కూడా ఈ క్రీడల్లో పతకాలు గెలవాలని కోరుతున్నానని వెల్లడించింది. మను భాకర్ హర్యానాకు చెందిన 22 ఏళ్ల యువతి. ఆమె తండ్రి మెరైన్ ఇంజినీర్ కాగా.. ఆమె తల్లి ఓ ప్రిన్సిపల్. మనుకి చిన్నప్పటి నుంచే క్రీడలంటే ఎంతో ఇష్టం. మమెలోని ఈ అభిరుచిని గుర్తించిన తల్లిదండ్రులు.. ఆమెకు పూర్తి స్వేచ్ఛనిచ్చారు. షూటింగ్‌లో తనకు ఎక్కువ మక్కువ ఉండటంతో.. దానిపైనే పూర్తి ఫోకస్ పెట్టింది. 2017లో కేరళలో జరిగిన నేషనల్ ఛాంపియన్‌షిప్‌లో మను ఏకంగా 9 బంగారు పతకాలను సాధించింది. ఆ తర్వాత 2018లో జరిగిన కామన్‌వెల్త్ గేమ్స్‌లో 16 ఏళ్ల వయసులోనే గోల్డ్ మెడల్ గెలుపొందింది. ఇప్పుడు ఒలంపిక్స్‌లోనూ సత్తా చాటి, సరికొత్త చరిత్రకు పునాది వేసింది.

## గోడమీది పిల్లిలా ఎంఐఎం..



అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. సీఎం రేవంత్ రెడ్డి, ఎంఐఎం నేత అక్బరుద్దీన్ అన్నదమ్ములయ్యారన్నారు. అక్బరుద్దీన్‌ను డిప్యూటీ సీఎం చేస్తా అని రేవంత్ రెడ్డి అంటున్నారని చెప్పారు. దమ్ముంటే అక్బరుద్దీన్ కొడంగల్ నుంచి పోటీచేయాలని, డిపాజిట్ కూడా రాకుండా చేస్తామన్నారు. కొన్ని ప్రాంతాల్లో బోనాలను అడ్డుకుంటున్నారని, ప్రభుత్వం అన్ని మతాలను సమానంగా చూడాలన్నారు. అమ్మవారి ఆశీస్సులతో అందరూ ఆనందంగా ఉండాలని కోరుకున్నానని చెప్పారు. రాష్ట్రంలో బీజేపీ అధికారంలో రాగానే భాగ్యలక్ష్మి అమ్మవారి ఆలయాన్ని గోల్డెన్ టెంపుల్‌గా మారుస్తామని తెలిపారు. తాను హిందువుల తరఫున పక్కా మాట్లాడుతానని, అయితే ఇతర మతాలకు వ్యతిరేకం కాదని స్పష్టం చేశారు.

## మూడు బ్యారేజీలు తప్ప మిగతా రిజర్వాయర్లను వాడుకుంటాం

ప్రమాదం జరిగితే భద్రాచలం రాముడి గుడి కూడా మునుగుతుంది. ప్రపంచంలో ఎక్కడా మూడు, నాలుగు టీఎంసీల కంటే ఎక్కువ స్టోరేజ్ కెపాసిటీ కలిగిన బ్యారేజీలు లేవు. ప్రచారం కోసం, కమిషన్ల కోసం పెద్ద బ్యారేజీలు కట్టి కుంగగొట్టారు. లక్ష కోట్ల కుంభకోణంలో కేసీఆర్ అండ్ కుటుంబ సభ్యులు ఉన్నారు. ఇరిగేషన్ శాఖలో ఇక నుంచి ఒక కొత్త చాప్టర్ మొదలు పెడుతున్నాం'అని చెప్పారు. మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఆదివారం జలసౌధలో మీడియా సమావేశంలో మాట్లాడుతుండగా మూడుసార్లు కరెంటు పోయింది. గంట వ్యవధిలో మూడు సార్లు కరెంటు పోయింది. కరెంటు వెంటనే రాకపోవడంతో జనరేటర్‌తో మంత్రి ప్రెస్‌మీట్ నిర్వహించారు. పవర్ కట్ సమయంలో జలసౌధ భవనంలో పలువురు లిఫ్టులో ఇరుక్కుపోయారు.

# వరదలతో అంటువ్యాధుల ప్రమాదం

ప్రతి ఏటా వానాకాలంలో అంటు వ్యాధులు ప్రబలడం సర్వసాధారణంగా మారింది. చలికాంల వచ్చే సరికి స్వైన్ ఫ్లూ లాంటి వ్యాధులు విజృంభిస్తుంటాయి. పట్టణాలు,పల్లెలు అనే తేడా లేకుండా స్వచ్ఛంగా ఉంచాలని పదేపదే ప్రచారం చేస్తున్నా ప్రజలు పట్టించుకోవడం లేదు. ఎవరికి వారు తమకేంటన్న భావనతో అపరిశుభ్రతకు కారణమవుతున్నారు. రాష్ట్రంలో గతంలో ప్రజలు డెంగీ, తదితర వైరల్ జ్వరాలతో ఇబ్బందులు పడేవారు. పశ్చిమగోదావరి జిల్లా కేంద్రం ఏలూరులో ప్రజల నిర్లక్ష్యం కారణంగా నగరం కంపు కొడుతోంది. మురుగునీటి పారుదల సక్రమంగా లేకపోవడం వల్ల ఏలూరులో వింతవ్యాధి గతంలో ప్రజలను తీవ్రంగా భయపెట్టింది. ఇటీవలి వరదల వల్ల ఉభయ గోదావరిజిల్లాల్లో అంటువ్యాధుల ప్రమాదం ఏర్పడిరది. బురదతో పాటు, మంచినీట సమస్య ప్రజలను వెన్నాడుతోంది. ఇకపోతే పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుతున్నామని నాయకులు చెపుతున్నా వాస్తవం వేరే రకంగా కనిపిస్తోంది. పారిశుద్ధ్య లేమి కారణంగానే ఇటువంటి వ్యాధులు ప్రబలుతున్న విషయం సుస్పష్టం. ఈ క్రమంలో ప్రజలు పురపాలకసంస్థపై ధ్వజమెత్తుతున్నారు. అపరిశుభ్రత కారణంగా దోమలు విజృంభించడం, వింతవ్యాధులు విజృంభించడం ప్రజలను ఆందోళనకు గురిచేస్తున్నది. సీజనల్ వ్యాధుల నివారణ ప్రజల భాగస్వామ్యంతోనే సాధ్యమవుతుందని అధికారులు అభిప్రాయపడ్డారు. బహిరంగ ప్రదేశాలు, పట్టణ ప్రాంతాల్లో మున్సిపాలిటీలు దోమల నివారణతో పాటుగా పారిశుద్ధ్య నిర్వహణ చేసేందుకు అన్ని విధాలుగా ప్రయత్నాలు చేస్తున్నారు. ప్రతి ఒక్కరూ తమ ఇళ్లలో పారిశుద్ధ్య నిర్వహణ పైన దృష్టి సారించి, ప్రభుత్వ ప్రయత్నాలతో కలిసి రావాలి.ముఖ్యంగా దోమల ద్వారా వ్యాపించే వ్యాధుల నివారణకు సొంత ఇళ్లలోని పారిశుద్యం అత్యంత కీలకమైన అంశం. ఇళ్ళలో పారిశుద్ధ్య నిర్వహణ కోసం ప్రత్యేక డ్రైవ్ చేపట్టాల్సి ఉంది. ఎప్పటికప్పుడు ప్రజలను చైతన్యవంతం చేసి, పారిశుద్ధ్య నిర్వహణలో వారిని భాగస్వాములను చేసేందుకు ప్రభుత్వ అధికారులు, పురపాలక ప్రతినిధులు కృషి చేస్తూనే ఉన్నారు. ఇళ్ళలో పారిశుద్ధ్య నిర్వహణ చేపట్టి ప్రజలకు ఆదర్శంగా నిలవాలని పదేపదే కోరుతున్నారు. ముఖ్యంగా దోమల వృద్ధికి అవకాశం ఉన్న ఉన్న నీటి తొట్లు, నీటి నిలువ ప్రదేశాల్లో నీటిని తొలగించే చర్యలు తీసుకోవాలన్నారు. దీంతోపాటు ఇంటి మూలల్లో ఉన్న ఉపయోగంలో లేని వస్తువులను తీసివేసి, దోమల లార్వా వృద్ధికి అవకాశం లేకుండా చేసే చర్యలను చేపట్టాలన్నారు. ప్రతి ఒక్కరూ ఇంటి పారిశుద్ధ్య నిర్వహణ పైన పైన దృష్టి సారించి సీజనల్ వ్యాధుల బారి నుంచి కాపాడుకునే ప్రయత్నం ప్రారంభించాలని పిలుపునిచ్చారు. ముఖ్యంగా ఇళ్ళ ముందు కానీ లేదా ఇంటి లోపల నీటి నిలువ ఉండే ప్రాంతాల్లో నీటిని తొలగించే ప్రయత్నం చేయడం లేదా వాటిపైన నూనెను చల్లడం వంటి కార్యక్రమాలు చేపట్టాలని కోరారు. దీంతోపాటు ఇళ్లలో ఉన్న పనికిరాని లేదా ఉపయోగం లేని లేని వస్తువులను తొలగించుకోవాలని కోరారు. అప్పుడేసీజనల్ వ్యాధులను రాకుండా నిరోధించగలమని అన్నారు. కాలువల్లో వాడిపడేసిన వ్యర్తాలను, ప్లాస్టిక్‌ను పడేయడం వల్ల కూడా మురికినీరు నిలిచి పోతోంది. దీనికి ప్రజలే బాధ్యత వహించాలి.

# వర్షాకాలం భయం... భయం...

- శిధిలావస్థకు చేరుకున్న ఖానాపురం గ్రామపంచాయతీ
- పెచ్చులూడి, ఉసలు తేలి కనిపిస్తున్న దృశ్యం
- క్షణ క్షణం భయం భయంగా విధులునిర్వర్తిస్తున్న అధికారులు
- వర్షాకాలం విధులు ఆరుబయటే




**కోదాడ,జూలై 28 (నినాదం న్యూస్):** నూతన మండలంగా అనంతగిరి ఏర్పడి ఏండ్లు గడుస్తున్నా మండలంలోని గ్రామపంచాయతీ కార్యాలయాలు నూతన భవనాలకు నోచుకోవడంలేదు. మండల కేంద్రానికి కూతవేటు దూరంలో, 1600 జనాభా కల్గి ఉన్న గ్రామం ఖానాపురం అగ్రగామిగా ఉన్న పంచాయతీ కార్యాలయానికి పక్కా భవనం మాత్రం లేదు. దీంతో 50 సంవత్సరాలుగా పంచాయతీ కార్యాలయ పనులన్నీ పీర్ల చావడిలోని నిర్వహిస్తున్నారు. అది కూడా నేడు శిధిలావస్థకు చేరింది. ఉన్న రెండు చిన్న గదుల్లోఒకటి పంచాయతీ కార్యాలయం మరోకటి పంచాయతీ విధులు నిర్వహించడానికి ఉపయోగిస్తున్నారు.భవనం పైకప్పు పెచ్చులూడి, చువ్వలు తేలి ప్రమాదకరంగామారింది. పెచ్చులూడి ఎప్పుడు తమపైపడుతాయోనని రెండు శాఖల అధికారులు,సిబ్బంది బిక్కుబిక్కుమంటూ విధులు నిర్వహిస్తున్నారు. వర్షం వస్తే భవన గోడలకు నెమ్ముచేరి, పంచాయతీ కార్యాలయ రికార్డులు, రెవెన్యూ రికార్డులు తడిసే ప్రమాదం ఉందని సిబ్బంది ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు. గోడలకు నెమ్ము చేరడంతో అవి ఎప్పుడు కూలుతాయోనని భయభ్రాంతులకు గురవుతున్నారు. గ్రామసభలు, రైతులకు అవగాహన సదస్సులు.నిర్వహించాలంటే ఇరుకు గదుల్లో గ్రామస్థులు తీవ్ర ఇబ్బంది పడాల్సివస్తోందని గ్రామ పంచాయతీ అధికారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గ్రామ పంచాయతీ నూతన భవనానికివెంటనే నిధులు మంజూరు చేసి, పక్కాభవనాన్ని నిర్మించాలని గ్రామస్థులు డిమాండ్ చేస్తున్నారు.

## తక్షణమే అధికారులు నూతన భవనం నిర్మాణం చేపట్టాలి



**టిడిపి నాయకులు, మాజీ వార్డు మెంబర్ గింజుపల్లి జగన్**

గత ఐదు ఏండ్లుగా నూతన భవన నిర్మాణం కోసం అనేక ప్రయత్నాలు చేసాం. కానీ గత ప్రభుత్వం పట్టించుకోలేదు. ప్రజలు గ్రామపంచా యతీలో ఏదైనా సమస్యలు చెప్పుకోవాలంటే చాలా ఇబ్బందులు పడుతు న్నారు. ప్రజా ప్రతినిధులు అధికారులు సైతం ఏమైనా సమావేశాలు పెట్టుకున్నప్పుడు ఆరు బయటనే పెట్టుకోవాల్సి వస్తుంది. గ్రామం అభివృద్ధి చెందుతున్నప్పటికీ నూతన గ్రామపంచాయతీ లేకపోవడం శోచనీయం. ఇప్పటికైనా నూతన ప్రభుత్వం త్వరితగతిన స్పందించి భవన నిర్మాణం చేపట్టాలి.

## ప్రతిపాదనలు పంపాం : ఎంపీడీవో నాగేశ్వరరావు



ఖానాపురం గ్రామపంచాయతీతో పాటు, మరో 5 గ్రామపంచాయతీల నూతన భవనాలు కొరకు ఉన్నతాధికారులకు నివేదిక పంపించాము. ఐదు గ్రామపంచా యతీలలో వెంకట్రాపురం గ్రామపంచాయతీ నూతన భవన ఏర్పాటు పూర్తయింది. ప్రభుత్వం నుండి ఆదేశాలు వచ్చిన వెంటనే మిగిలిన గ్రామ పంచాయతీలమి భవనాల నిర్మాణాలు చేపడతాం.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా కృషి చేయాలి

**బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోమటిరెడ్డి రాంగోపాల్ రెడ్డి, జన్నపురెడ్డి సురేందర్ రెడ్డి**



**భీమదేవరపల్లి జూలై 28(నినాదం న్యూస్):** స్థానిక సంస్థల ఎన్నిక ల్లో గెలుపే లక్ష్యం గా కృషి చేయా లని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోమటిరెడ్డి రాంగోపాల్ రెడ్డి, జన్నపురెడ్డి సురేందర్ రెడ్డి పిలుపు నిచ్చారు. మండలం లోని ముల్కనూరులో బిజెపి మండలాధ్యక్షుడు పైడిపల్లి పృథ్వీరాజ్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన బిజెపి ముఖ్య కార్యకర్తల సమావేశానికి హాజరయ్యారు. ముందుగా బిజెపి జెండాను ఆవిష్కరించి, భరతమాత చిత్రపటానికి జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు పనిచేయాలన్నారు. ఎన్నికలకు కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని, 6 గ్యారంటీల పేరుతో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి, ప్రజలను మోసం చేసిందని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ హామీలను విస్మరించిందని, రైతులకు రెండు లక్షల రుణమాఫీ ఏక కాలంలో చేస్తానని మరిచిందన్నారు.

భీమదేవరపల్లి మండలంలోని గ్రామాల్లో మాజీ సర్పంచుల బిల్లులు రాక ఇబ్బందులు పడుతున్నారని, సర్పంచుల బిల్లుల కోసం పోరాటానికి సిద్ధంగా ఉండాలన్నారు. ఇందిరమ్మ ఇండ్లు, కొత్త రేషన్ కార్డులు జారీ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి మాచర్ల కుమార్, ఊస కోయిల కిషన్, శ్రీరామోజు శ్రీనివాస్, సదానందం, రవీందర్, కవిత, సదానందం, ప్రతాప్, సంపత్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## అగ్రగామి ఫార్మా కంపెనీలతో అడల్ట్ వ్యాక్సినేషన్ ప్రోగ్రాం




**హైదరాబాద్:** భారతదేశంలో పీడియాట్రిక్ కేర్ విభాగంలో మార్గదర్శక సంస్థలలో ఒకటైన రెయిన్బో చిల్డ్రన్స్ హాస్పిటల్, దేశంలోని పెద్ద వయసు వ్యక్తులకు టీకాలు వేయాలనే లక్ష్యంతో అవాన్ అడల్ట్ వ్యాక్సినేషన్ ఔట్చ్ నెట్వర్కు ప్రారంభించింది. పీడియాట్రిక్ రంగంలో అగ్రగామిగా ఉన్న సంస్థ ఇప్పుడు పెద్ద వయసు వ్యక్తులకు టీకాలు వేయడానికి సిద్ధమైనది. ఈ కార్యక్రమం ను జూలై 28న హైదరాబాద్లోని షెరటన్ హొటల్లో నిర్వహించారు. దేశంలోని పిల్లలకు, మహిళలకు నాణ్యమైన వైద్య సంరక్షణ మరియు సేవలను అందించడంలో 25 సంవత్సరాల అనుభవం కలిగిన రెయిన్బో చిల్డ్రన్స్ హాస్పిటల్ ద్వారా పెద్ద వయసు వ్యక్తులకు రోగనిరోధక అవసరాలను తీర్చాలనుకుంటోంది. తీవ్రమైన ఇన్ఫెక్షన్లు మరియు క్యాన్సర్ను నిరోధించే ఇన్ఫుయెన్జా వ్యాక్సిన్, (హ్యూమన్ పాపిల్లోమావైరస్) వ్యాక్సిన్, న్యుమోకోక్కల్ వ్యాక్సిన్ మరియు షింగిల్స్ వంటివి కార్యక్రమంలో భాగంగా ఉన్నాయి. డాక్టర్ విక్రమ్ వెంకటేశ్వరన్, పార్ట్నర్ హెడ్, డెలాయిట్, ఇండియా, డాక్టర్ విజయ్ యెల్దండి, ఇన్ఫెక్షియస్ డిసీజెస్, డిజార్డర్స్ ఆఫ్ ది ఇమ్యూన్ సిస్టమ్, ఇండియా యుఎస్ఏ, శ్రీ రతన్ జలన్, ఫౌండర్ మేనేజింగ్ డైరెక్టర్, మీడియం హెల్త్కేర్ కన్సల్టింగ్ మరియు డాక్టర్ ఐశ్వర్య పాతపాటి, మిస్ గ్లోబ్ ఇండియా-2023 లు ని ప్రారంభించటం తో పాటుగా తమ కొత్త కార్యక్రమం ద్వారా మానవాళికి సేవ చేయడంలో నిజాయితీగా రెయిన్బో చిల్డ్రన్స్ హాస్పిటల్ చేస్తున్న ప్రయత్నాలను ప్రశంసించారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమం తరువాత నివారించగల వ్యాధుల నుండి పెద్ద వయసు వ్యక్తులను రక్షించడం మరియు అడల్ట్ ఇమ్యునైజేషన్కు వున్న అడ్డంకులను తొలగించటం పై చర్చా కార్యక్రమాలు జరిగాయి. ఈ సందర్భంగా రెయిన్బో చిల్డ్రన్స్ హాస్పిటల్ సిఎండి డాక్టర్ రమేష్ కంచర్ల మాట్లాడుతూ మశూచి వ్యాక్సిన్ ద్వారా ప్రపంచంలో లక్షలాది మంది ప్రాణాలను కాపాడేందుకు కారణమైన డాక్టర్ ఎడ్వర్డ్ జెన్నర్ సేవలను వైద్యరంగం ఎప్పటికీ మరువదన్నారు. ఈ గ్రహం నుండి తొలగించబడిన ఏకైక వ్యాధి, మశూచి. " ఒక సమగ్ర ప్రాజెక్ట్, నిబద్ధత మరియు అంకితభావం ద్వారా రెయిన్బో చిల్డ్రన్స్ హాస్పిటల్ దేశంలో వ్యాధి భారాన్ని తగ్గించగలదని నేను భావిస్తున్నాను. వయస్సుతో పాటుగా రోగనిరోధక శక్తి తగ్గుతుంది, అందువల్ల పెద్ద వయసు వ్యక్తులు ప్రతి సంవత్సరం టీకాలు వేయించుకోవాలి. పదే పదే ఈ విషయాన్ని నొక్కి చెప్పడం ద్వారా, 'వ్యాక్సినేషన్లు మీ పిల్లలకు మాత్రమే కాదు, పెద్దలకు కూడా అవి ప్రాణాధారాలే ' అని ప్రజల మనస్సుల్లో జొప్పించే ప్రయత్నం చేస్తున్నాము. కోవిడ్ -19 మహమ్మారి సమయంలో సామూహిక టీకా కార్యక్రమాల ద్వారా తమ సామర్థ్యాన్ని మరియు నిబద్ధతను రెయిన్బో చిల్డ్రన్స్ హాస్పిటల్ ప్రదర్శించింది. అనేక మంది శ్రేయోభిలాషులు, ఫార్మా కంపెనీలు, కార్పొరేట్లు మరియు పెద్ద ఎత్తున ప్రజలు మేము వయోజన వ్యాక్సినేషన్ ప్రాజెక్టు ప్రారంభించాలని కోరుకున్నారు. అందువల్ల, ఫైజర్, సనోఫీ మరియు సీరమ్ ఇన్స్టిట్యూట్లతో కలిసి ప్రజలకు ఆరోగ్యకరమైన భవిష్యత్తును అందించడం కోసంని ప్రారంభించడం మాకు చాలా సంతోషంగా ఉంది.." అని అన్నారు. రెయిన్బో చిల్డ్రన్స్ హాస్పిటల్ ఇంటెన్సివ్ కేర్ సర్వీసెస్ డైరెక్టర్ డాక్టర్ దినేష్ కుమార్ చిర్ల మాట్లాడుతూ, "ఒక అధ్యయనం ప్రకారం, భారతీయ వయోజనుల్లో 2/3 వంతు మందికి అడల్ట్ వ్యాక్సినేషన్ గురించి తెలియదు, అందువల్ల మా కార్యక్రమం ద్వారా అవగాహన కల్పించడం చాలా అవసరమని మేము భావిస్తున్నాము. ఇది దేశంలోని పెద్ద వయసు వ్యక్తులను శక్తివంతం చేయడంలో మాకు సహాయపడుతుంది" అని అన్నారు. అభిరుచి, నైపుణ్యం మరియు అంకితభావంతో రెయిన్బో చిల్డ్రన్స్ హాస్పిటల్ ఎల్లప్పుడూ ఉన్నత ప్రమాణాలతో కూడిన సంరక్షణను అందించడానికి కట్టుబడి ఉంటుంది.

## కొరడా ఝులిపిస్తున్నడ్రగ్స్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్ అధికారులు

'స్థూలకాయం' , 'వ్యాధులు , మెదడు యొక్క రుగ్మతలు' చికిత్సకు సంబంధించిన తప్పుదారి పట్టించే కొన్ని మందులను తెలంగాణ డ్రగ్స్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్ అధికారులు నిర్వహించిన దాడుల్లో స్వాధీనం చేసుకున్నారు. ఈ దాడుల్లో యాదాద్రి-భువనగిరి డ్రగ్స్ ఇన్స్పెక్టర్ జె.అశ్విన్ కుమార్ నేతృత్వంలోని బృందం మధ్యప్రదేశ్లోని సిద్ధ్-ఆయు ఆయుర్వేదిక్ రీసెర్చ్ ఫౌండేషన్ తయారు చేసిన ఆయుర్వేద ఔషధమైన త్రిఫల గుగ్గులు మాత్రలను గుర్తించింది. యాదాద్రి-భువనగిరి జిల్లా చౌటుప్పల్లోని ఓ మెడికల్ షాపులో సోదాలు నిర్వహించి, 'ఊబకాయం'కు చికిత్స చేస్తుందని ఉత్పత్తి లేబుల్ తప్పుదోవ పట్టించే వాదనను కలిగి ఉంది , మందుల నిల్వలను స్వాధీనం చేసుకున్నారు. ఇంతలో, డ్రగ్స్ ఇన్స్పెక్టర్, సిరిసిల్ల, భవానీ , ఆమె బృందం అశ్వగంధాది లేహ్య, ఆయుర్వేద ఔషధం, తయారీదారు: ఆయుర్వేదిక్ డ్రగ్స్, గవర్నర్పేట, విజయవాడలో 'డిప్రెషన్ , సంబంధిత ఆందోళన' నుండి ఉపశమనం కలిగిస్తుందని తప్పుదారి పట్టించే క్లెయిమ్తో ఉత్పత్తి లేబుల్ను కలిగి ఉంది. సిరిసిల్లలో మెడికల్ షాపులో నిర్వహించిన సోదాల్లో మందుల నిల్వలను స్వాధీనం చేసుకున్నారు. డ్రగ్స్ అండ్ మ్యాజిక్ రెమెడీస్ (అభ్యంతరకరమైన ప్రకటనలు) చట్టం, 1954 ప్రకారం 'స్థూలకాయం' , 'నిరాశ , సంబంధిత ఆందోళన/ వ్యాధులు , మెదడు రుగ్మతల' చికిత్స కోసం ఔషధాన్ని ప్రచారం చేయడం నిషేధించబడింది, ఇక్కడ విడుదల చేసిన ఒక పత్రికా ప్రకటనలో తెలిపింది. తదుపరి విచారణ జరిపి నేరస్తులందరిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు. కొన్ని వ్యాధులు , రుగ్మతల చికిత్స కోసం డ్రగ్స్ గురించి తప్పుదారి పట్టించే ప్రకటనలు చేసే వ్యక్తులు డ్రగ్స్ అండ్ మ్యాజిక్ రెమెడీస్ (అభ్యంతరకరమైన ప్రకటనలు) చట్టం, 1954 ప్రకారం శిక్షార్హులు,

ఆరు నెలల వరకు జైలు శిక్ష, లేదా జరిమానా లేదా రెండింటితో పాటు, హెచ్చరించింది. నివాస, వాణిజ్య లేదా పారిశ్రామిక ప్రాంతాలలో మత్తుమందులు , సైకోట్రోపిక్ పదార్థాలతో సహా డ్రగ్స్కు సంబంధించిన ఏవైనా అనుమానిత తయారీ కార్యకలాపాలు, అలాగే ఔషధాలకు సంబంధించిన చట్టవిరుద్ధ కార్యకలాపాలకు సంబంధించిన ఏవైనా ఇతర ఫిర్యాదులను తెలియజేయాలని డైరెక్టర్ జనరల్, కమలాసన్ రెడ్డి ప్రజలను కోరారు. టోల్-ఫ్రీ నంబర్ 1800-599-6969, ఇది అన్ని పని దినాలలో ఉదయం 10.30 నుండి సాయంత్రం 5 గంటల వరకు పని చేస్తుంది.

## రేవంత్ రెడ్డి తన నిర్ణయాన్ని మార్చుకోవాలి..

– కుల గణనపై హనుమంతరావు



**హైదరాబాద్:** అంబర్ పేట్ లోని మహంకాళి అమ్మవారి ఆలయంలో బోనాల ఉత్సవాలు ఘనంగా నిర్వహించబడుతున్నాయి. ఉదయం నుంచి భక్తులు అమ్మ వారికి బోనాలు, చీర సారెలను సమర్పిస్తున్నారు. అమ్మవారికి మాజీ రాజ్యసభ సభ్యులు వి హనుమంతరావు, అంబర్పేట్ ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ పట్టు వస్త్రాలను సమర్పించారు. ఈ సందర్భంగా మాజీ రాజ్యసభ సభ్యులవి హను మంతరావు మాట్లాడుతూ.. బోనాల పండగ మా తెలంగాణ సంస్కృతి అమ్మ వారికి చీరా సారెలను సమర్పించి సమృద్ధిగా వర్షాలు కురిసి పాడిపంటలతో అందరిని చల్లగా చూడమని అమ్మవారిని వేడుకుని ఇంటి ఆడపడుచులను అల్లుళ్లను పిలుచుకొని వారికి చక్కని విందు ఇచ్చి మర్యాదగా చూసుకునే సాంప్రదాయమని వి హనుమంతరావు పండగ విశిష్టతను తెలిపారు. అంబర్పేట మహంకాళి అమ్మవారి దయతోనే పార్టీలోకి వచ్చిన నాలుగు సంవత్సరాల్లోనే రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి కాగలిగాడని తెలిపారు. రాహుల్ గాంధీ కాశ్మీర్ నుండి కన్యా కుమారి వరకు పాదయాత్ర చేసి వెనుకబడిన తరగతుల ఇబ్బందులను తెలుసుకొని జనాభా ప్రాతిపదికనన కుల గణన చేపడితేనే ఆయా వర్గాలు అభివృద్ధి చెందుతాయానిని తమ ప్రభుత్వం ఏర్పడితే వెంటనే కులగణన చేపడతామని తెలిపారు. అదే సమయంలో ఇది ఇటు కేంద్ర ప్రభుత్వంపై కూడా కుల గణన చేపట్టాలని ఒత్తిడి తీసుకొస్తున్నారు. అమ్మవారి దయతోనే రేవంత్ రెడ్డి ముఖ్య మంత్రి అయ్యావు ఇప్పటికే కుల గణన పై అసెంబ్లీలో బిల్లు ప్రవేశ పెట్టడం జరిగిందని అదే సమయంలో కుల గణన జరిగిన తర్వాతనే, నగర పాలిక, పంచాయతీ ఎన్నికలు నిర్వహించాలన్నారు. ఒక బీజేపీ పార్టీని మినహాయించుకుంటే అన్ని పార్టీలు కూడా కులగణనకు మద్దతు ఇస్తున్నాయన్నారు అలా కాకుండా ప్రస్తుతం ఎన్నికలు నిర్వహించినట్లయితే బీసీలకు తీవ్రని అన్యాయం జరుగుతుందని పార్టీకి తీవ్ర నష్టం జరుగుతుందని దాని ప్రభావం జాతీయ స్థాయిలో కూడా పార్టీపై ప్రభావం చూపుతోందని తెలిపారు.. ఇప్పటికైనా రేవంత్ రెడ్డి ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు కులగణన చేపట్టకుండా ఎన్నికలు నిర్వహించరాదని దానివల్ల బీసీలకు అన్యాయం జరుగుతుందని అందువల్ల రేవంత్ రెడ్డి తన నిర్ణయాన్ని మార్చుకోవాలని అమ్మవారిని వేడుకున్నట్లు హనుమంతరావు తెలిపారు..

## గంజాయికి అడ్డాగా ధూల్పేట్..

### పోలీసుల స్పెషల్ ఆపరేషన్

ధూల్పేట్.. ఒకప్పుడు హైదరాబాద్ ఓల్డ్సిటీలో గుడుంబా తయారీకి కేరాఫ్ అడ్రస్. కానీ.. ప్రభుత్వాలు, ఎక్సైజ్ శాఖల సమన్వయంతో రూపొందించిన వ్యూహాలకు గుడుంబా తయారీ సమూలంగా తుడిచిపెట్టుకుపోయింది. అయితే.. గుడుంబాకు గుడ్ బై చెప్పిన కుటుంబాలు.. ఇప్పుడు గంజాయి వైపు దృష్టిపెట్టడం పోలీసులను కలవరపెడుతోంది. దాంతో.. ఒకప్పుడు ఆపరేషన్ గుడుంబా చేపట్టి విముక్తి కలిగించిన ఎక్సైజ్ శాఖ.. ఇప్పుడు ఆపరేషన్ గంజాయితో ఉక్కుపాదంమోపుతోంది. ప్రస్తుతం ధూల్పేట్?లోనే కాదు.. హైదరాబాద్ సిటీ వ్యాప్తంగా, శివారు ప్రాంతాల్లోనూ గంజాయి దందా జోరుగా కొనసాగుతోంది. అయితే.. గంజాయి, డ్రగ్స్ విషయంలో ఉక్కు పాదం మోపాలని అధికారులకు ప్రభుత్వం స్పష్టమైన ఆదేశాలు ఇవ్వడంతో పోలీసులు ఎక్కడికక్కడ తనిఖీలు నిర్వహిస్తున్నారు. తెలంగాణ ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టర్గా కమలాసన్రెడ్డి బాధ్యతలు స్వీకరించిన తర్వాత దాడులు మరింత వేగవంతం చేశారు. ఈ క్రమంలో.. సిటీలో ఎక్కడ గంజాయి దొరికినా దాని మూలాలన్నీ ధూల్పేట్లో బయటపడుతుండడంతో ప్రత్యేక దృష్టి సారించారు పోలీసులు. ఎక్సైజ్, ఎన్ఫోర్స్మెంట్ శాఖల ఆధ్వర్యంలో ఆపరేషన్ ధూల్పేట్ పేరుతో స్పెషల్ ఆపరేషన్ చేపట్టారు. గతంలో గంజాయి స్మగ్లింగ్ చేసి పట్టుబడ్డవారితోపాటు.. పెడ్లర్స్, కన్స్యూమర్స్పై ఫోకస్ పెట్టి.. ఇంటింటికి, గల్లీగల్లీ తిరుగుతూ తనిఖీలు చేస్తున్నారు. దాంతో.. ధూల్పేట్ కేంద్రంగా చేపట్టిన మెరుపు దాడుల్లో కిలోల కొద్దీ గంజాయి పట్టుబడుతోంది. ఇక ఆగస్టు 31లోపు ధూల్పేట్ను గంజాయి రహిత ప్రాంతంగా మారుస్తామన్నారు తెలంగాణ ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టర్ కమలాసన్రెడ్డి. ధూల్పేట్తోపాటు.. హైదరాబాద్ సిటీలోని అన్ని ప్రాంతాల్లో విస్తృతంగా తనిఖీలు నిర్వహిస్తామని చెప్పారు. మరోవైపు.. ఇతర రాష్ట్రాల నుంచి గంజాయి రవాణా అవుతుండడంతో దాన్ని అరికట్టేందుకు పకడ్బందీ చర్యలు చేపట్టారు పోలీసులు. ఏపీ, ఒడిశా, కర్నాటక, మహారాష్ట్ర నుంచి రాకపోకలు సాగించే రైళ్లలోనూ తనిఖీలు ముమ్మరం చేశారు. తాజాగా.. హైదరాబాద్లోని పలు ప్రాంతాల్లో దాడులు చేసిన పోలీసులు.. గంజాయి స్మగ్లింగ్లో కీలక నిందితుడైన రాహుల్సింగ్ను అరెస్ట్ చేశారు. మొత్తంగా.. మెరుపు దాడులతో హైదరాబాద్లో గంజాయి స్మగ్లర్స్కు వణుకుపుట్టిస్తున్నారు పోలీసులు.

## కొత్త పార్టీని పెట్టబోతున్న ఎన్నికల వ్యూహకర్త ..

### పార్టీ పేరు, లాంచ్ డేట్ ఫిక్స్ ప్రశాంత్ కిశోర్..!




ప్రముఖ ఎన్నికల వ్యూహకర్త ప్రశాంత్ కొత్త రాజకీయ పార్టీని స్థాపించబోతు న్నారు. అక్టోబర్ 2న గాంధీ జయంతి సందర్భంగా జన్ సురాజ్ పార్టీని నెలకొ ల్పబోతున్నట్లు వెల్లడించారు. ప్రస్తుతం ఆయన జన సురాజ్ పేరుతో పాదయాత్ర చేపడుతున్న చేపడుతున్న విషయం తెలిసిందే. అదే పేరును పార్టీకి పెట్టబోతు న్నట్లుగా ఆదివారం ప్రకటించారు. పట్నాలోని బాపు సభాఘర్లో జన్ సురాజ్ పార్టీని ప్రారంభిస్తామని.. లక్ష మందికిపైగా ఆఫీస్ బేరర్లతో పార్టీ ప్రారంభమవుతుందన్నారు. తాను జన్ సురాజ్ పార్టీకి పార్టీ సభ్యులు నాయకులను ఎన్నుకుంటారని ఎన్నికల వ్యూహకర్త తెలిపారు. బిహార్కు మంచి ప్రత్యామ్నాయం లేదన్నారు. మెరుగైన విద్య, ఉద్యోగాలు, ఆరోగ్య సంరక్షణ కోసం బిహార్కు చెందిన తర్వాతి తరాల ప్రజలు రాష్ట్రం విడిచి వెళ్లకుండా కృషి చేయాలన్నారు. భవిష్యత్తు తరాలు మంచి రేపటి కోసం.. మీరంతా కష్టపడాలని కార్యకర్తలకు సూచించారు. 2025లో జరిగే బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీ విజయం సాధిస్తుందని ఆయన ప్రకటించారు. పార్టీ నాయకత్వం గురించి మాట్లాడుతూ.. ఏడుగురు సభ్యుల కమిటీ ఆగస్టు 15 నుంచి ఆగస్టు 20 వరకు పార్టీలోని 25 అత్యున్నత పదవులకు ఎన్నికలు నిర్వహిస్తుందని చెప్పారు. కమిటీలో సమస్తిపూర్ నుంచి డాక్టర్ భూపేంద్ర యాదవ్, బెగుసరాయ్ నుంచి ఆర్ఎన్ సింగ్, రిటైర్డ్ ఐఏఎస్ సురేశ్ శర్మ, సివాన్ నుంచి న్యాయవాది గణేశ్ రామ్, తూర్పు చంపారన్ నుంచి డాక్టర్ నసీమ్, భోజ్పూర్ నుంచి రిటైర్డ్ ఐఏఎస్ అరవింద్ సింగ్, ముజఫర్పూర్ నుంచి స్వర్ణలతా సాహ్నీ ఉంటారని కిశోర్ తెలిపారు. ఈ కార్యక్రమానికి మాజీ సీఎం కర్పూరీ ఠాకూర్ సైతం మనుమరాలు జాగృతి ఠాకూర్ హాజరయ్యారు.

## హిప్పోపొటామస్ దాడి.. జూ కేర్టేకర్ మృతి



**రాంచీ:** నీటి ఏనుగు లేదా నీటి గుర్రంగా పిలిచే హిప్పోపొటామస్ దాడి చేసింది. దీంతో తీవ్రంగా గాయపడిన సంరక్షకుడు మరణించాడు. ఈ నేపథ్యంలో ఆ జూలోని మిగతా కేర్టేకర్లు నిరసన వ్యక్తం చేశారు. జార?ండ్ రాజధానిలో ఈ సంఘటన జరిగింది. రాంచీలోని భగవాన్ బిర్సా బయోలాజికల్ పార్క్లో ఒక హిప్పోపొటామస్ ఇటీవల ఒక పిల్లకు జన్మనిచ్చింది. శుక్రవారం 54 ఏళ్ల జంతు సంరక్షకుడు సంతోష్ కుమార్ మహతో ఆ ఎన్క్లోజర్లోకి వెళ్లాడు. పుట్టిన పిల్లను అక్కడి నుంచి తరలించేందుకు ప్రయత్నించాడు. ఈ నేపథ్యంలో తల్లి హిప్పోపొటామస్ అతడిపై దాడి చేసింది. కాగా, తీవ్రంగా గాయపడిన జూ కేర్టేకర్ సంతోష్ కుమార్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఆదివారం మరణించాడు. జూ డైరెక్టర్ జబ్బర్ సింగ్ ఈ విషయాన్ని ప్రకటించారు. ఈ సంఘటనపై దర్యాప్తు చేస్తున్నట్లు చెప్పారు. విధుల్లో ఉండగా మరణించిన సంతోష్ కుటుంబానికి రూ. 20 లక్షల ఆర్థిక సహాయం అందించే ప్రతిపాదనను ప్రభుత్వానికి పంపుతామని అన్నారు. మరోవైపు నిబంధనల ప్రకారం అడవి జంతువుల దాడిలో మరణించిన వ్యక్తికి రూ. 4 లక్షల పరిహారం కూడా లభిస్తుందని జూ డైరెక్టర్ జబ్బర్ సింగ్ తెలిపారు. సంతోష్ ఆసుపత్రి ఖర్చులను జూ అథారిటీ భరిస్తుందని చెప్పారు. అలాగే అతడి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇప్పించేందుకు కూడా ప్రయత్నిస్తామని అన్నారు. కాగా, హిప్పోపొటామస్ దాడిలో జూ కేర్టేకర్ సంతోష్ కుమార్ మరణించడంపై మిగతా జూ సిబ్బంది నిరసన వ్యక్తం చేశారు. జూ అథారిటీకి వ్యతిరేకంగా ప్రధాన గేటును మూసివేశారు. పర్మినెంట్, క్యాజువల్ సహా సుమారు 112 మంది సిబ్బంది ఆ జూలో పనిచేస్తున్నారు.

## సిటీలో నోరో వైరస్ టెర్రర్..



జనాల్ని రోజుల వ్యవధిలో బలి తీసుకున్న కరోనా కల్లోల్లాన్ని ఇంకా మరవనే లేదు. ఈ లోపే రకరకాల వైరస్లు.. జనాల్ని ఎటాక్ చేస్తున్నాయి. తాజాగా నోరో వైరస్ జనాల్ని భయభ్రాంతుల్ని చేస్తోంది. ఈ మహమ్మారి వైరస్.. భాగ్యనగరంలోకి ఎంట్రీ ఇవ్వడమే కాదు.. ఆల్రెడీ.. రోజుకు 100 నుంచి 120 కేసులు నమోదవుతున్నట్లు వెల్లడించింది. ఈ క్రమంలో పౌరులు.. అప్రమత్తంగా ఉండాలని సూచించింది. అసలే వానకాలం కావడంతో.. కలుషిత నీరు, దోమల కారణంగా%ొ% డెంగీతో పాటు మలేరియా, టైఫాయిడ్, డయేరియా వంటి వ్యాధులతో నగర వాసులు సతమతమవుతున్నారు. తాజాగా నోరో వైరస్ అందరినీ టెన్షన్ పెడుతోంది. దీన్ని వింటర్ వామిటింగ్ బగ్ అని కూడా అంటారు. నాణ్యతలేని ఆహారం, కలుషిత నీరే.. నోరో వైరస్ వ్యాప్తికి కారణమని వైద్యులు చెబుతున్నారు. వాంతులు, విరేచనాలు, చలి జ్వరం, విపరీతమైన నీరసం, డీహైడ్రేషన్, కడుపు నొప్పి వంటివి ఈ వ్యాధి లక్షణాలు. వైరస్ సోకిన వ్యక్తిలో 48 గంటల్లోనే సింటమ్స్ కనిపిస్తాయి. ఇది అంటువ్యాధి.. అందుకే అప్రమత్తత అవసరం. షుగర్ ఉన్నవారు త్వరగా ఈ వ్యాధి బారిన పడే అవకాశం ఉంది. నోరో వైరస్ కట్టడి ప్రస్తుతానికి ఎలాంటి మెడిసిన్ లేదు. డాక్టర్లు ఇచ్చిన మెడిసిన్తో.. సూచించిన జాగ్రత్తలు పాటిస్తే రెండు రోజుల్లో రికవరీ అవ్వొచ్చు. నోరో వ్యాప్తి నేపథ్యంలో %+నవీజ% చేసిన సూచనలు ఏంటో ఇప్పుడు తెలుసుకుందాం

- కాచి చల్లార్చి వడపోసిన నీటిని తాగాలి
- చేతులను సబ్బుతో శుభ్రంగా కడుక్కోవాలి
- ఇంటిని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

సినాదం

## సంపాదకీయం

# దుబారా పథకాలకు చెక్ పెట్టాల్సిందే !

అప్పులు చేసి అభివృద్ధి చేస్తున్నామని చెప్పిన గత పాలకుల ధోరణి కారణంగా ..ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ అప్పులకుప్పగా మారింది. విభజన వల్ల జరిగిందిదే. విభజన వల్ల రెండు తెలుగు రాష్ట్రాలను కోలుకోకుండా చేసిన ఘనత కెసిఆర్, జగన్‌లకే దక్కుతుంది. ఈ ఇద్దరి కారణంగా విభజన లక్ష్యం వెనక్కి పోయింది. ఇద్దరూ గోబెల్స్‌ను మించి అభివృద్ధి పేరుతో అతిగా ప్రచారం చేశారు. ఎపిలో కనీసం 14.70 లక్షల కోట్లు అప్పు పెట్టి పోయారు జగన్ మహాశయులు. తెలంగాణలో కూడా ఏడు లక్షల కోట్లను అప్పుగా పెట్టి పోయారు మరో మహాశయుడు కెసిఆర్. ఇద్దరూ ఇద్దరే అన్నట్లుగా పాలన సాగించారు. అప్పులనుచి ఇప్పటి కిప్పుడు బయటపడడం సాధ్యం కాదు. దీనికి కేంద్రంలోని బిజెపి కూడా ఓ కారణం. అప్పులకుప్పగా రాష్ట్రాలు మారుతున్నా చోద్యం చూసిన మోడీ ప్రభుత్వం..ఇప్పుడు నీతి వాక్యాలు పలుకుతోంది. తెలంగాణలో అయితే బిజెపి నేతలకు వేరే పనేమి లేనట్లుగా విమర్శలతో కాలయాపన చేస్తున్నారు. కేంద్రంలో అంతా బ్రహ్మాండంగా చేస్తున్నామని గొప్పలు చెప్పుకుంటూ కాలం గడిపేస్తున్నారు. అప్పులు చేయకుండా రాష్ట్రాలను కట్టడి చేయడంలో పూర్తిగా విఫలం అయ్యారు. ఇలా పాలకులు ఇష్టానుసారం అప్పులు చేసి వెళితే దాని బాధ్యత ఎవరిదన్న చర్చ చేయాలి. రైతుబంధు విషయంలో ఇప్పుడిప్పుడే తెలంగాణ ప్రభుత్వం సరైన అడుగులు వేస్తోంది. అర్హులకే ఇవ్వడంతో పాటు, గతంలో అప్పనంగా రైతుబంధు సాయం పొందిన వారి జాబితాను సిద్ధం చేస్తోంది. దాదాపు 25వేల కోట్లు వృధా అయినట్లు మంత్రి తుమ్మల నాగేశ్వర రావు చెబుతున్నారు. ఇలాంటి దుబారాకు సంబంధించి నిక్కచ్చిగా వ్యవహరించాల్సిందే. ఎందుకంటే ఆస్తుల మాట ఎలా ఉన్నా ఏటేటా రాష్ట్రాల్లో అప్పుల మూట పెరుగుతోంది. కొత్త కొత్త పథకాలతో ప్రజలకు దోచిపెడుతూ దానకర్ణుడిలా గొప్పలు చేసామని తెలుగు వల్లభులు కెసిఆర్, జగన్‌లు చాటుకున్నారు. చేతికి ఎముక లేదన్నట్లుగా పథకాలతో ఖజానాను ఊడ్చేసారు. ఇదంతా అభివృద్ధిగా చూపుతూ..దేశమంతా ఇదే పాటించాలన్న డిమాండ్‌ను పెట్టారు. కిలో రూపాయి బియ్యం పక్కదారి పడుతున్నా..కొత్తగా వచ్చిన తెలంగాణ సిఎం రేవంత్ రెడ్డి, ఎపి సిఎం చంద్రబాబులకు పట్టడం లేదు. ఎన్ని రేషన్ కార్డులు ఉన్నాయి..ఎంతమంది పేదలు ఉన్నారు..ఎంతమంది కిలో బియ్యం వాడుతు న్నారన్నది గమనించడం లేదు. బియ్యం పక్కదారి పట్టి అమ్ముకుంటున్నా పట్టించుకోవడం లేదు. రూపాయి కే కిలో బియ్యం అన్నది అర్థం లేని పథకంగా ఇప్పటికే గుర్తించాల్సింది. అయినా దానిని సమీక్షించడం లేదు. ఇలాంటి పథకాలు గుదిబండగా మారుతున్నాయి. ఓ రకంగా చెప్పాలంటే దళారీలకు దందాలు చేసే పథకంగా మారింది. ఉచిత విద్యుత్ కూడా ఇప్పుడు ఆందోళనలకు కారణం అవుతోంది. నిజానికి రైతులకు ఎంత ఉచిత విద్యుత్ అవసరమో లెక్కలేదు. ఎవరికి ఎంత పొలం ఉంది..వారికి ఎంత విద్యుత్ అసవరం.. వారు ఏ పంటలు పండిస్తున్నారో లెక్కలు తీయాలి. ఉచిత విద్యుత్ పొందుతున్న వారిలో ఎందరు పంటలు పండిస్తున్నారు.. ఏ పంటలు పండిస్తున్నారు..అన్న లెక్కలు కూడా లేవు. కొందరు ఇతరత్రా పనులకు ఉచిత విద్యుత్‌ను ఉపయోగిస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. నిజానికి ఉచిత విద్యుత్‌ను కూడా లెక్కగట్టి ఇవ్వాలి. ఏ పంట పండిస్తారో చూడాలి. ప్రజలు పన్నుల రూపంలో కట్టిన డబ్బులతో విద్యుత్ కొని ఇస్తున్నప్పుడు దానికి లెక్కా పత్రం ఉండాలి. ప్రజలను ఆదుకోవడం వేరు..ఓటు బ్యాంక్ రాజకీయాల కోసం పథకాలను అమలు చేయడం వేరన్న పద్దతిలో పాలన సాగాలి. రైతుబంధు కావచ్చు...ఇతర పథకాలు కావచ్చు..దుబారాను అరికట్టాలి.దూరదృష్టి లేకుండా పథకాల పేరుతో దుబారా చేస్తే నష్టపోయేది రాష్ట్రం..ప్రజలే అని గుర్తించాలి. ముఖ్యంగా ఉభయ తెలుగు రాష్ట్ర వల్లభులు దీనిపై పాఠాలు నేర్చుకోవాలి. జీతాలు సకాలంలో ఇవ్వలేక, అభివృద్ధి పనులు చేపట్టలేక, ఉన్నది ఉచితంగా దోచిపెడుతూ తామేదో ఘనకార్యం చేసామనుకుంటున్న కెసిఆర్, జగన్‌లు కళ్లు తెరిపించాలి. అసవరమైతే అందుకు వారిని బాధ్యతులను చేయాలి. చేసిన పలపులకు శిక్షలు పడేలా చేయాలి. ఇకముందు రాజకీయ పార్టీలు, నేతలు ఇలా బాధ్యతా రహితంగా వ్యవహరించకుండా కట్టడి చేయాలి. ఇప్పటికైనా పథకాల కోసం కొత్తగా డబ్బుల వేట మొదలు పెట్టడం, అప్పులు చేయడం సరైనపని కాదని పాలకులు గుర్తించాలి. ఉన్న అప్పులను తీర్చడమెలా అన్నది పక్కన పెట్టి కొత్త అపపులు చేయడమెలా అన్నదానిపైనా పాలకులు దృష్టి పెట్టడం దారుణం కాక మరోటి కాదు. పాలన అంటే పంచిపెట్టడం కాదని గుర్తించాలి. నగదు బదిలీలతో ప్రజలను మచ్చిక చేసుకుని ఓటు బ్యాంకు రాజకీయాలు చేసే పద్దతులు ఇకనుంచి పోవాలి. మరీ ముఖ్యంగా దుబారా పథకాలపై సమీక్షించాలి. ప్రజలు కూడా దోచిపెట్టినంత కాలం తింటారు. ఇబ్బడి ముబ్బడిగా పోటీపడి కొనసాగించిన ఉచిత పథకాలను రద్దు చేయాలి. రైతుబంధు, రైతు రుణమాఫీలు, ఉచిత గొర్రెల పథకం, దళితబంధు వంటి పథకాల ద్వారా లక్షల కోట్లు దుర్వినియోగం అయ్యాయి. విపక్షాలు కూడా విమర్శలు మాని ఈ పథకాలపై చర్చించి దుబారాను అరికట్టడానికి సహకరించాలి. మంచి సూచనలు ఇవ్వాలి. లేకుంటే వారు కూడా ఇందుకు బాధ్యులు కాగలరు. ఒక్కో పథకంలో ఎంతమంది పేదలు, అందులో అర్హులు ఉన్నారో లెక్కగట్టాలి. ప్రచారార్భాటాలు కాకుండా ప్రజలు తమంతగా తాము బాగు పడ్డామని చెప్పగలిగినప్పుడే సుపరిపాలన అందించిన వారం అవుతాం. ప్రజల కష్టాలను కొంతయినా తగ్గించగలిగే నిర్ణయాలు మాత్రమే కావాలి. ప్రజలకునేరుగా డబ్బులు పందేరం అన్నది వారిని సోమరులను తయారు చేసే ప్రయత్నం మాత్రమే కాగలదు. బంగారు పళ్లెంలో అన్నం పెట్టాలని ఎవరూ కోరుకోవడం లేదు. అన్నం తినగలిగేలా, గౌరవంగా బతికేలా వారి జీవితాలకు అడ్డం పడకుండా నిర్ణయాలు తీసుకుంటే అదే మేలు. అప్పుడే ప్రజలు స్వాగతిస్తారు. ఎసి గదుల్లో కూర్చుని నిర్ణయాలు చేయడం..అవి ప్రజలకు చేరుతున్నాయో లేదో గమనించక పోవడం సరికాదు.

# విశ్వ మానవుడు సి.నా.రె





డా. సి. నారాయణరెడ్డి అవిభక్త కరీంనగర్ జిల్లా, వేములవాడ మండలం, హనుమాజి పేట గ్రామంలో కర్షక కుటుంబంలో (గురు పూర్ణిమ)నాడు 29.7.1931 నాడు జన్మించారు. తల్లి బుచ్చమ్మ, తండ్రి మల్లారెడ్డి. నారాయణరెడ్డి ఇంటిపేరు సింగిరెడ్డి. దేవుని మొక్కు వల్ల కొడుకు పుట్టాడని, సత్య నారాయణరెడ్డి అని పేరు పెట్టుకున్నారు. అయితే సిరిసిల్ల మాధ్యమిక పాఠశాలలో కొడుకును చేర్పించే సమయాన 'సి.నారాయణరెడ్డి' – అని నమోదు చేయించడం చేత, అదే పేరు స్థిర పడింది. హనుమాజిపేటలో ఆనాడు ప్రభుత్వ పాఠశాల లేనందువల్ల, వ్యక్తిగతంగా ఒక ఉపాధ్యాయుడు నడిపిన వీధి బడిలో ఆయన చదువుకు శ్రీకారం చుట్టి, ప్రాథమిక పాఠశాల విద్యను పూర్తి చేశారు. తరువాత సిరిసిల్లలో ఉర్దూ మాధ్యమంలో తెలుగును ఒక ఐచ్ఛిక విషయంగా గ్రహించి, మాధ్యమిక స్థాయి విద్యను అభ్యసించారు. 1948లో కరీంనగర్ లోని ప్రభుత్వోన్నత పాఠశాలలో ఉన్నత పాఠశాల విద్యను పూర్తి చేశారు. సినారెలో సహజంగా సృజనాత్మక శక్తి, లయాత్మకత, చిన్ననాటి నుండే ఉన్నాయి. చిన్నప్పటి నుండి మట్టిలో పుట్టిన జానపదగీతాలను ఆలపించే వారు. హరికథలు, బుర్రకథలంటే చెవి కోసుకునేవారు. హరికథా కథనాన్ని ఆశువుగా, సంగీతాత్మకంగా అనుకరించేవారు. వేములవాడ వాస్తవ్యులు చౌటి నరసయ్య హరికథాగానం ఆయనకు ఛందస్సు పట్ల మక్కువ, అభిరుచి కలగడానికి ప్రేరకమైంది. ఆరేడు తరగతుల నుండే కవితలు వ్రాయడం మొదలు పెట్టారు. ఛందస్సంటే తెలియని దశ అది. ఏడవ తరగతిలో సీస పద్యమని తెలియని దశలో "ఒక నాడు ఒక నక్క ఒక అడవిలో పొట్ట కోసర మెటో పోవుచుండె' అనే పంక్తితో ప్రారంభించి పద్యం వ్రాస్తే – అది సీసపద్యమని తెలిసి ఛందస్సుకు సంబంధించిన కొన్ని మెలకువలను తెలిపారు దూపాటి వేంకట రమణాచార్యులు. తొమ్మిదవ తరగతి చదువు తున్నప్పుడు వ్రాసిన..."మారుటెన్నడో విషంపు గుండెలీ జగాన మారుటెన్నడో"

అనేది సినారె తొలి గేయం. పదవ తరగతిలో ఉన్నప్పుడు –

"వెన్నవంటి మనసున్నవానికి, అన్నమేమొ కరువాయె
ఉన్నవానికింతన్న వీడుదా
మన్న గుండె లేదాయె"

వంటి పాటలు రాశారు. కరీంనగర్ విద్యార్థి మహాసభలో –

విజయంబు సాధించినావా – విద్యార్థి, నీ వీర భావాలు నింగి వ్యాపించగా; నీ వైరి చిత్తాల నేల కంపించగా" వంటి గేయాలు రచించి పాడారు. ఉన్నత పాఠశాల విద్యాభ్యాస కాలంలోనే, నైజాం రాష్ట్రానికి స్వాతంత్ర్యం రావాలని జరిపిన విద్యార్థుల సత్యాగ్రహంలో పాల్గొన్నారు. హైదరాబాదు ఛాదర్ఘాట్ కళాశాలలో ఉర్దూ మాధ్యమంలో ఇంటర్ మీడియటును (1948–49) ముగించారు. ఇంటర్ చదువుతున్న సమయంలో జువ్వాడి గౌతమరావు సంపాదకత్వంలో వెలువడే 'జనశక్తి' పత్రికలో ఆయన కవిత తొలిసారిగా ప్రచురితమైంది. ప్రహ్లాద చరిత్ర, సీతాపహరణం అనే పద్య నాటికలను వ్రాశారు. 'భలే శిష్యులు' వంటి సాంఘిక నాటికలను రచించారు, ప్రదర్శించి, నటులుగా తామూ పాత్రధారణ చేశారు. ఉస్మానియా విశ్వ విద్యాలయంలో ఉర్దూ మాధ్యమంలోనే 'బి.ఏ.' (1952) చదివారు. బి.ఏ. ద్వితీయ సంవత్సరంలో ఉన్నప్పుడు, ఉస్మానియా విశ్వ విద్యాలయం ఆర్ట్స్ కళాశాల విద్యార్థుల సాహితీ సంచిక – 'శోభ'కు సంపాదకత్వం నిర్వహించారు. 1954లో ఎం.ఏ. పట్టా పొందారు. ఎం.ఏ. విద్యార్థిగా 'సినీకవి' అనే నాటికను వ్రాసి, 'మకరంద మూర్తి' అనే పాత్రను ధరించి, దర్శకత్వం వహించి, ఉత్తమ బహుమతిని అందుకున్నారు. 'ఆచార్య కె. గోపాలకృష్ణారావు, ఆచార్య పల్లా దుర్గయ్య, ఆచార్య దివాకర్ల వేంకటావధాని తదితరులు ఆయన గురువులు. ఎం.ఏ. పూర్తి చేసి, 1954–55లో కొంతకాలం, సికింద్రాబాద్ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో పార్ట్ టైం లెక్చరరుగా పనిచేసి, అదే కాలేజీలో 1955లో ఆంధ్రోపన్యాసకులుగా ఉద్యోగం ఆరంభించారు. 1958–59లో నిజాం కళాశాలలో ఉపన్యాసకులుగా పనిచేస్తునే 1957 నుండి 1962వరకు, దేవులపల్లి కృష్ణశాస్త్రి సూచనను అనుసరించి, ఆచార్య ఖండవల్లి లక్ష్మీరంజనం పర్యవేక్షణలో – 'ఆధునికాంధ్ర కవిత్వము – సంప్రదాయములు, ప్రయోగములు' అనే విషయంపై పరిశోధన సాగించి, 1962లో పిహెచ్.డి. పట్టాను పొందారు. 1963లో ఉస్మానియా విశ్వ విద్యాలయం తెలుగు శాఖలో 'రీడర్' అయ్యారు. 1976లో ఆచార్యులై,1981 వరకు బోధన సాగించారు. నారాయణరెడ్డి భార్య సుశీల కాగా, నలుగురు కూతుళ్ళకు – గంగ, యమున, సరస్వతి, కృష్ణవేణి అని పేర్లు పెట్టుకున్నారు. ఆయన 50వ జన్మదినోత్సవం సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, అధికార భాషా సంఘాధ్యక్ష పదవిని అందించింది. ఆ జన్మదినోత్సవ సన్మాన సభలో నారాయణరెడ్డి –"ఎవరికి ఈ సన్మానం, ఎందుకు ఈ సన్మానం, చెట్టంతటి పేరొందిన చిగురుకు ఈ సన్మానం" అని ప్రారంభించి..."పేరేమో సింగిరెడ్డి, నారాయణ రెడ్డి కాని, కులం కీళ్ళు విరిచే నాకలానికీ సన్మానం" అంటూ ఒక గేయకవిత చదవగా; సభంతా హర్ష ధ్వానాలతో మారుమ్రోగింది. అధికార భాషా సంఘం అధ్యక్షులుగా 4–9–1981 నుండి 7–8–1985వరకు, సార్వత్రిక విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షులుగా, తర్వాత దేశంలో ప్రథమ సార్వత్రిక విశ్వ విద్యాలయమైన ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక విశ్వ విద్యాలయ ఉపాధ్యక్షులుగా నియమితులై, 8.8.1985 నుండి 20.6.1989 వరకు, విధులను నిర్వహించారు. పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వ విద్యాలయం ఉపాధ్యక్ష పదవిని 21.6.1989 నుండి 4.11.1992 వరకు నిర్వహించారు. విశ్వ విద్యాలయంలో ప్రథమ స్నాతకోత్సవం తెలుగులో నిర్వహింపబడిన సందర్భంలో, అప్పటి ఛాన్స్ లర్, ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు పాల్గొనగా, ఉప రాష్ట్రపతి డా. శంకర్ దయాళ్ శర్మ ముఖ్య అతిథిగా విచ్చేశారు. 7.7.1991నాడు జరిగిన రెండవ స్నాతకోత్సవంలో, నాటి ప్రధాని శ్రీ పి.వి. నరసింహారావు ముఖ్య అతిథిగా పాల్గొనడం జరిగింది. 1990 మార్చి 10, 11, 12 తేదీలలో బెంగుళూరులో 'మూడవ అఖిల భారత తెలుగు మహాసభలు' నిర్వహింప బడ్డాయి. అంతేకాక, మారిషస్ లో 1990 డిసెంబర్ లో ''మూడవ ప్రపంచ తెలుగు మహాసభలు''నిర్వహించింది ఈ తెలుగు విశ్వ విద్యాలయమే. సినారె ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి హోదాలో భాషా సాంస్కృతిక సలహాదారుగా, సాంస్కృతిక మండలి అధ్యక్షులుగా, ఆ తరువాత 1997 జులై నుండి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సాంస్కృతిక మండలి అధ్యక్షులుగా పని చేశారు. ఆ సమయంలోనే భారత రాష్ట్రపతి రాజ్యసభ

90 గ్రంథాలు రచించారు. ... అందించడంలో, వచన కవిత్వంలో వైవిధ్యాన్ని ప్రదర్శించడంలో 'ప్ర'పంచ పదులను నిర్మించడంలో – తెలుగు గజళ్ళకు మానవీయ దృక్పథాన్ని అనుసంధించడంలో, ప్రతీకాత్మకంగా వచన కవితలో 'ఇతిహాస కావ్యాన్ని'–'విశ్వంభర'ను నిర్మించడంలో,'మట్టీ–మనిషీ–ఆకాశం' వంటి వచనకవితా 'కావ్యేతి హాసాన్ని' సంవిధాన సంపన్నంగా సృజించడంలో, 'పాటలో ఏముంది నా మాటలో ఏముంది' వంటి స్వీయ చలన చిత్ర గీతికా వ్యాఖ్యా రచనలో, ఋతువర్ణనలను జీవితానికి సమన్వయిస్తూ 'ఋతుచక్రం' వంటి కావ్యరచనలో, గేయ కావ్యాలకు పద్య కావ్య ప్రౌఢిని, ప్రామాణికతనూ సంతరించడంలో, శతశతాధిక నూతన పదబంధ కల్పనంలో మహాకవి సినారె ప్రయోగశీలం ప్రస్ఫుట మవుతుంది. ఉస్మానియా విశ్వవిద్యాలయ ఉపన్యాసకులుగా ఉంటూనే, 1962లో ఎన్టీ రామారావు ఆహ్వానంపై చలనచిత్ర రంగంలో ప్రవేశించారు. తొలి సినీ గీతం – ''నన్ను దోచుకొందువటే''. 'గులేబకావళి కథ' చిత్రంలోని పాటలన్నీ ఆయన వ్రాసినవే. ఆనాటి 'గులేబకావళి కథ' చిత్రం నుండి ఇటీవలి 'అరుంధతి', 'మేస్త్రీ' సినిమాల వరకు, మూడున్నర వేలకు పైగా సినిమా పాటలు రచించి, చలన చిత్ర జగత్తులో తమ ప్రత్యేక స్థానాన్ని భద్రపరచు కున్నారు. 'ఏకవీర', 'అక్బర్ సలీమ్ అనార్కలీ' అనే రెండు చిత్రాలకు సంభాషణలు కూడా రచించారు. తెలుగువారే కాక శంకర్ జైకిషన్, సి. రామచంద్ర, ఓ.పి. నయ్యర్, రవీంద్రజైన్, ఉషాఖన్నా, బప్పీలహరి – వంటి ప్రముఖ హిందీ సంగీత దర్శకులు 50 మందికి పైగా కలిసి పనిచేశారు. ఘంటసాల గళం నుండి సినారె గీతాలధికంగా జాలు వారాయి. మూగజీవులు, శభాష్ పాపన్న, మొగుడా పెళ్ళామా, తూర్పు పడమర చిత్రాలలో కావ్య సంబంధమైన పాత్రలలో ఆయన కనిపించారు.

రామ కిష్టయ్య సంగనభట్ల...
9440595494

# స్వాతంత్ర్యోద్యమ గ్రాండ్ ఓల్డ్ లేడీ అరుణా అసఫ్ అలీ




జూలై 29...అరుణా అసఫ్ అలీ వర్ధంతి

స్వాతంత్ర్య ఉద్యమంకు సంబంధించి 'గ్రాండ్ ఓల్డ్ లేడీ' గా వన్నె కెక్కిన అరుణా అసఫ్ అలీ (జూలై 16, 1909 – జూలై 29, 1996) ప్రసిద్ధ భారత స్వాతంత్ర్యోద్యమ చరిత్ర మరవని గొప్ప నాయకురాలు. 1942లో గాంధీజీ జైలుకెళ్ళినపుడు క్విట్ ఇండియా ఉద్యమానికి నాయకత్వం వహించిన మహిళ. క్విట్ ఇండియా ఉద్యమ కాలంలో బొంబాయి లోని గవాలియా టాంకు మైదానంలో భారత జాతీయ పతాకాన్ని ఎగురవేసిన మహిళగా చిరస్మరణీయురాలు. ఢిల్లీ నగరానికి మెట్టమొదటి మేయర్. ఆమెకు మరణానంతరం భారతరత్న అవార్డు లభించింది.

అరుణా గంగూలీ, హర్యానాలోని కాల్కాలో ఒక బెంగాలీ బ్రహ్మ సమాజ కుటుంబంలో జన్మించింది. ఈమె విద్యాభ్యాసం లాహోరు, నైనీతాల్ లలో జరిగింది. చదువు పూర్తయిన తర్వాత ఉపాధ్యాయురాలిగా పనిచేసింది. దేశములోని అప్పటి పరిస్థితుల్లో అది ఒక మహిళకు గొప్ప ఘనతే. ఆమె కలకత్తాలోని గోఖలే స్మారక పాఠశాలలో బోధించింది. అరుణకు భారత జాతీయ కాంగ్రెస్ నాయకుడైన అసఫ్ అలీతో అలహాబాదులో పరిచయమేర్పడింది. ఆ పరిచయం పెళ్ళికి దారి తీసింది. అరుణ తల్లితండ్రులు మతాలు వేరు (తల్లి హిందూ, తండ్రి ముస్లిం), వయోభేదము (ఇద్దరికీ వయసులో 20 ఏళ్ళకి పైగా తేడా) ఎక్కువన్న భావనతో ఆ పెళ్ళిని వ్యతిరేకించినా 1928లో అరుణ, అసఫ్ అలీని వివాహమాడింది.

అరుణ తండ్రి ఉపేంద్రనాథ్ గంగూలీ తూర్పు బెంగాల్లోని బరిసాల్ జిల్లాకు చెందినవాడు. సంయుక్త రాష్ట్రాల్లో (యునైటెడ్ ప్రావిన్స్)లో స్థిరపడ్డాడు. ఆయన ఒక రెస్టారెంటు యజమాని, సాహసికుడు. ఆమె తల్లి అంబాలికా దేవి, అనేక హృద్యమైన బ్రహ్మసమాజ ప్రార్థనాగీతాలు రచించిన ప్రముఖ బ్రహ్మజ నాయకుడు త్రైలోక్యనాథ్ సన్యాల్ కూతురు. ఉపేంద్రనాథ్ గంగూలీ యొక్క చిన్న తమ్ముడు ధీరేంద్ర నాథ్ గంగూలీ తొలితరం భారతీయ సినిమా దర్శకుడు. మరో సోదరుడు నాగేంద్రనాథ్, ఒక మృత్తికా జీవశాస్త్రజ్ఞుడు, రవీంద్ర నాథ్ టాగూర్ ఏకైక కుమార్తె మీరా దేవిని పెళ్ళి చేసుకున్నాడు. కానీ, కొన్నాళ్ళ తర్వాత వాళ్ళు విడిపోయారు. అరుణ సోదరి, పూర్ణిమా బెనర్జీ భారత రాజ్యాంగ సభలో సభ్యురాలు.

వివాహము తర్వాత అరుణ భారత జాతీయ కాంగ్రెస్ లో క్రియాశీలక సభ్యురాలై ఉప్పు సత్యాగ్రహములో నిర్వహించిన బహిరంగ ప్రదర్శనలలో పాల్గొన్నది. ఆమెను దేశదిమ్మరి అనే అభియోగము మోపి అరెస్టు చేశారు. రాజకీయ ఖైదీలందరి విడుదలకు తోడ్పడిన గాంధీ – ఇర్వింగ్ ఒప్పందముతో 1931లో ఆమెను విడుదల చేయలేదు. అరుణతో పాటు ఖైదులో ఉన్న ఇతర మహిళా ఖైదీలు అరుణను విడుదల చేసే వరకు జైలును వదిలి వెళ్ళేది లేదని పట్టు బట్టారు. మహాత్మా గాంధీ కలుగ జేసుకోవటంతో కానీ వీరు తమ పట్టును సడలించలేదు. ఆ తరువాత ప్రజా ఆందోళన వలన ఆమెను విడుదల చేశారు.

1932లో తీహార్ జైళ్ళో రాజకీయ ఖైదీగా ఉండగా అరుణ జైల్లో రాజకీయ ఖైదీల పట్ల చూపుతున్న వివక్షకు వ్యతిరేకంగా నిరాహార దీక్ష నిర్వహించింది. ఆమె ప్రయత్నం ఫలితంగా తీహర్ జైల్లో రాజకీయ ఖైదీల పరిస్థితి మెరుగైంది. కానీ ఆమెను అంబాలా జైలుకు తరలించి ఒంటరి ఖైదులో ఉంచారు. జైలునుండి విడుదలైన తర్వాత ఆమె రాజకీయాలలో పాల్గొనలేదు.

ఆమె 1996, జూలై 29న 87వ ఏట తనువు చాలించింది.
1987లో ఇందిరా గాంధీ జాతీయ సమైక్యతా పురస్కారం, 1996లో భారతరత్న (మరణానంతరం) ఆమెను వరించాయి.

(ఆధ్యాత్మిక చింతన )

# సత్యం, ధర్మం నిత్యం మనకు అండ

సత్యం,ధర్మాలను మనం ఆచరిస్తే అవి మనలను కాపాడుతాయి. అందుకే ఈ రెంటినీ విడవకుండా జీవనం సాగించాలి. మహాభారతంలోని ఉద్యోగ పర్వంలో సత్యం, ధర్మం తెలిసి కూడా ఆచరణలో పెట్టలేని కౌరవులకు మళ్లీ ఒకసారి గుర్తు చేయడానికే కూర్చబడినట్టు పండితులు చెబుతారు. కృష్ణపరమాత్మ కౌరవ పాండవుల మధ్య సంధి చేయ కౌరవ సభకు వచ్చి యుద్ధం నివారింపబడాలని చెబుతూ పాండవులు అయిదుగురికి ఐదు ఊర్లు ఇచ్చినా సంతృప్తిపడ తారని కౌరవులకు నచ్చజెప్ప ప్రయత్నించాడు. అయినా కౌరవులు పరమాత్ముని వచనాలు పెడచెవిన బెట్టడమేగాక కృష్ణ భగవాణున్ని సామాన్యునిగా భావించి బంధించ ప్రయత్నించారు. అసత్యపరులు అహంకారులు తనను తెలుసుకోలేని అజ్ఞానులని భావించిన భగవానుడు తన విశ్వ రూపాన్ని ప్రదర్శించి తనెవరో తెలియజేసాడు. ప్రస్తుత కాలంలో విజ్ఞానపరంగా మనం ఎంతో అభివృద్ధిని సాధించాం. సాధిస్తున్నాం కూడా! కానీ సత్యం, న్యాయం, ధర్మం వంటి వాటిపై శ్రద్ధ చూపడం లేదనేది ముమ్మాటికి నిజం. సత్య ధర్మాలపై అశ్రద్ధ కారణంగానే మనం ప్రకృతి వైపరీత్యా లకు గురవుతున్నాం. ప్రాణాలను పణంగా పెట్టుకుంటున్నాం. ఇకనైనా మనం మేలుకొని సత్యంతో కూడిన ఆలోచనలు, ఆచర ణలు ఆచరించ ప్రయత్నిద్దాం. సత్యంలోనే భగవంతుడున్నాడని నమ్మడంతో పాటు ఆచరణలోకి తేవాలి.



# కవికి కులముండదు...

కవి కి కులముండదు
మతముండదు
ఎందుకంటే
తనది కవికులం తప్ప
ఏ కులమెరుగడుగనుక.
కవికి ఏ ప్రాంతముండదు
తారతమ్యం ఉండవు
దోపిడీకి గురవనంతవరకు.
కానీ
కవికి గొప్ప మనస్తత్వం
ఉంటుంది.
కల్మషం లేని నిష్కలమైన
పసిపాప నవ్వు మాదిరిగా
విరబూస్తూ వికసిస్తూ ఉంటుంది.
పావురం నింగిలో
స్వేచ్ఛగా విహరించినట్టుగా
మదిలో ఆలోచనల
అక్షర ప్రతిభింబమై స్వేచ్ఛ తో
చైతన్యం కు ఊపిరి పోస్తాయి.

దేవేందర్,
ఫ్రీలాన్స్ జర్నలిస్ట్
లింగంపల్లి, వేములవాడ
రూరల్,
రాజన్న సిరిసిల్ల జిల్లా

## కొల్చారం మండలంలో సుహాసిని రెడ్డి పర్యటన

**కొల్చారం జూలై 28 (నినాదం న్యూస్)**



మెదక్ జిల్లా మహిళా కాంగ్రెస్ పార్టీ నాయకురాలు చిలుముల సుహాసినీ రెడ్డి, కొల్చారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కిష్టాపూర్ పిఎసిఎస్ చైర్మన్ నాగుల గారి మల్లేశం గౌడ్ కొల్చారం మండలం కిష్టాపూర్ గ్రామంలో మరణించిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పిఎసిఎస్ డైరెక్టర్ ఎరుకల ముత్తయ్య గారి పార్థివ దేహాన్ని కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించి వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు. కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా మీ కుటుంబానికి అండగా ఉంటుందని వారు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు పెద్ద శ్రీశైలం యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి తోష్యా నవీన్ పిఎసిఎస్ డైరెక్టర్లు అక్కెం శ్రీనివాస్ పసల సత్యనారాయణ ఏంబరి శేఖర్ పసుల నారాయణ కాంగ్రెస్ పార్టీ నాయకులు కోళ్ల సత్యం పెద్దల కిషన్, వెల్మకన యాదగిరి, ఎంబరి మల్లేశం, మాజీ సర్పంచ్ గోదావరి, మాజీ పిఎసిఎస్ చైర్మన్ బిజెపి యూత్ కమిటీ అధ్యక్షులు ఎంచర్ల శేఖర్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలి

**- భగవాన్ ఫౌండేషన్ చైర్మన్ దూ దు చౌహాన్**



**మహేశ్వరం, జులై 28 (నినాదం న్యూస్)**

తెలంగాణ ప్రజలను సుఖసంతోషాలతో ఉంచాలని, అన్నిరంగాల్లో అభివృద్ధి చెందాలని మేరమ్మ అమ్మవారిని కోరుకున్నట్లు భగవాన్ ఫౌండేషన్ చైర్మన్ దూదు చౌహన్ అన్నారు. కల్వకుర్తి నియోజకవర్గం కడ్తాల్ మండలం గోవిందాయ పల్లి గ్రామంలో అత్యంత వైభవంగా మేరామా యాడి జాతర బోనాల పండుగ సందర్భంగా గోవిందాయ పల్లి ఆధ్వర్యంలో కుటుంబ సమేతంగా వెళ్లి అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అయా ఆలయల్లో పండితులు వేద మంత్రాలతో ఆశీర్వదించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. ప్రజలంతా సుఖ సంతోషంగా జీవించాలన్నారు. రాష్ట్రప్రజలను సంతోషంగా ఉండేలా చూడమని అమ్మవారిని వేడుకున్నానని వెల్లడించారు. బోనాలఉత్సవాల పురస్కరించుకుని భక్తులందరూ భక్తిశ్రద్ధలతో బోనం సమర్పించాలన్నారు. భక్తులందరికీ తీర్థప్రసాదాలను అందజేశారు. ఎలాంటి సమస్య తలెత్తకుండా ముందస్తు జాగ్రత్తలు అన్ని ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో స్థానికులు నాయకులు భక్తులు, పూజారి చాత్రు నాయక్, రాములు నాయక్, రూప్ సింగ్ నాయక్, రమేష్ నాయక్, మాన్యా నాయక్, సాయిలాల్ నాయక్, భాస్కర్ నాయక్, రామ, శ్రీను, చందర్, దేవా, భీంజి నాయకులు పాల్గొన్నారు.

## ప్రజలంతా సుఖంగా జీవించాలి

**- ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్**



**కుత్బుల్లాపూర్, జులై 28 (నినాదం న్యూస్)**

గ్రామదేవతల అనుగ్రహంతో ప్రజలంతా సుఖంగా జీవించాలని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ దేవత మూర్తులను కోరారు. 132- జీడిమెట్ల డివిజన్ కుత్బుల్లాపూర్ గ్రామంలోని మూడు గుళ్లలో నిర్వహిస్తున్న బోనాల వేడుకలకు ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై అమ్మ వారులకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అమ్మవారి దయతో ప్రజలంతా ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలతో జీవించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి డివిజన్ల అధ్యక్షులు పుప్పాల భాస్కర్, పోలే శ్రీకాంత్, గ్రామ పెద్దలు బల్వంత్ రెడ్డి, నరసింహారెడ్డి, పెద్ది మల్లేశం, జంగారెడ్డి, భూపాల్ రెడ్డి, నాయకులు మాక్సూద్ భాయ్, నార్లకంటి శ్యామ్, కుంటా వేణు, నల్ల వేణు గౌడ్, నల్ల ప్రసాద్ గౌడ్, రాఘవరెడ్డి, మురళి గౌడ్, సిద్దిక్, ఇబ్రహీం, సాజిత్, రాజు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## బోనాల వేడుకల్లో సొంటి రెడ్డి పున్నారెడ్డి



**కుత్బుల్లాపూర్, జూలై 28 (నినాదం న్యూస్)**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని వివిధ కాలనీలలో వెలసిన అమ్మవారి దేవతామర్తుల ఆషాడమాసాల బోనాల వేడుకలకు కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు టీపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు సొంటి రెడ్డి పున్నారెడ్డి హాజరై దేవతామూర్తులను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆషాడ మాసంలో అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించుకునే బోనాల పండుగ వేడుకల సందర్భంగా హిందూ మహిళలు బోనాలను నెత్తిన ఎత్తుకొని ఆలయాలకు చేరుకొని అమ్మవారికి మొక్కులు చెల్లించుకుంటారన్నారు. తమ కుటుంబాలు పిల్లా పాపలు సుఖంగా ఉండాలని పర్యావరణాన్ని పరిరక్షించి, పుష్కలంగా వర్షాలు కురిసి అత్యధిక పంటలు పండేలా అమ్మవార్లను కోరుకోవడం ఈ వేడుకల ప్రత్యేకత అని ఆయన వివరించారు. తెలం గాణ రాష్ట్ర ప్రజలందరూ ఆయురారోగ్య అష్టైశ్వర్యాలతో ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్ర మంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు లాల్ మహమ్మద్, దండే రాజు, శ్రీనివాస్ గౌడ్, అన్వర్, అంజద్, యూసఫ్, ఆసిఫ్, బావార్చి ఆసిఫ్, హర్భజన్ సింగ్, మరలింగ, పవన్, శరభారెడ్డి పాషా, తదితరులు పాల్గొన్నారు.

## చేవెళ్ల పట్టణ కేంద్రంలో బోనాల సంబరాలు

**చెవెళ్ళ జులై 28 (నినాదం న్యూస్ ):** ఆషాడ మాసం చివరి రోజున ఆదివారం గ్రామ గ్రామాన బోనాల పండుగ సంబరాలు ఘనంగా చేసుకున్నారు. అమ్మవారికి బోనాలతో, ఆడపడుచుల సందడి చేస్తూ, డప్పు చప్పులతో నృత్యాలు చేసుకుంటూ,పూనకాలతో బోనాల మెత్తి ఆటలు ఆడుకుంటూ పోతురాజుల కోలాటాలతో సందడి చేశారు. పోతురాజుల విన్యాసాలు , శివసత్తుల పూనకాలు డప్పుల మూతలతో గల్లి గల్లి దద్దరిల్లేలా, కన్నుల పండుగగా బోనాలను ఎత్తుకుని ముత్యాలు చేసుకుంటూ అమ్మవారికి బోనం సమర్పించుకున్నారు. ఈ సందర్భంగా గ్రామదేవతల చల్లని చూపు గ్రామ ప్రజలు అందరి పైన ఉండాలని, ప్రతి ఒక్కరు ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో మెలగాలని, అమ్మవారిని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో గ్రామంలోని పెద్దలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.





# సంస్కృతికి ప్రతీక బోనాలు

**పట్టు వస్త్రాలు సమర్పించిన మంత్రి కోమటి రెడ్డి వెంకటరెడ్డి**



**మహేశ్వరం, జులై 28( నినాదం న్యూస్)**

తెలంగాణ సంస్కృతికి ప్రతీక బోనాలు అని మంత్రి కోమటి రెడ్డి వెంకటరెడ్డి అన్నారు. చిహ్నంగా నిలిచిన బోనాల సంబురాలను చార్మినార్ వద్ద భాగ్యలక్ష్మి అమ్మవారికి పట్టి వస్త్రాలు సమర్పించేందుకు విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా భవనల శాఖ సినిమా టోపీ గ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి స్వాగత పలుకుతూ టిపిసిసి ప్రధాన కార్యదర్శి మేయర్ చిగురింత పారిజాత నర్సింహారెడ్డితో కలిసి అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. అమ్మవారి ఆలయం వద్ద ప్రత్యేక పూజలో నిర్వహించారు. ఆదివారం ఆషాఢ మాసం బోనాల ఉత్సవాలకు ముఖ్య అతిథిగా విచ్చేశారు. మహిళలు సంప్రదాయ దుస్తుల తో బోనాలను ఎత్తుకొని అమ్మవారికి సమర్పించే వేషధారణలు అందరిని అలరించాయి. పోతురాజు వేషధారణతో చేసిన నృత్యాలు ఆకట్టుకున్నాయి. యువనేతకు నాయకులు మర్యాద పూర్వక కలిసి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. రాష్ట్రంలో నిర్వహించే ముఖ్యమైన పండుగలలో బోనాల పండుగా ఎంతో విశిష్టత పొందినదని అన్నారు. భక్తులందరూ భక్తిశ్రద్ధలతో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించాలన్నారు. ప్రతి ఒక్కరు వర్షాకాలంలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. నిజాయితీగా ఉంటే అమ్మవారి ఆశీస్సులతో దినదిన అభివృద్ధి భారత ప్రధాని మోదితోనే సాధ్యం అవుతుందని, తెలంగాణ రాష్ట్రం ఆదర్శంగా నిలవాలన్నారు. నియోజకవర్గంలో స్థానికులు సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని ప్రజలకు కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు స్థానిక నాయకులు కార్యకర్తలు సభ్యులు యువకులు పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

**ఎంసిఆర్ కాలనీ పరిధిలో**



రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం బాలాపూర్ మండలం ఎంసిఆర్ కాలనీ పరిధిలోని బంజారా అసోసియేషన్ బడంగ్ పేట్ సీనియర్ నాయకుల ఆధ్వర్యంలో కాలనీ పరిధిలోని అంగరంగ వైభవంగా బోనాల ఉత్సవాల వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో పోతరాజు వేషం వేసి తమ నృత్య ప్రదర్శనలతో జనాలని ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా సీనియర్ నాయకులు జయరాం నాయక్ మాట్లాడుతూ భక్తులందరూ భక్తిశ్రద్ధలతో అమ్మవారికి పూజించాలన్నారు. దినదిన అభివృద్ధి చెందాలంటే అమ్మవారి ఆశీర్వాదం ఉండాలని భక్తులకు సూచించారు. తెలంగాణ రాష్ట్ర



సంస్కృతిక సాంప్రదాయంగా మహిళలు ప్రత్యేక నృత్యాలు చేస్తూ రాబోయే తరాలకు గుర్తింపు ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు నర్సింగ్ నాయక్, రాములు నాయక్, హరీ నాయక్, చందు నాయక్, సికిందర్ నాయక్, నరేష్ నాయక్, రమేష్ నాయక్, దేవేందర్ నాయక్ స్థానిక నాయకులు పెద్దలు అభిమానులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

**కెసి తండా గ్రామం పరిధిలో** మేరా మా యాడి అమ్మవారి ఆలయం వద్ద ఆదివారం అమ్మవారి బోనాల జాతర ఉత్సవాలు ఘనంగా జరుపుకోవాలని పార్టీ మహేశ్వరం నియోజకవర్గం ఎస్ టి సెల్ అధ్యక్షులు ఎం రవి నాయక్ అన్నారు. మూడవత్ కుటుంబ సభ్యులు ఆధ్వర్యంలో గ్రామం ఆవరణలో అమ్మవారి ఆలయం వద్ద బోనాల జాతర ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. బోనాలతో విచ్చేసి మొక్కులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఆలయం వద్ద భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా సకల సౌకర్యాలు కల్పించాలని సూచించారు. ప్రత్యేక రాష్ట్ర ఆవిర్భావం అనంతరం బోనాల జాతర ఉత్సవాలను ప్రభుత్వం అధికారికంగా ప్రకటించి రాష్ట్ర పండుగ నిర్వహించడం శుభ పరిణామమని అన్నారు. ఆలయం వద్ద బోనాల జాతర వేడుకలను నిర్వహించడం ఆనవాయితీగా వస్తుందని చెప్పారు. అమ్మవారి ఆలయానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని శాఖల అధికారులు ముందస్తు చర్యలు తీసుకుని సౌకర్యం కల్పించాలని సూచించారు. ప్రతి ఏడాది భారీ సంఖ్యలో మహిళలు భక్తులు ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు పార్టీ శ్రేణులు మహిళలు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్‌ను కలిసిన చేవెళ్ల నాయకులు



**చేవెళ్ల జులై 28 (నినాదం న్యూస్):**

తెలంగాణ రాష్ట్ర ముదిరారుల కార్పొరేషన్ చైర్మన్ బోర్ర జ్ఞానేశ్వర్ ముదిరాజ్ చేవెళ్ల ముది రాజుల సంఘం నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఆదివారం చేవెళ్ల మండలం ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు నరసింహులు యువజన అధ్యక్షుడు తెలుగు శ్రీనివాస్ ఆధ్వర్యం లో ముదిరాజుల కార్పొరేషన్ చైర్మన్ బొర్రా జ్ఞానేశ్వర్ ను, ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిశారు. అనంతరం పూల బొకేను అందజేసి శాలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ చేవెళ్ల ప్రాంతం ముదిరాజ్‌లు రాజకీయ ంగా ఆర్థికంగా ఎదగడానికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల మండల నాయకులు సునిగంటి శ్రీకాంత్, బట్టిగారి గణేష్, కావలి శ్రీనివాస్, చామంతి శివరాజ్, కృష్ణమోహన్, గోపాల్, చామంతి కృష్ణ, వెంకటేష్, బాలయ్య, చామంతి యాదయ్య, ముదిరాజ్ నాయకులు ముదిరాజ్ సభ్యులు పాల్గొన్నారు.

## బోనాల ఉత్సవాలు ఘనంగా జరుపుకోవాలి

**రూప్ సింగ్ నాయక్**

**మహేశ్వరం, జులై 28 (నినాదం న్యూస్)**



ఎంతో ఘన చరిత్ర కలిగిన ఈ కడ్తాల్ మండలం గోవిందాయ పల్లి తండా పరిధిలోని మేరా మా యాడి అమ్మవారి ఆలయం వద్ద ఆదివారం అమ్మవారి బోనాల జాతర ఉత్సవాలు ఘనం గా జరుపుకోవాలని పార్టీ నియోజకవర్గం సీనియర్ నాయకులు రూప్ సింగ్ నాయక్ అన్నారు. కుటుంబ సభ్యులు ఆధ్వర్యంలో గ్రామం ఆవరణలో అమ్మవారి ఆలయం వద్ద బోనాల జాతర ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. బోనాలతో విచ్చేసి మొక్కులు తీర్చు కున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలయం వద్ద భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా సకల సౌకర్యాలు కల్పించాలని సూచించారు. ప్రత్యేక రాష్ట్ర ఆవిర్భావం అనంతరం బోనాల జాతర ఉత్సవాలను ప్రభుత్వం అధికారికంగా ప్రకటించి రాష్ట్ర పండుగ నిర్వహించడం శుభ పరిణామమని అన్నారు. ఆలయం వద్ద బోనాల జాతర వేడుకలను నిర్వహించడం ఆనవాయితీగా వస్తుందని చెప్పారు. అమ్మవారి ఆలయానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని శాఖల అధికారులు ముందస్తు చర్యలు తీసుకుని సౌకర్యం కల్పించాలని సూచించారు. ప్రతి ఏడాది భారీ సంఖ్యలో మహిళలు భక్తులు ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు పార్టీ శ్రేణులు మహిళలు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామగ్రామన బోనాల పండుగ

**చేవెళ్ల జులై 28( నినాదం న్యూస్):**



ఆషాడ మాసం చివరి రోజున గ్రామ గ్రామాన బోనాల పండుగ వైభోవంగా సాగింది. చేవెళ్ల మండలం పామేన గ్రామంలో బోనాల పండుగను పురస్కరించుకుని గ్రామ ప్రజలు భక్తిశ్రద్ధల తో బోనాల పండుగ నిర్వహించారు. అనంతరం అమ్మవారికి భక్తులు బోనాలు సమర్పించి, గ్రామ దేవతలకు బ్రతికి పూజలు నిర్వహించారు. అనంతరం డప్పు చప్పుళ్లు, ఆడపడుచుల సందడి, పోతురాజుల విన్యాసాలు, శివసత్తుల పూనకాలతో బోనాలు పండుగ సందడి చేసారు. అనంతరం, స్వర్గీయ దావల్ గారి మాణిక్య రెడ్డి జ్ఞాపకార్థంగా ఆయన కుమారుడు మాజీ సర్పంచ్ దావల్ గారి గోపాల్ రెడ్డి, డప్పులు పంపిణి చేసారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సత్యనారాయణ, కాంగ్రెస్ పార్టీ మండలం కార్యదర్శి ఎర్ర గోపాల్, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు రాజేందర్ రెడ్డి, మాజీ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కావాలి బాబు, కవాలి వెంకటేష్, ఉప సర్పంచ్ విజయ్ కుమార్, యూత్ కాంగ్రెస్ మండలం ప్రధాన కార్యదర్శి దావల్ గారి కరుణాకర్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ నాయకులు వినయ్ కూమర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మహిపాల్ రెడ్డి, తిరుమల్య శివయ్య కావాలి వెంకటయ్యా తదితరులు పాల్గొన్నారు.

# బోనాల మహోత్సవాలలో ప్రముఖులు

**- అమ్మవారికి మాజీ ఎమ్మెల్యే శ్రీశైలం గౌడ్ పూజలు**



**కుత్బుల్లాపూర్, జిల్లా 28 (నినాదం న్యూస్)**

ఆషాఢ మాసం బోనాల ఉత్సవాల సందర్భంగా మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని పలు అమ్మవారి ఆలయాలను సందర్శించి, అమ్మ వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అందులో భాగంగా వివేకానంద నగర్, వల్లభాయ్ పటేల్ నగర్, మార్కండేయ నగర్, చిత్తారమ్మ ఆలయం, గాజులరామారం, గాంధీ నగర్, భగత్ సింగ్ నగర్, గణేష్ నగర్, షాపూర్ ప్రెస్ క్లబ్, రంగారెడ్డి నగర్ తదితర కాలనీల్లో నిర్వహించిన బోనాల మహోత్సవాల్లో ముఖ్య అతిథిగా పాల్గొని, అమ్మ వారిని దర్శించుకున్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ప్రజలందరిపై అమ్మవారి చల్లని చూపు ఉండాలని మాజీ ఎమ్మెల్యే ఆకాంక్షించారు.

**ఆలయాలు సందర్శించిన కొలను హనుమంత రెడ్డి**

తెలంగాణ ఆషాడ బోనాల పండుగ సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ దుండిగల్ మున్సిపాలిటీ పలు ఆలయాలలో నిర్వహించిన బోనాల వేడుకలకు కుత్బుల్లాపూర్ నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలను హనుమంత రెడ్డి దేవతా మూర్తులను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలందరు ఆయురారోగ్యాలతో ఉండాలని దేవతామూర్తులను కోరినట్లు





కొలను హనుమంత రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**ప్రత్యేక పూజలు నిర్వహించిన కొలను గోపాల్ రెడ్డి**

**కుత్బుల్లాపూర్, జూలై 28 (నినాదం న్యూస్)**

బోనాలు మహోత్సవం సందర్భంగా నిజాంపేట్‌లోని పలు అమ్మవారి ఆలయాల్లో నిర్వహించిన బోనాల వేడుకలకు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కోలన్ గోపాల్ రెడ్డి హాజరై అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ వేడుకలో గ్రామ పెద్దలు సాయిలు యాదవ్,కార్పొరేటర్ సురేష్ రెడ్డి,కో ఆప్షన్ సభ్యులు తలారి వీరేష్ ముదిరాజ్, సీనియర్ నాయకులు ఆవుల జగన్ యాదవ్,వెంగయ్య చౌదరీ, రాజమోహన్ రెడ్డి,నాగరాజ్ యాదవ్, తలారి సాయి ముదిరాజ్,తులసి అశోక్,నిజాంపేట్ గ్రామ వివిధ సామాజిక వర్గ సభ్యులు, సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.





## బోనాల ఉత్సవాలు ప్రారంభించిన కార్పొరేటర్ రావుల



**కుత్బుల్లాపూర్, జూలై 28 (నినాదం న్యూస్)**

ఆషాడ మాస బోనాల ఉత్సవాలు హిందువులకు అత్యంత పవిత్రమైనవని ఈ వేడుకలను ఎంతో భక్తిశ్రద్ధలతో అమ్మవారి ఆలయాలను అలంకరించి మహిళలు నెత్తిన బోనం ఎత్తుకొని దేవతామూర్తులకు మొక్కులు చెల్లించుకుంటారు. ఈ ఉత్సవాల సందర్భంగా పోతరాజుల విన్యాసాలు, శివసత్తుల లయబద్ధమైన ఆటలతో అడుగడుగున అమ్మవారి ఆలయాల్లో కన్నుల పండుగగా ఆషాడమాస బోనాలు నిర్వహించడం ఆనవాయితీ అని బిజెపి నాయకులు గాజులరామారం డివిజన్ కార్పొరేటర్ రావుల శేషగిరి తెలిపారు. ఆషాడ మాసం చివరి ఆదివారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం చింతల్ డివిజన్ న్యూ లాల్ బహదూర్ నగర్ శ్రీ పోచమ్మ, శ్రీ ఎల్లమ్మ తల్లి ఆలయంలో నిర్వహించిన బోనాలు ఉత్సవాలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి వేడుకలను ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎంతో భక్తి శ్రద్ధలతో నిర్వహించుకునే బోనాల వేడుకలను సోదర భావంతో శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమం లో న్యూ లాల్ బహదూర్ నగర్ అసోసియేషన్ సభ్యులు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ఆషాడమాస బోనాల వేడుకల్లో విజయ్ రామ్ రెడ్డి





**కుత్బుల్లాపూర్, జూలై 28 (నినాదం న్యూస్)**

హిందూ మహిళలు అత్యంత పవిత్రంగా నిర్వహించుకునే ఆషాడ మాస బోనాల వేడుకలు వాడవాడలో వెలసిన అమ్మవార్ల ఆలయాలలో ఎంతో భక్తిశ్రద్ధలతో కన్నుల పండుగగా నిర్వహించారు. ఆషాడ మాసంలో నిర్వహించే బోనాల సందర్భంగా గాజులరామారం 125 డివిజన్‌లోని వివిధ బస్తీలలో నిర్వహించిన బోనాల వేడుకలకు డివిజన్ బిఆర్ఎస్ అధ్యక్షులు విజయరామరెడ్డి పాల్గొని అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ వేడుకలలో విజయరామరెడ్డి తో పాటు బిఆర్ఎస్ సీనియర్ నాయకులు తిరుపతి రెడ్డి, కమలాకర్ హాజరై అమ్మవారికి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేవతామూర్తుల కరుణాకటాక్షాలతో ప్రజలందరూ సుఖ సంతోషాలు ఆయురారోగ్యాలతో జీవిస్తూ ఉండేలా చూడాలని కోరుకున్నట్లు పేర్కొన్నారు. నాయకులు బస్తీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## చందానగర్‌లో బోనాల ఉత్సవాలు

**శేరిలింగంపల్లి, జూలై 28 (నినాదం న్యూస్) :**



తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు అద్దం పట్టేలా బోనాల పండుగ ఉత్సవాలు వాడవాడల అంగరంగ వైభవంగా,ఎంతో భక్తిశ్రద్ధలతో స్థానిక ప్రజలు బోనాల ఉత్సవాలు జరుపుకున్నారు. ఆషాడం మాసం బోనాలు ఉత్సవాలను పురస్కరించుకొని చందా నగర్ దివిజన్ పరిధిలోని ఎల్లమ్మ దేవాలయంలో స్థానిక ప్రజలు బోనాల జాతర ఉత్సవాల్లో భాగంగా భక్తిశ్రద్ధలతో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉత్సవాల్లో భాగంగా డప్పు దరువులు, పోతురాజుల విన్యాసాలు, కళాకారుల ఆటపాటలు ఆకట్టుకున్నాయి.

## రెస్టారెంట్లు తనిఖీ చేసిన ఫుడ్ సేఫ్టీ అధికారి కిరణ్ కుమార్

**ఖమ్మం జిల్లా ప్రతినిధి జూలై 28(నినాదం న్యూస్)**



ఖమ్మం జిల్లా సత్తుపల్లి పట్టణంలో జిల్లా ఫుడ్ సేఫ్టీ అధికారి కిరణ్ కుమార్ పలు రెస్టారెంట్లు, ఎస్టీ బాలుర హాస్టల్‌లో శనివారం ఆహార తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన సత్తుపల్లి ఎస్టీ బాలుర హాస్టల్, శ్రీ మారుతి రెస్టారెంట్, బొమ్మరిల్లు రెస్టారెంట్, లఫ్లీ రెస్టారెంట్లలో తనిఖీలు చేశారు. ప్రమాదకర కెమికల్స్ వాడరాదని, కిచెన్ లోపల, పరిసరాలు పరిశుభ్రతను పాటించాలని నిర్వహకులకు సూచించారు. ఆహార పదార్థాలను పరిశీలించి, అనుమానిత ఆహార పదార్థాల నమూనాలు సేకరించి, ల్యాబ్‌కు పంపుతున్న ట్లు, ల్యాబరేటరీ పరీక్షల ఫలితాలను బట్టి తగుచర్యలు చేపట్టనున్నట్లు ఫుడ్ సేఫ్టీ అధికారి తెలిపారు. జిల్లా పౌరసంబంధాల అధికారి, ఖమ్మం కార్యాలయంచే జారిచేయనైనది.

## విద్యార్థినులు రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక

**- సత్తుపల్లి జిల్లా పరిషత్ బాలికోన్నత విద్యార్థులు**

**సత్తుపల్లి, జూలై 28 (నినాదం న్యూస్)**



ఖమ్మం పట్టణం నందు సర్దార్ పటేల్ స్టేడియంలో జరిగిన అసోసియేషన్ అథ్లెటిక్స్ మీట్ అండర్ 14 విభాగంలో తిరుపతమ్మ (ఎనిమిదవ తరగతి) విద్యార్థిని 400 మీటర్ల పరుగు పందెంలో 1ని.26 సెకెండ్లలో గమ్యాన్ని ఛేదించి ప్రథమ స్థానంలో నిలిచింది. అండర్17 విభాగంలో ఉమాశ్రీ (పదవ తరగతి) విద్యార్థిని జావెలిన్ త్రోలో 13.33 మీటర్ల దూరం విసిరి తృతీయ స్థానాన్ని సాధించింది. వీరిద్దరూ ఆగష్టు 7వ తేదీ నుండి హైదరాబాద్ సరూర్ నగర్‌లో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొనటానికి అర్హత సాధించారు. గెలుపొందిన విద్యార్థులకు తర్ఫీదు ఇచ్చిన పి.డి చీకటి.శ్రీదేవి ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగేశ్వర్ రావు, పాఠశాల ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల అభినందనలు తెలియజేశారు.

## సంప్రదాయంగా గంగమ్మ బోనాల పండగ




**ఖమ్మం జిల్లా ప్రతినిధి జూలై 28(నినాదం న్యూస్)**



ఖమ్మం 3 టౌన్ ప్రాంతంలో యాదవులు తొట్టి వెంకన్న, కన్నయ్య యాదవ బంధువులు అందరు కలిసి సంప్రదాయంగా గంగమ్మ బోనాల వేడుకలు నిర్వహించారు. ప్రతి సంవత్సరం గంగమ్మ బోనాల పండగ నిర్వహించటం జరుగుతుంది. దానిలో భాగంగా ఈ సంవత్సరం కూడా ఏర్పాటు చేసిన బోనాల పండగలో పాల్గొని గంగమ్మ గంపకు కొబ్బరికాయలు కొట్టి జాతరను ప్రారంభించిన కూరాకుల నాగభూషణం, పగడాల నాగరాజు, వీర్ల వరప్రసాద్ అనంతరం వారు మాట్లాడుతూ ఈ ప్రాంతంలో వున్న యాదవ కుటుంబాలు అందరు వంశ పారపర్యంగా చేస్తున్న ఈ బోనాల పండగ అందరి కుటుంబాలలో అష్ట ఐశ్వర్యలు తులతూగాలని ప్రజలంతా ఆయురారోగ్యాలతో సంతోషంగా ఉండాలని పాడిపంటలు పుష్కలంగా పండాలని అందరు బాగుండాలి అని ఆగంగమ్మను మొక్కుతు చేసుకునే పండగ అని ఇలాంటి తెలంగాణ సాంప్రదాయ పండగలను మన భావితరాల కు అందించాలని కొనియాడారు. బోనాల పండగ ఈకార్యక్ర మంలో యాదవ సంఘ నాయకులు ముదుముంతల గంగరాజు, కోడి లింగయ్య, శరబందీ, బారి మలుసురు,సారిక రాము,అంగిరేకుల సత్య నారాయణ, స్థానిక బిఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు యర్రా అప్పారావు, సీనియర్ నాయకులు పత్తిపాక రమేష్ సందర్భంగా యాదవ బంధుమిత్రులు స్థానికులు పాల్గొన్నారు.

## భక్తి శ్రద్ధలతో పీర్ల పండుగ

**ఇల్లందు,జూలై28(నినాదం న్యూస్):**



మండల పరిధిలోని సత్య నారాయణపురం అడవుల్లో కొలువైన హజరత్ నాగుల్ మీరా మౌలా చాహన్ దర్గాలో భక్తి శ్రద్ధలతో కుల మతాలకు అతీతంగా చివరి రోజు పీర్ల పండుగను ఘనంగా జరుపుకున్నారు. ఆదివారం రాత్రి మొహరం వేడుకలో భాగంగా కమిటీ ఆధ్వర్యంలో చివరి రోజు ఏర్పాట్లను అంగరంగ వైభవంగా నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..మొహరం నెలను షహీద్(అమరవీరుల) నెలగా వర్ణిస్తూ,పండుగలా కాకుండా వర్ధంతిలా జరుపుకుంటామన్నారు.షియా ఇస్లాంలో ఈ ముహర్రం నెల,"ఆషూరా",కర్బలా యుద్ధంలో మరణించిన వారి జ్ఞాపకార్థం,శోక దినాలుగా గడుపుతామన్నారు.ఈ నెలరోజులు ఉపవాస దీక్ష పాటిస్తూ నియమ నిబంధనలతో నిష్ఠగా ఉండి వారిని పూజిస్తామని షియాలు మాతమ్ (శోక ప్రకటన) జరుపుతారన్నారు.తెలంగాణలో పలుచోట్ల ఈ మొహరం పండుగను పీర్ల పండుగ అనే పేరుతో జరుపుకుంటారని గుర్తు చేశారు.భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మా దారి.. రహదారి





- రోడ్లపై అడ్డదిడ్డంగా పశువులు
- ప్రధాన సెంటర్ల వద్దే సేద
- పరేషాన్ లో ప్రయాణికులు
- మూగజీవాలకు రక్షణ కరువు
- నెల రోజుల వ్యవదిలోనే 5 కేసులు నమోదు
- మున్సిపల్ అధికారులు నియంత్రించేనా..?

**ఇల్లందు,జూలై28(నినాదం న్యూస్):**
రోడ్లపై ఎక్కడ చూసినా పశువులే కనిపిస్తున్నాయి. పగలు రాత్రి అని తేడా లేకుండా ప్రధాన రహదారులపై సైతం మూగజీవాలు అడ్డదిడ్డంగా నిలబడి పడుకొని వాహన రాకపోకలకు తీవ్ర అంతరాయం కలిగిస్తున్నాయి. ముఖ్యకూడళ్ల తోపాటు పార్కింగ్ ప్రాంతాలలో ఇవే ఎక్కువగా ఉండటంతో వాహనదారులకు స్థలం కొరత ఎదురవుతోంది. పైగా వీటి వల్ల తరుచూ అనేక మంది ప్రమాదాలకు గురవుతున్నారు. తోపుడు బండ్ల చిరు వ్యాపారులు పశువుల తాకిడితో స్వేచ్ఛగా విక్రయాలు జరుపుకోలేని దుస్థితి ఏర్పడింది.దీంతో ప్రజలకు తీవ్ర ఇబ్బందులు తలెత్తుతున్నాయి. పట్టణంలోని రైల్వే గేటు మొదలుకొని గోవింద్ సెంటర్,కొత్త బస్టాండ్,బుగ్గవాగు,బ్రిడ్జి,పాత బస్టాండ్,జగదాంబ సెంటర్,గవర్నమెంట్ హాస్పిటల్,జేకే కాలనీ,కరెంట్ ఆఫీస్ వరకు..అదేవిధంగా వ్యాపార కేంద్రంగా ఉన్న ఆమ్ బజార్ లో ఎక్కడ పడితే అక్కడ మూగ మూగజీవాలు రోడ్లపై తిరుగుతున్నాయి.వీటిల్లో కొన్ని వాహనాల శబ్దానికి బిత్తరపోయి మిగత వాహనాలపై పడుతూ ప్రమాదాలకు కారణమవుతున్నాయి. ఇవి ఎవరివన్నది ఎవరికీ తెలియదు. వీటి యజమానులు కూడా కనిపించరు కనిపించిన పట్టించుకోరు. ఇలానే అధికారులు స్పందించకుండా నియంత్రత మీద అలసత్వం వహిస్తే ప్రమాదాలు జరిగే అవకాశాలు లేకపోలేదు.

**మూగజీవాలకు రక్షణ కరువు..**
ఉదయం..మధ్యాహ్నం..సాయంత్రం..అర్ధరాత్రి అని తేడా లేకుండా పట్టణంలో మూగజీవాలకు రక్షణ కరువైందని చెప్పుకోవచ్చు. ఎక్కువగా ఆవులు,ఎద్దులు రోడ్లపై పడుకొని సేద తీర్చుకుంటూ మనం చూస్తా ఉంటాం. అయితే ఆహారం లేకపోవడం,సీజన్ మారే కొద్ది పట్టించుకునే నాథుడు లేక కొన్ని పశువులు అనారోగ్య కారణంగా ప్రాణాలు సైతం కోల్పోతున్నాయి. కాగా ఇదే అనువుగా భావిస్తూ కొందరు గుర్తు తెలియని వ్యక్తులు మూగ జీవాలను ముఖ్యంగా ఆవులను,ఎద్దులను గుర్తుచప్పుడు కాకుండా వివిధ ప్రాంతాలకు అక్రమంగా రవాణా చేసి విక్రయించి యదేచ్ఛగా వ్యాపారాన్ని మూడు పువ్వులు ఆరు కాయలుగా డబ్బులు సంపాదించుకుంటున్నారని పలువురు పేర్కొంటున్నారు.గతంలో బక్రీద్ పండుగ సందర్భంగా ఓ వార్డులో ఇలాంటి ఘటన జరగడంతో చర్చనీయాంశంగా మారింది. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు స్పందించి హిందువులు పూజించే గోవులను,ఇతర పశువులకు రక్షణ కల్పించి రోడ్లపై తిరగకుండా వాహనదారులకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

**బందెల దొడ్డిని నిర్వహించాలి..**
గతంలో రోడ్లపై విచ్చలవిడిగా తిరిగి పశువులను మున్సిపల్ అధికారులు ప్రత్యేక సిబ్బందిని ఏర్పాటు చేసి వాటిని పట్టుకొని మున్సిపల్ పరిధిలోని బందెల దొడ్డికి తరలించేవారు.ఇలా పట్టుబడిన పశువులను మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో వాటి ఆలన పాలన చూసి నెల రోజుల అనంతరం నోటీసులు జారీ చేసి సంబంధిత యజమానులు ఎవరు రాకపోతే వాటిని పశువుల సాదే వారికి వేలంపాట ద్వారా విక్రయించడం లేదా గోశాలకు తరలించడం జరిగేది.దీన్ని మరల కొనసాగించి రోడ్లపై విచ్చలవిడిగా తిరిగే పశువులను కట్టడి చేయాల్సిన అవసరం మున్సిపల్ శాఖకు ఉంది.

**నెల వ్యవధిలోనే 5 కేసులు నమోదు**
ఇల్లందు సీఐగా బాధ్యతలు స్వీకరించిన బత్తుల సత్యనారాయణ కేవలం నెల వ్యవధిలోనే 5 కేసులు నమోదు చేశారు.కాగా ఆదివారం ఉదయం సుమారు 4 గంటల సమయంలో సిబ్బందితో కలిసి ఆవులను అక్రమంగా తరలిస్తున్న వాహనాన్ని ఇల్లందు ప్రభుత్వ డిగ్రీ కళాశాల వద్ద పట్టుకున్నారు. టేకులపల్లి నుండి హైదరాబాదుకు 30 ఆవులను అక్రమంగా తరలిస్తూ పట్టుబడిన అయిదుగురు వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు. ఇప్పటివరకు దాదాపు 51 గోవులను సంరక్షించి కేసులు నమోదు చేసి పాల్వంచలోని అన్నపూర్ణ గోశాలకు పంపించినట్లు పేర్కొన్నారు. బాధ్యతలు తీసుకొని కొద్ది రోజుల వ్యధిలోనే శాంతి భద్రతలు,అక్రమ రవాణాపై దృష్టి సారిస్తున్న సీఐపై పలువురు ప్రశంసల జల్లు కురిపిస్తున్నారు.

## కార్మికవర్గ హక్కుల పరిరక్షణకు బడ్జెట్‌లో కేటాంపులు చేయరా ?

**- జిల్లా ప్రధాన కార్యదర్శి నరాటి ప్రసాద్**

**ఆళ్లపల్లి జూలై 28 నినాదం న్యూస్**




కార్మిక వర్గ హక్కుల పరిరక్షణ కోసం సంఘటిత అసంఘటిత కార్మిక లోకం పోరాటాలకు సిద్ధం కావాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి నరాటి ప్రసాద్ పిలుపునిచ్చారు. శనివారం మండల కేంద్రంలోని ఏఐటీయూసీ 1వ మహాసభ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి నరాటి ప్రసాద్ మాట్లాడుతూ కొట్లాడి సాధించిన 44 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోల్డ్ గా మార్చాలని కుట్రను కేంద్రంలోని మోడీ ప్రభుత్వం చేస్తుంది అని, ప్రభుత్వ రంగ సంస్థలను తెగనమ్మి ఆదానీ అంబానీలకు అప్పజెప్పేందుకు తీవ్ర కృషి చేస్తుందని విమర్శించారు.కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశ పెట్టిన బడ్జెట్‌లో కార్మికులుకు నిదులు కేటాంపులు జరుపలేదు అని, సంఘటిత,రంగంలో రాష్టంలో 2 కోట్ల మంది కార్మికులుకు ఎలాంటి ప్రయోజనము లేకుండా చేసారు అని కనీస వేతనం అందటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అసంఘటిత రంగాల్లో పనిచేస్తున్న శ్రామిక జీవులకు ఏఐటీయూసీ దిక్కూచి వంటిదని, కార్మికులకు ఏ కష్టం వచ్చినా బాసటగా నిలిచే సంఘం ఏఐటీయూసీ అని, కార్మికులు, ఉద్యోగుల హక్కులు, సౌకర్యాలకు స్వాతంత్రానికి పూర్వం నుంచే పోరాడుతోందని, 8 గంటల పనివిధానం, సంక్షేమ చట్టాలను సాధించి పెటింది ఏఐటీయూసీ నేనని అన్నారు. ఎన్నో పోరాటాలు, ప్రాణత్యాగాలతో సాధించుకున్న చట్టాలని ప్రస్తుత మోడీ ప్రభుత్వం నిర్వీర్యం చేసే కుంట్రలకు పాల్పడుతోందని ఆరోపించారు. ఈ పరిస్థితిలో ఏఐటీయూసీ నాయకత్వంలో పాలకుల ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పోరాడాల్సిన అవసరం ఉంద న్నారు. అనంతరం ఏఐటీయూసీ జిల్లా అధ్యక్ష కంచర్ల జమలయ్య మాట్లాడుతూ కార్మిక వర్గానికి అనేక హామీలు గుప్పించిన అధికారంలోకి వచ్చినా కేంద్రంలోని బిజెపి సర్కార్ అధికారం చేపట్టిన తరవాత అనేక పోరాటాలుతో సాధించిన కార్మిక చట్టాలను సవరించి యాజమాన్యాలకు, కార్పొరేట్ సంస్థలకు, పెట్టుబడిదారులకు అనుకూలంగా మార్చేందుకు కుట్ర చేస్తోందని ఆరోపించారు. ఈ కుట్రలను కార్మిక వర్గం ఉద్యమాలతోనే తిప్పికొట్టి సంక్షేమ చట్టాలను పరిరక్షించుకోవాలని పిలుపునిచ్చారు. నేటి పాలకులు కనీస వేతన చట్టం, పారిశ్రామిక చట్టాలను సవరణ చేయడంతోపాటు సంస్కరణలు పేరుతో ఉద్యోగులను, కార్మికులను తొలగించేందుకు ప్రయత్నిస్తున్నారన్నా రని, ప్రభుత్వాల దుశ్చర్యలను కార్మికువర్గ పోరాటంతో ఎదిరించి హక్కులను కాపాడుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ రేసు ఎల్లయ్య, ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు ఎండి యూసుఫ్,జిల్లా రైతుసంఘం ఉపాధ్యక్షులు పరమ ఇమ్మానుయేలు.మండల సహాయ కార్యదర్శి కొమరం హన్మంతరావు,మండల కో-ఆప్షన్ సభ్యులు ఎస్.కె రహీం, అంగన్ వాడీ,ఆశా,మధ్యాహ్న భోజన వర్కర్స్,హమాలీ,గ్రామపంచాయితి, ఆటో, మ్యాజిక్ వర్కర్స్ యూనియన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పెద్దమ్మ తల్లి దేవాలయ అభివృద్ధికి సహకరించాలి

**పెద్దమ్మ తల్లి దేవాలయ చైర్మన్ నారాయణ**

**కారేపల్లి జూలై 28 (నినాదం న్యూస్)**
కారేపల్లి మండల కేంద్రమైన కారేపల్లిలోని శ్రీ పెద్దమ్మ తల్లి దేవాలయ పునర్నిర్మాణం చేసిన నిర్వాహకులు అమ్మవారి దేవాలయ అభివృద్ధికి సహకరించి లెక్కలు చూపించాలని ప్రస్తుత దేవాలయ చైర్మన్ తురక నారాయణ అన్నారు. ఆదివారం పెద్దమ్మ తల్లి దేవాలయంలో దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేవాలయాన్ని ఇన్నో వ్యయ ప్రయాసలకు ఓర్చి నిర్మించడంలో కీలక పాత్ర పోషించిన కారేపల్లి మాజీ సర్పంచ్ గుడి నిర్మాణం బాపతు వసూలు చేసిన లెక్కలతో పాటు గత ఆరు సంవత్సరాల నుండి గుడికి వచ్చిన ఆదాయ వ్యయాలను, అమ్మవారికి వచ్చిన పట్టు వస్త్రాలు, నగలను ప్రస్తుత కమిటీకి అప్పగించాలని కోరారు. వంద సంవత్సరాల పైగా కారేపల్లి మండల నడిబొడ్డులో గల శ్రీపెద్దమ్మ తల్లి అమ్మవారి దేవాలయాన్ని గ్రామస్తులు దాతల సహకారంతో గత మాజీ సర్పంచ్ నిర్మించడం హర్షించదగ్గ విషయమే కాని దానికి సంబంధించిన లెక్కలు చూపించడానికి కూడా ముందుకు వచ్చి లెక్కలు చూపించి దేవాలయ అభివృద్ధికి సహకారం అందించాలని సూచించారు. కారేపల్లిలోని అన్ని వర్గాల ప్రజల సూచనలతోనే నూతనంగా దేవాలయ అభివృద్ధికి కమిటీ వేయడం జరిగిందని, అలాంటి కమిటీని గౌరవించాల్సిన బాధ్యత మాజీ సర్పంచ్‌పై ఉందన్నారు. దినదిన ప్రవర్త మానం చెందుతున్న పెద్దమ్మ తల్లి దేవాలయం విషయంలో ఎలాంటి పంతాలకు పోకుండా గ్రామ పెద్దల సమక్షంలో లెక్కలు అప్పగించేందుకు ముందుకు రావాలని మాజీ సర్పంచ్ ను వేడుకున్నారు. దేవాలయంలో స్నేహపూర్వకంగా కూర్చొని చర్చించటానికి మాజీ సర్పంచ్ వస్తే అందరం హర్షిస్తామన్నారు. ఈ విషయంలో ఎలాంటి అపోహలు లేవని మంచి మనసుతో మాజీ నిర్వాహకులు ముందుకు రావాలన్నారు. ఈ కార్యక్రమంలో నూతన కమిటీ ఉపాధ్యక్షులు తురక రాంబాబు,కోశాధికారి పేర్ని వెంకటేశ్వర్లు,తురక రవి, కోటేశ్వరరావు,పాసిని నాగేశ్వరరావు,కేతిమల్ల శ్రీను,రావూరి యాకయ్య, సురపురెడ్డి శ్రీనివాసరెడ్డి, మైపా నరసింహ,చింతల సంపత్ తదితరులు పాల్గొన్నారు.



## గ్రామ గ్రామాన లింగన్న వర్ధంతి

**- అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బట్టు సురేష్**

**ఆళ్లపల్లి జూలై 28 నినాదం న్యూస్**
లింగన్న 5వ వర్ధంతులు గ్రామ గ్రామాన జరపాలని అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బట్టు సురేష్ పిలుపునిచ్చారు. శనివారం మండల కేంద్రంలోని బత్తిని సత్యం అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో విలేకరులతో మాట్లాడారు. సిపిఐ ఎంఎల్ న్యూడెమొక్రసీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఆదివాసి ముద్దుబిడ్డ పేదల పెన్నిధి లింగన్న 31-7-2019లో గుండాల మండలం రోల్లగడ్డ పంది గుట్టలో రాజ్యం బూటకాపు పోలీస్ ఎన్కౌంటర్లో చనిపోయాడని, అనేక సంవత్సరాల నుండి పీడిత పేద ప్రజల కోసం పనిచేస్తూ పోడు భూముల రక్షణ కోసం పట్టాల కోసం పోరాడుతూ జులై 31న పోలీసుల చేత చంపబడ్డాడు ఆయన ఆశయ సాధన కోసం ఆయన త్యాగాన్ని వృధా చేయకుండా మనం అందరం లింగన్న బాటలో పయనిస్తూ ప్రజల పక్షాన పోరాడాలని లింగన్న ఐదవ వర్ధంతిని మండలంలోని గ్రామ గ్రామాన జరపాలని ఆయన కోరారు.

## గ్రామ దేవతలు ప్రజలను చల్లని చూడాలి

**- చింపుల సత్యనారాయణ రెడ్డి**



**చేవెళ్ల జూలై 28 ( నినాదం న్యూస్):**
గ్రామ గ్రామాలలో ఆదివారం బోనాల పండుగ అంగరంగ వైభవంగా సాగింది. చేవెళ్ల మండలం, దేవుని ఎర్రవల్లి గ్రామంలో గ్రామ దేవత పోచమ్మ తల్లికి భక్తులు బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. భక్తులు సాంప్రదాయ దుస్తులతో బోనం ఎత్తుకొని, కోడి పుంజును చేతితో పట్టుకుని అమ్మవారి ఆలయానికి చేరుకున్నారు. పోచమ్మ తల్లి దీవెనలతో వర్షాలు బాగా కురవాలని గ్రామంలోని ప్రజలందరూ పాడి పంటలతో,సుఖ సంతోషాలను ఉండాలని పోచమ్మ తల్లి కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో సామ రంగారెడ్డి, మాణిక్ రెడ్డి, జంగయ్య గౌడ్, బేగరి అరుణ్ కుమార్, చంద్రయ్య, హరి, రాజు,సీర శీను, చందు, గ్రామస్తులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఘనంగా ఆషాడ బోనాల సమర్పణ

**కొల్చారం జూలై 28( నినాదం న్యూస్)**



ఆషాడ బోనాల వైభోగం అంగరంగ వైభవంగా సాగాయి. మండలంలోని అన్ని గ్రామాలలో గ్రామ దేవతలకు ఘనంగా బోనాలు సమర్పించారు. ఆషాడ మాసం సందర్భంగా కొల్చారంలో ఆదివారం గ్రామ దేవతలకు బోనాలు ఊరేగింపు ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రమైన కొల్చారంలో గ్రామ ప్రవేశ మార్గంలో వెలిసిన పురాతన దేవస్థానాలైన దుర్గమ్మ, నల్ల పోచమ్మ అమ్మవార్లకు గ్రామస్తులు బోనం సమర్పించారు. ప్రతి ఇంటి నుండి తెలుగింటి ఆడపడుచులు సాంప్రదాయ దుస్తులు ధరించి, భక్తిశ్రద్ధలతో అమ్మవార్లకు బోనాలు సమర్పిం చారు. భక్తిశ్రద్ధలతో బోనం పూజించి డప్పు చప్పుళ్ళు, శివ సత్తుల పూనకాలు, పోతరాజుల విన్యాసాలతో గ్రామ ప్రధాన వీధుల గుండా బోనాల ఊరేగింపు తీశారు. దారి పొడవునా పోతరాజుల చర్నాకోల మంద లింపులతో, శివసత్తుల వేప కొమ్మల చరుపులతో, బండారు చిలకరింపులతో ప్రజలను ఆశీర్వదిస్తూ, దుష్టశక్తులను హడలిస్తూ పవిత్రంగా అమ్మవారికి బోనాలు సమర్పిం చారు. అమ్మవార్లను దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. ప్రజలు విస్తృత వర్షాలతో పచ్చని పైర్లతో గ్రామం సస్యశ్యామలంగా ఉండాలని అమ్మవార్లను కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఉ వ గా రాజా గౌడ్, మాజీ ఉప సర్పంచ్ చెన్నయ్య, చిన్న రాములు జూలకంటి సంగమేశ్వరం, పండరి వెంకటేశం, రాజిరెడ్డి, సిద్ధి రాములు,లంబాడి శ్రీను, అరికెల నాగరాజు,



బిజెపి నాయకులు రాజేందర్ గౌడ్, తమ్మలి సంతు, పలాట దుర్గ ప్రసాద్, సొసైటీ చైర్మన్ మనోహర్, సార సుదర్శన్, ముత్యం గారి ప్రవీణ్ కుమార్, చంటయ్య, సత్యనారాయణ, గంధం కృష్ణ, ఆశన్న గారి అంజయ్య, దొంకెన స్వామి గ్రామ ప్రజలు, యువకులు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## వరద గోదావరిలో సాహస వీరుల విన్యాసాలు

**మర పడవల ద్వారా టేకు కలపను ఒడ్డుకు చేస్తున్న మత్యకారులు**

**మణుగూరు జూలై 28( నినాదం న్యూస్) :**



పరుగులు పెడుతున్న వరద గోదావరిలో సాహస వీరుల విన్యాసాలు గగుర్పాటు కలిగిస్తున్నాయి. చూసేవాళ్లకు కనువిందు అయినా సాహస వీరులకు ఇది ప్రాణ సంకటమే అవుతుంది. వరద గోదావరిని చూసేందుకు సందర్శకులు కళ్ళముందే ఈ మత్స్యకారులు మరపడవల ద్వారా పరవళ్ళు తొక్కుతున్న గోదావరిలో ఎదురు వెళ్లి వరద గోదావరిలో కొట్టుకొస్తున్న టేకు మొద్దులను చాలా అవలీలుగా ఒడ్డుకు చేరుస్తున్నారు. ప్రతినిత్యం వరద గోదావరి కొట్టుకు వచ్చే విలువైన టేకు కలపను సాహస వీరులు రోడ్డుకు చేర్చటం కనువిందు అయినా అది అక్రమమే అంటున్నారు ఫారెస్ట్ అధికారులు. మత్స్యకారులు వాదన వింటే వరదలో కొట్టుకుపోయే కలపను మేమెంతో ప్రాణాలకు తెగించి సాహసం చేసి ఒడ్డుకు చేసే ప్రయత్నం చేస్తున్నామే తప్ప మీ చట్ట వ్యతిరేక చర్యలు ఏం పాల్పడటం లేదని మత్స్యకారులు తెలుపుతున్నారు. పరవళ్ళు తొక్కుతున్న వరద గోదావరిలో చేపల వేట సాగకుపోవడంతో టేకు మొద్దులను ఒడ్డుకు చేర్చే కార్యక్రమంలో మత్స్యకారులు నిత్యం పాల్పడుతున్నారు. మర పొడవుల్లోనే నిద్రిస్తూ మరపడవల్లోనే పిల్లలు జల్లలతో కాపురం ఉంటూ గంగమ్మ తల్లికి చెరువులో ఉంటూ వాళ్ళ జీవనం కొనసాగిస్తున్నారు. టేకు కలప మాటకు వస్తే జాలర్లు చేసే సాహసం చూస్తే కనువిందు కలుగుతుంది. ఈ సాహసం నృత్యాలను చూసేందుకు సందర్శకులు వందల సంఖ్యలో వచ్చి వాళ్ళ సాహసానికి హ్యాట్సాఫ్ తెలుపుతున్నారు. ఒడ్డునుండి వరద గోదావరిని చూసే భయమేసే స్థితిలో గంగమ్మ తల్లికి ఎదురు ఈదుకుంటూ వెళ్లి టేకుమొద్దు లను ఒడ్డుకు చేర్చడం చాలామంది సందర్శకులు ఇది నేరమే కాదంటున్నారు. చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని టేకు కలప విలువైనదని దానిని స్వాధీనం చేసుకుంటామని ఫారెస్ట్ అధికారులు తెలుపుతున్నారు. టేకు కలప స్మగ్లర్ల కన్ను పడింది రాత్రి వేళల్లో విలువైన కలపలను అక్రమార్కులు స్మగ్లర్ జాలర్ దగ్గర చౌకగా కొనుక్కుంటూ రహస్య ప్రదేశాలకు తరలిస్తున్నారు. గోదావరిలో సాహసం చేసి కాపాడిన టేకు కలపను అక్రమాలకు పాలవు తుందని చుట్టుపక్కల గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. కానీ జాలర్లు సాహసం చేయకుంటే విలువైన కలప వరద గోదావరిలో కొట్టుకుని వెళ్లిపోయి ఉండేదని జాలర్లు వాదన. జాలర్లతో చేతులు కలిపిన సంబంధిత డిపార్ట్మెంట్ అధికారులు సిబ్బంది విలువైన కల్పన చూసి చూడనట్టు వదిలేయడంతో అక్రమార్కుల పాలిట వరంగా మారుతుంది. వరదలో కొట్టుకొచ్చిన విలువైన కలపను స్మగ్లర్లు తరలిస్తుండగా తడిసి పాడైపోయిన కలపను ఫారెస్ట్ అధికారులు స్వాధీనం చేసుకున్నట్లు ఆరోపణలు వినపడుతున్నాయి. ఇందులో తప్పు ఎవరిద ఒప్పు ఎవరిదో తెలియని పరిస్థితిలో ఉంది. వరద గోదావరికి జాలర్లకు చేపలు వేట జరగడంలేదని నిత్యం ఈ వేటపై ఆధారపడిన కుటుంబాలు పస్తులు పడుకుంటున్నామని తెలిపారు. కలప ద్వారా వచ్చిన కొద్ది గొప్ప సొమ్మును మీ మేము మా అవసరాల నిమిత్తం వినియోగించుకుంటున్నావే తప్ప మేము ఎటువంటి స్మగ్లింగ్ చేయడం లేదని జాలర్లు ముక్తకంఠంతో వాదిస్తున్నారు.

## వనమహోత్సవంలో భాగంగా మొక్కలు నాటిన ఫారెస్ట్ ఆఫీసర్, విద్యార్థులు



**పలిమేల జులై 28( నినాదం) :**
ఆదివారం వనమహోత్సవం కార్యక్రమం లో భాగంగా పలిమేల మండలం పంకేన గ్రామం లోని కస్తూర్బ పాఠశాల లో ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ వెంకటేశ్వర రావ్ మొక్కలు నాటి మొక్కలను గ్రామాలలో పంచిపెట్టడం జరిగింది.అలాగే చెట్లను పెంచడం వలన కలిగే ఉపయోగంలను ప్రజలకు వివరించారు ఈ కార్యక్రమం లో పాల్గొన్న పాఠశాల విద్యార్థులకు మొక్కల వాటి ఉపయోగాలు ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ తెలుపడం జరిగింది ఈ కార్యక్రమం లో ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ రాజేందర్ మరియు పలువురు ఆఫీసర్స్ పాల్గొన్నారు

## అనారోగ్యంతో వార్డ్ కౌన్సిలర్ మృతి



**డోర్నకల్ /మరిపెడ జులై 28(నినాదం న్యూస్ ):**
మహబూబాద్ జిల్లా మరిపెడ మున్సిపాలిటీ నాలుగో వార్డ్ కౌన్సిలర్ శ్రీమతి మాచర్ల స్రవంతి అనారోగ్యంతో మృతిచెందగా ఆమె మృతదేహానికి కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు ఒంటికొమ్ము యుగం ధర్ రెడ్డి, బిఆర్ఎస్ జిల్లా నాయ కులు కుడితి మహేందర్ రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ గూగులోత్ సింధూర రవి నాయక్,పలువురు వార్డు సభ్యులు నివాళులర్పించారు.స్రవంతి మృతదేహానికి శ్రద్ధాంజలి ఘటిస్తూ ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని కోరారు.కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలుపుతూ ఆమెకు సంతాపాన్ని వ్యక్తం చేశారు.

## 30న హైదరాబాద్లో జరిగే ధర్నాను జయప్రదం చేయండి..

### -జల్లె జయరాజు సిఐటియు మండల కార్యదర్శి



**కేసముద్రం జులై 28 (నినాదం న్యూస్):**
కేసముద్రం స్టేషన్ లోని మండల ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో గ్రామపంచాయతీ కార్మికుల మండల అధ్యక్షులు జాటోత్ మంగిలాలు ఆధ్వర్యం లో జరిగిన ఈ సమావేశానికి సిఐటియు మండల కార్యదర్శి జల్లే జయరాజు పాల్గొని మాట్లాడుతూ గత కొన్ని ఏళ్ల నుండి గ్రామపంచాయతీలో పనిచేస్తున్న కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో గత పాలకులు,ప్రభుత్వాలు చొరవ చూప లేదని అన్నారు . గ్రామపంచాయతీ కార్మికులు ఉదయం నాలుగు గంటలకు లేచి గ్రామం వాడలు కాలువలు శుభ్రం చేస్తున్న సరైన వేతనాలు లేక కుటుంబ పోసిన భారమై ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. కార్మికులను ఇబ్బంది కలిగించే విధంగా గత ప్రభుత్వం తీసుకువచ్చిన మల్టీపర్పస్ విధానాన్ని తొలగించాలని, గ్రామపంచాయతీ కార్మికులకు నెలకు రూ. 26వేల వేతనం ఇవ్వాలని ,ఉద్యోగ భద్రత కల్పించాలని ,పిఎఫ్ ,ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని, ప్రతి నెల నెల గ్రామపంచాయతీ కార్మికులకు వేతనాలు చెల్లించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు. ఈనెల 30న హైదరాబాదులో జరిగే ధర్నాను గ్రామపంచాయతీ కార్మికులందరూ పాల్గొని విజయవంతం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో టేకుల శ్రీనివాస్ బిర్రు కనకలక్ష్మి లింగాడపు యాకయ్య కొంగర కవిత తేళ్ల సుజాత సగురం సుమలత దుర్గం వెంకన్న తేళ్ల సంజీవ వంతడుపుల లలిత పాల్గొన్నారు.

## ప్రభుత్వాలు మారిన మారని పేదల బతుకులు

### -బీసీ విద్యార్థి సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి పచ్చిపాల రామకృష్ణ యాదవ్

**కోదాడ,జులై 28(నినాదం న్యూస్):**



ఎన్ని ప్రభుత్వాలు మారినా పేదల బ్రతుకులు మారడం లేదని బిసి విద్యార్థి సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి పచ్చిపాల రామకృష్ణ యాదవ్ ఆవేదన వ్యక్తం చేశారు ఆదివారం నాడు విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ ఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ధనవంతులను బాగు చేస్తున్నారు తప్ప పేదల వైపు కన్నెత్తి చూడడం లేదని అన్నారు చాలీచాలని బ్రతుకులకు ఉచిత విద్యా వైద్యం సరియైన రీతిలో అందక బ్రతుకులు వెలదీస్తున్నారు అన్నారు ప్రభుత్వాలు భూములు ఉన్నవారికి రుణమాఫీ రైతు భరోసా రైతు బీమా అందిస్తున్నారు తప్ప భూమిలేని పేదవారికి చిల్లి గవ్వ కూడా ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు స్వతంత్రం వచ్చిన నాటి నుండి ధనవంతులే ధనవంతులు అవుతున్నారు తప్ప పేదవాని బ్రతుకుచిత్రం మారలేదని రాష్ట్రంలో 70 శాతం మంది భూమి లేని వారు ఉన్నారని అన్నారు ఎంతోమంది భూమి లేని వారు బ్యాంకులలో వారికున్న అరా కొర బంగారం తాకట్టు పెట్టే డబ్బులు తెచ్చుకుంటే ఆ డబ్బులు చెల్లించలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని భూమితో సంబంధం లేకుండా ప్రతి పేద కుటుంబానికి లక్ష రూపాయలు బంగారం మాపి ఇస్తే బాగుండేదని అన్నారు ప్రభుత్వాలు ఇప్పటికైనా పునరాలోచించి ప్రతి పేద కుటుంబానికి లక్ష రూపాయలు ఆర్థిక సాయం చేయాలని అన్నారు పేదల బ్రతుకు చిత్రాలను మార్చి వారిని ధనవంతులను చేస్తేనే నిజమైన స్వతంత్రమని పేద ప్రజలకు కార్పొరేట్ స్థాయిలో ఉచిత విద్య, వైద్యం అందించాలని డిమాండ్ చేశారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

**హుజూర్ నగర్, జులై 28(నినాదం న్యూస్ ) :**



భారీ నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సహాయ సహకారంతో హుజూర్ నగర్ పట్టణ పార్టీ అధ్యక్షులు తన్నీరు మల్లికార్జున్ ఆధ్వర్యంలో పట్టణంలోని 14వ వార్డుకు చెందిన సివినేని హరీష్ కుటుంబానికి ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన చెక్కును 14వ వార్డ్ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం అందజేయడం జరిగింది. వార్డు అదక్షులు యోహాన్ మాట్లాడుతూ వార్డులో అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందేలా కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దారపు రామకృష్ణ, దుగ్గి సైదులు,మామిడి అశోక్,లచ్చుమల్ల సైదులు,శివనేని అబ్రహం, ముప్వ బాబు,గొర్రె వీరబాబు,కోలపూడి దేవమని,కోలపూడి విక్రమ్, సివినేని రాజా,తిరపయ్య, సువార్త, త్రివేణి పాల్గొన్నారు.

# విద్యార్థి సంఘాలపై అసత్య ఆరోపణలు చేయడం సిగ్గుచేటు

- ఐక్య విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో యూనివర్సిటీ మొదటి గేట్ వద్ద
- ప్రైవేట్ జూనియర్ కళాశాల యాజమాన్యాల దిష్టిబొమ్మ దహనం



**వరంగల్ జిల్లా ప్రతినిధి జులై 28 (నినాదం న్యూస్):**
ప్రైవేట్ జూనియర్ కళాశాల చేస్తున్న విద్యా వ్యాపారికరణకు వ్యతిరేకంగా ప్రభుత్వా నిబంధనలకు విరుద్ధంగా ఒకే కళాశాల అనుమతి పొంది అనేక అనుమతి లేని బ్రాంచ్ లు ఏర్పరచుకొని విద్యార్థులకు విద్యార్థుల తల్లిదండ్రులకు నిలువు దోపిడీ చేస్తున్నటువంటి కొన్ని ప్రైవేట్ జూనియర్ కళాశాల ల పై చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్, విద్యశాఖ అధికారి దృష్టికి తీసుకుపోయిన క్రమంలో, ఉలిక్కిపడినటువంటి ప్రైవేటు జూనియర్ కాలేజీల యజమాన్యాలు. విద్యార్థి సంఘాల నాయకులపై అసత్య అభండాలు వేసి విద్యార్థి సంఘాల ప్రతిష్టను దెబ్బతీసే ప్రయత్నం చేయడాన్ని ఖండిస్తూ ఆదివారం యూనివర్సిటీ మొదటి గేటు వద్ద ఐక్య విద్యార్థి సంఘాలు ఆధ్వర్యంలో తెలంగాణ ప్రైవేట్ జూనియర్ కళాశాల అసోసియేషన్ దిష్టిబొమ్మ దగ్ధం చేయడం జరిగినది. ఈ సందర్భంగా విద్యార్థి నాయకులు హకీమ్ నవీద్, మంద నరేష్ , బొట్ల మనోహర్ లు మాట్లాడుతూ ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా కొన్ని కార్పొరేట్ జూనియర్ కళాశాల యాజమాన్యాలు నిబంధనలకు విరుద్ధంగా అనుమతి లేకుండా లక్షల రూపాయల ఫీజులు వసూలు చేస్తూ విద్యా వ్యాపారికరణ చేస్తున్నారని, విద్యార్థి సంఘాలు నాయకులు పోరాటం చేస్తుంటే సమాధానం చెప్పుకోలేక కార్పొరేట్ కళాశాలలు చేస్తున్నటువంటి ఆగడాలు బహిర్గతం అవుతున్నాయని, దురుద్దేశం తో విద్యార్థి సంఘాల నాయకులపై అసత్య ప్రచారం చేస్తూ, ప్రైవేట్ జూనియర్ కళాశాల అసోసియేషన్ కలెక్టర్ కు వినతి పత్రం ఇవ్వడం జరిగినది, అనుమతి లేకుండా ప్రభుత్వాన్నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న కళాశాలపై పోరాటం చేస్తున్నటువంటి విద్యాసంఘాల నాయకులపై ఈ విధంగా ఆరోపణలు చేయడానికి విద్యార్థి సంఘాల నాయకులు ఖండించారు. విద్యార్థి సంఘాల నాయకులపై చేసినటువంటి ఆరోపణలను ప్రైవేట్ జూనియర్ కళాశాల అసోసియేషన్ వెనుకకు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఉన్నటువంటి కొన్ని కార్పొరేట్, ప్రైవేట్ జూనియర్ కళాశాల యాజమాన్యాలు నిజాయితీగా ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా కళాశాలలు నడుపుతున్నారని అనుకుంటే బహిరంగ చర్చకు రావాలని విద్యార్థి సంఘాల నాయకులు సవాల్ విసిరారు. అంతేకాకుండా విద్యార్థి సంఘాల నాయకులకు అసత్య ప్రచారం చేస్తే చూసుకుంటూ ఊరుకోమని వారు హెచ్చరించారు. భవిష్యత్ కార్యాచరణను ప్రకటిస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏ ఐ ఎస్ బి నాయకులు రోహిత్, ఏ బి ఎస్ ఎఫ్ నాయకులు హర్షం చరణ్, ఇప్ప భారత్, ప్రణయ్, అఖిల్, బి ఎస్ ఎఫ్ సృజన్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## శిలా ఫలకంలో రోడ్డు, డ్రైనేజీ

# అభివృద్ధి చేసిన పాలకులు, అధికారులు






- గతుకుల రోడ్డు, డ్రైనేజీ తో మహాత్మా నగర్ కాలనీ వాసుల బాధలు వర్ణనాతీతం
- పట్టించుకోని నగర అభివృద్ధి అధికారులు, ప్రజా ప్రతినిధులు

**వరంగల్ జిల్లా ప్రతినిధి జులై 28 (నినాదం న్యూస్):**
గ్రేటర్ వరంగల్ మున్సిపాలిటీ కార్పొరేషన్ పరిధిలోని వరంగల్ పశ్చిమ నియోజకవర్గం లోని హనుమకొండ జిల్లా 53వ డివిజన్ గోపాలపూర్ లోని మహాత్మ నగర్ కాలని లో గత పది సంవత్సరముల నుండి సీసీ రోడ్డు నిర్మాణము జరగలేదు కానీ, ప్రభుత్వ లెక్కల ప్రకారం తేదీ 06.02.2021స%శీ%. లో మాజీ నగర మేయర్ గుండా ప్రకాష్ రావు, మాజీ ఎమ్మెల్యే, ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్, 46వ డివిజన్ కార్పొరేటర్ సిరంగి సునీల్ కుమార్ రూ 42 లక్షల 90 వేల రూపాయలు శాంక్షన్ అయినట్లు చూపిస్తున్న శిలాఫలకాలకు శంకుస్థాపన చేశారు. గతంలో డివిజన్లను మార్పిడి చేయగా ఇప్పుడు 53వ డివిజన్ లోకి మార్పు చెందగా 53 వ డివిజన్ కార్పొరేటర్ సోదా కిరణ్ ను ఆదివారం కాలనీ సొసైటీ అధ్యక్షులు, కార్యదర్శులు, కాలనీవాసులు కార్పొరేటర్ ను కలసి కాలనీ అభివృద్ధి గురించి శంకుస్థాపన చేసిన నిధులు సాంక్షన్ అయితే ఆ డబ్బులు ఎటు పోయినవని, సీసీ రోడ్డు వేస్తే రోడ్డు ఎటు పోయినదని, ఏమైనా మాయాజాలం జరిగినదా, దీనికి అధికారులు సమాధానం చెప్తారా, లేక నాయకులు సమాధానం చెప్తారా, అని ఆయనకు విన్నవించుకున్నారు. గోపాలపురంలో అన్ని కాలనీలు సిసి రోడ్డులు వేసినారు, కానీ మహాత్మా నగర్ కాలనీ అంటే అంత చిన్న చూపు ఎందుకు అని కార్పొరేటర్ ను వారు అడుగగా మహాత్మా నగర్ కాలనీవాసులకు ఈసారి బడ్జెట్ లో మొదటిసారి కేటాయింపులో మీ కాలనీ అభివృద్ధికి ఆ నిధులు కేటాయిస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఇప్పటికైనా నూతనగా ఎన్నికైన ప్రభుత్వం మున్సిపల్ కమిషనర్, నగర మేయర్, సంబంధిత అధికారులు, నాయకులు స్పందించి, మా కాలనీలో సీసీ రోడ్డు నిర్మాణం జరిపించాలని కోరుకుంటున్న మహాత్మానగర్ కాలనీవాసులు. ఈ కార్యక్రమంలో కాలనీ సొసైటీ అధ్యక్షులు రాచర్ల చిన్న శంకర్, ఉపాధ్యక్షులు పెద్దపల్లి శ్రీనివాస్, గజవెల్లి యాదగిరి, కార్యదర్శి పేరాల కిషన్, వేణుగోపాల్ రెడ్డి, సాంబయ్య, బి ఎన్ చారి, రతన్ చారి, కుమార్, ఆంజనేయులు, రాజేష్, మహమ్మద్ ఇస్మాయిల్ పాషా, మహమ్మద్ రంజాన్, నవీన్, వెంకటేశ్వర్లు, సాంబలక్ష్మి, విజయలక్ష్మి, పద్మ, కాసర సుక్కమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## చిలకలగూడ అమ్మవారికి

# పట్టు వస్త్రాలు సమర్పించిన మంత్రి కొండా సురేఖ



**వరంగల్ జిల్లా ప్రతినిధి జులై 28 (నినాదం న్యూస్):**
తెలంగాణను ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ నేడు ప్రజా ప్రభుత్వంగా దశాబ్ది బోనాల ఉత్సవాలను నిర్వహించడం సంతోషంగా వుందని అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖా మంత్రి కొండా సురేఖ అన్నారు. నెల రోజులుగా బోనాల జాతర ఉత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో సాగాయని, బోనాలు జాతర ఉత్సవాలను పురస్కరించుకొని ఆదివారం మంత్రి సురేఖ హైదరాబాద్ నగరంలోని చిలకలగూడ కట్టమైసమ్మ దేవాలయం, లాలాగూడ పోచమ్మ దేవాలయం, లాల్ దర్వాజ సింహవాహిని అమ్మవారి దేవాలయం, చార్మినార్ భాగ్యలక్ష్మి అమ్మవారి దేవాలయాల్లో బోనాలు సమర్పించి, మొక్కులు చెల్లించి, ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ%శీ% లో ప్రజలు ఆనందోత్సాహాలతో బోనాల ఉత్సవాల్లో పాల్గొంటున్నారని మంత్రి అన్నారు. చిలకలగూడ అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించడం సంతోషంగా వుందని మంత్రి అన్నారు. ఈ యేడాది సమృద్ధిగా వర్షాలు పడి, పాడి పంటలతో, ఆయురారోగ్యాలతో ప్రజలు వర్ధిల్లాలని అమ్మవార్లను కోరుకున్నట్లు మంత్రి తెలిపారు.ప్రజలు ఆకాంక్షించిన తెలంగాణ సాకారం దిశగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ముందుకు సాగేలా శక్తియుక్తులను ప్రసాదించాలని ప్రార్థించినట్లు తెలిపారు. సందర్భంగా మంత్రి తో దేవాలయ ఉద్యోగులు, సిబ్బంది, ఫోటోలు దిగి ఆనందాన్ని వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమాల లో స్థానిక కాంగ్రెస్ నాయకులు, పలువురు ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి రహిత మండలంగా తీర్చిదిద్దేందుకు కృషి

- నూతన ఎస్సై మురళీధర్ రాజ్



**కేసముద్రం, జులై 28(నినాదం న్యూస్):**
మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్లో నూతన ఎస్సై మురళీధర్ రాజు ఆధ్వర్యంలో నిర్వహించిన మత్తు పదార్థాలు, గంజాయి, పై అవగాహన కార్యక్రమంలో భాగంగా ప్రకటన చేశారు. ఈ సందర్భంగా ఎస్సై మురళీధర్ రాజ్ మాట్లాడుతూ, మహబూబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్ ఆదేశాల మేరకు, కేసముద్రం మరియు ఇనుగుర్తి మండలాన్ని గంజాయి రహిత మండలంగా తీర్చిదిద్దేందుకు పోలీస్ శాఖ కంకణం కట్టుకున్నదని, గ్రామాల్లోని యువత మత్తు పదార్థాలు గంజాయికి అలవాటుపడి జీవితాలను నాశనం చేసుకుంటున్నారని, పల్లెల్లోని ప్రజలు దీనిపై మాట్లాడుకుంటున్నారే కానీ సమాచారం మా వరకు రావడం లేదని ఎవరైనా మత్తు పదార్థాలు వాడిన, అమ్మినా, సరఫరా చేసిన కేసముద్రం ఎస్సై నెంబర్ 8712656954 మరియు డయల్ 100 కు మెసేజ్ ద్వారా గాని, ఫోన్ ద్వారా గాని సమాచారం అందజేయాలని, చెప్పిన వారి పేర్లను గోప్యంగా ఉంచుతామని తెలిపారు. కేసముద్రం మరియు ఇనుగుర్తి మండలాన్ని గంజాయి రహిత మండలంగా తీర్చిదిద్దేందుకు ప్రతి గ్రామంలోని యువత తల్లిదండ్రులు, పాఠశాల, కళాశాలల యాజమాన్యాలు పోలీసు వారికి సహకరించాలని కోరుతూ దీనికోసం మండలం లోని ప్రతీ గ్రామంలో మత్తు పదార్థాలు, గంజాయి, పై అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయబోతున్నట్లు తెలిపారు. అలాగే పోలీస్ స్టేషన్ కు వచ్చిన ఫిర్యాదు దారులకు సత్వర న్యాయం జరగాలంటే మధ్యవర్తులు, పెద్దమనుషులతో సంబంధం లేకుండా బాధితులు నేరుగా వచ్చినా వారి ఫిర్యాదులను ఆన్లైన్లో నమోదు చేసుకొని వెంటనే ప్రత్యేక దర్యాప్తు అధికారిని నియమించి ఒకటి రెండు రోజుల్లో పోలీస్ శాఖ తరపున బాధితులకు న్యాయం జరిగే విధంగా చర్యలు తీసుకుంటామని ధీమా వ్యక్తం చేశారు. ఇక పోలీస్ స్టేషన్లో కేసు నమోదైన తర్వాత కూడా కేసుకు సంబంధించి బయట ఎటువంటి పంచాయతీలు గాని జరిగితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## సమన్విత రెడ్డి, రోహన్ నారాయణరెడ్డి, నూతన వస్త్ర, దోతి కట్టించే కార్యక్రమం



**వరంగల్ జిల్లా ప్రతినిధి జులై 28 (నినాదం న్యూస్):**
హైదరాబాద్ నాగోల్ లోని దేవకీ కన్వెన్షన్ హాల్ నందు వరంగల్ పార్లమెంట్ ఇంచార్జ్, పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి మనవరాలు సమన్విత రెడ్డి నూతన వస్త్ర ఫలంకరణ కార్యక్రమం, మనవడు రోహన్ నారాయణ్ రెడ్డి కు దోతి కట్టించే కార్యక్రమం లో మంత్రి ధనసరి (అనసూర్య) సీతక్క, సహచర శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు, నాయిని రాజేందర్ రెడ్డి, హనుమండ్ల యశస్విని ఝాన్సీ రెడ్డి, గ్రేటర్ వరంగల్ మహా నగర మేయర్ గుండు సుధారాణి తో కలిసి పాల్గొని చిన్నారులను ఆశీర్వదించిన వర్ధన్నపేట శాసనసభ్యులు,మాజి ఐపీఎస్ అధికారి కె ఆర్ నాగరాజు.ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, బంధువులు, తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించి, బియ్యం అందజేత

### -మాజీ సర్పంచ్ గంట సంజీవరెడ్డి



**కేసముద్రం జులై 28 (నినాదం న్యూస్):**
ఇటీవల కల్వల గ్రామంలో అనారోగ్యంతో మరణించిన కత్రోజు సోమయ్య, చెక్కల పూలమ్మ, రామిలి, ఆరేపు సోమయ్య ల కుటుంబాలను కల్వల గ్రామ మాజీ సర్పంచ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు గంట సంజీవరెడ్డి పరామర్శించి, కుటుంబానికి 50 కేజీల బియ్యాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గండి శ్రీనివాస్, పెరుమాండ్ల ఎల్లా గౌడ్, గంట బాలకృష్ణ రెడ్డి, కొంతం శ్రీనివాస్, భూక్య మాల్సూర్, బొడ్డు బిక్షం, ఓరుగంటి శ్రీనివాస్, మార్గం యాదగిరి, శేఖర్ రెడ్డి, పోదేటి దినేష్, చిలుకూరి రాజు, కొంతం శరత్, చింతనూరి రాజయ్య, శ్రీను, సమ్మయ్య, వీరస్వామి, శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఆగస్టు చివరికల్ల అందుబాటులోకి నాయిమ్ నగర్ బ్రిడ్జి

### -బ్రిడ్జి నిర్మాణంతో తీరనున్న సమస్యలు



**వరంగల్ జిల్లా ప్రతినిధి జులై 28 (నినాదం న్యూస్):**
గ్రేటర్ వరంగల్ మున్సిపాలిటీ కార్పొరేషన్ పరిధిలోని వరంగల్ పశ్చిమ నియోజకవర్గం హనుమకొండ నయీమ్ నగర్ లోని బ్రిడ్జి దశబ్దాలు కలగా ఉన్నటువంటి నయీమ్ నగర్ బ్రిడ్జి (పెద్ద మోరి) పనులు చివరి దశకు చేరుకున్నాయని వరంగల్ పశ్చిమ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు.ఆదివారం బ్రిడ్జి నిర్మాణ పనులను పరిశీలించారు. రెండవ దశ పనులు పూర్తి కావచ్చాయని, ఆగస్టు చివరికల్లా రవాణాకు సిద్ధంగా బ్రిడ్జి వస్తుందని ఎమ్మెల్యే తెలిపారు.ఇప్పటికి రెండవ దశ బ్రిడ్జి పనులు కూడా పూర్తి కావచ్చాయని చివరి దశ బ్రిడ్జి పనులు పూర్తయినా క్రమంలో ప్రజలకు అందుబాటులోకి వస్తుందని అన్నారు.బ్రిడ్జ్ నిర్మాణ పనుల్లో నాణ్యత పరమైన ప్రమాణాలను పాటిస్తూ నిర్మాణం చేపడుతున్నారని తెలిపారు.చిరకాల కోరికగా ఉన్న పెద్దమోరి నిర్మాణం ద్వారా ప్రధాన రహదారికి, ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కలుగుతున్నాయని ఎమ్మెల్యే ఆశభావం వ్యక్తం చేశారు.వచ్చే వర్షాకాలం నాటికి ఎంతటి వర్షభావ పరిస్థితి ఉన్నాకూడా ప్రజా రావాణకు, ప్రజలకు ఎటువంటి ఇబ్బంది ఉండదని తెలిపారు. గ్రేటర్ వరంగల్ మహానగర మేయర్ గుండు సుధారాణి, మాజీ గ్రంథాలయ చైర్మన్ అజీజ్ ఖాన్, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## ఫ్యూజన్ పరిశ్రమలోని కెమికల్ లీకేజీతో నాశనమైన పత్తిపంట

### - రైతు బోరెం నర్సిరెడ్డి

**చౌటుప్పల్ జులై 28(నినాదం న్యూస్ ):**



ఫ్యూజన్ పరిశ్రమలోని కెమికల్ లీకేజీ వల్ల పూర్తిగా నా పత్తి పంట నాశనమైందని వెంటనే పిసిబి అధికారులు పరిశ్రమపై చర్యలు తీసుకొని నాకు న్యాయం చేయాలని రైతు బోరెం నర్సిరెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు వివరాల్లోకి వెళితే చౌటుప్పల్ మండలం మందోల్ల గూడెం గ్రామానికి చెందిన రైతు బోరెం నర్సిరెడ్డి ఫ్యూజన్ పరిశ్రమ ముందు భూమిని కౌలు తీసుకొని పత్తి పంట వేశారు. ఆదివారం పరిశ్రమలో ఉన్న కెమికల్ లీకేజీ అయి సదరు బోరింగ్ నర్సిరెడ్డి కౌలు తీసుకున్న భూమిలోకి వెళ్లడంతో మంటలు వ్యాపించి తాను పండించిన పత్తి చేను పూర్తిగా తగలబడింది. విషయం తెలుసుకొని వెంటనే అక్కడికి చేరుకున్న రైతు బోరింగ్ నర్సిరెడ్డి, చౌటుప్పల్ సింగిల్ విండో వైస్ చైర్మన్ చెన్నగొని అంజయ్య గౌడు కు సమాచారం ఇవ్వడంతో అక్కడికి చేరుకున్న చెన్నగోని అంజయ్య గౌడ్, వ్యవసాయ భూమిని పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. చౌటుప్పల్ మండల వ్యాప్తంగా కాలుష్య కారక పరిశ్రమల వల్ల భూమి, నీరు, వాయు కాలుష్యం కావడంతో రైతులు బ్రతకలేని పరిస్థితి ఏర్పడిందన్నారు. విచ్చలవిడిగా కాలుష్యకారక పరిశ్రమలు జాగ్రత్తలు తీసుకోకపోవడంతో ఇలాంటి అనర్థాలు జరుగుతూనే ఉన్నాయని మండిపడ్డారు. వెంటనే ఫ్యూజన్ పరిశ్రమ యాజమాన్యం పై పిసిబి అధికారులు చట్టరీత్యా చర్యలు తీసుకుని. రైతు బోరెం నర్సిరెడ్డి కి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

## మన్ కీ బాత్ కార్యక్రమాన్ని వీక్షించిన బిజెపి నేతలు



**జమ్మికుంట, జులై 28 (నినాదం న్యూస్) :**
జమ్మికుంట పట్టణంలోని బూత్ నెంబర్ 24లో మన్ కీ బాత్ కార్యక్రమాన్ని బిజెపి కార్యకర్తలు నాయ కులు వీక్షించారు. ప్రధాని నరేంద్ర మోడీ మాట్లాడే విషయాలను వీక్షించేందుకు కరీంనగర్ ఒకటవ డివిజన్ కార్పొరేటర్ కన్వీనర్ కొలగాని శ్రీనివాస్, జమ్మికుంట పట్టణ అధ్యక్షుడు జీడి మల్లేష్ ముఖ్య అతిథిగా పాల్గొనగా బూత్ అధ్యక్షురాలు సృజన నివాసంలో కార్యక్రమాన్ని వీక్షించారు. ఈ కార్యక్రమంలో బూత్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## వివాహిత అదృశ్యం



**జమ్మికుంట, జులై 28 (నినాదం న్యూస్) :**
జమ్మికుంట పట్టణానికి చెందిన రాచపల్లి సంజీవ్ అనే వ్యక్తి తన భార్య సంధ్య కనబడుట లేదని ఆదివారం ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ వరగంటి రవి తెలిపారు. సిఐ తెలిపిన వివరాల ప్రకారం పట్టణంలోని శాలవాడకు చెందిన రాచపల్లి సంజీవ్ జమ్మికుంట మున్సిపాలిటీలో ఔట్సోర్సింగ్ ఉద్యోగిగా పనిచేస్తున్నాడని అందులో భాగంగానే శనివారం ఉదయం 4 గంటలకు సంజీవ్ డ్యూటీకి వెళ్లి 8 గంటలకు తిరిగి ఇంటికి వచ్చేసరికి తన భార్య కనిపించడం లేదని బంధువులకు వారి తల్లిదండ్రులకు ఫోన్ చేసి సమాచారం అడగగా మా వద్ద లేదని వారు తెలపడంతో సంజీవ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

## యువకుని ఆత్మహత్య



**కోరుట్ల, జులై 28 (నినాదం న్యూస్ ) :**
కథలాపూర్ మండలంలోని సిరికొండ గ్రామ శివారులోని వ్యవసాయ బావిలో ఆదివారం యువకుని మృత దేహం లభ్యమైంది. పోలీస్ ఎస్ ఐ నవీన్ కుమార్ వివరాల ప్రకారం గత మూడు రోజుల క్రితం తిరుమలేశు (18) సిరికొండ గ్రామానికి చెందిన యువకుడు కనపడకుండా పోయాడని అతని ఆచూకీ కోసం తండ్రి బొర్రయ్య పిర్యాదు చేయగా ఆదివారం వ్యవసాయ బావిలో మృత దేహం దొరికింది. యువకుని మృతికి కారణాలు తెలియాల్సి ఉందన్నారు.

## హాస్టల్స్ పర్యవేక్షణ



**కోరుట్ల జులై 28 ( నినాదం న్యూస్) :**
జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ ఆదేశాల మేరకు కోరుట్ల మున్సిపల్ కమిషనర్ బట్టు తిరుపతి ఆధ్వర్యంలో పట్టణంలోని కల్లూరు రోడ్ లోని బాయ్స్, వెటర్నరీ కాలేజి, పాలిటెక్నిక్ కాలేజీ హాస్టళ్లను తనికి చేశాడు. హాస్టల్ల ముందు బ్లీచింగ్ పౌడర్ చల్లి, సానిటైజేశాన్ చెపించారు. బాత్రూమ్ లను, కిచెన్ లను తనికి చేశాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లలకు వేడి భోజనం పెట్టాలని శుభ్రంగా పరిసరాలను ఉంచాలని తెలిపాడు ఆయనతో మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు

## ఘనంగా పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం



**జమ్మికుంట, జులై 28 (నినాదం న్యూస్) :**
హుజురాబాద్ పట్టణంలోని ప్రభుత్వ పాఠశాలలో 2004-2005 పదో తరగతి విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా జరిగింది. పట్టణంలోని సాయి రూప ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసుకున్న ఈ కార్యక్రమంలో 2004 పదో తరగతి విద్యార్థులు పాల్గొని సంతోషంతో గడిపారు. అలనాటి జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ అందరు మిత్రులు ఒక దగ్గర కలుసుకొని ఆనందంతో వారి అనుభూతులను పంచుకుంటూ కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేసుకున్నారు. అనంతరం వారికి విద్యాబుద్ధులు నేర్పించిన ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో తమ వంతు పాత్ర పోషించిన మిడి తోటి రాజు తిప్పారపు నాగరాజు బొట్టు అనిల్ ఆలకుంట ఎల్లయ్య జెట్టి నరేష్ నవీన్ గుడిసె శ్రీనివాస్ కుమారస్వామి మధు మిడిదొడ్డి శ్రీలత యాల కిరణ్మయి చొప్పరి స్వప్న సబితా సుమలత కవిత శ్వేత తదితరులు ఉన్నారు.

## మృతుడి కుటుంబానికి స్నేహ సేవ ఫౌండేషన్ చేయూత

**జమ్మికుంట, జులై 28 (నినాదం న్యూస్) :**
వీణవంక మండలం కానిపర్తి గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మరణించిన దర్మల సదానందం కుటుంబానికి స్నేహ సేవ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం అందజేశారు. స్నేహ సేవ ఫౌండేషన్ వ్యవస్థాపకులు మాదిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి మృతడి కుటుంబానికి 26వ వందల రూపాయలు అందించగా మాజీ ఎంపీడీవో ఫౌండేషన్ గౌరవ అధ్యక్షులు తొగరి హనుమయ్య 1500 రూపాయలు ఫౌండేషన్ వర్కింగ్ అధ్యక్షులు జనగాని సుమన్ గౌడ్ వెయ్యి రూపాయలు మాటూరి రమణాచారి 100 కిలోల బియ్యం కాంద్రేగుల ప్రసాద్ 100 కిలోల బియ్యం ఆ కుటుంబానికి అందించినట్లు ఫౌండేషన్ నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌరవాధ్యక్షులు కోడిగుటి బాలరాజు అధ్యక్షులు కొత్తూరు ఇంద్రసేన ఉపాధ్యక్షులు జనగాని సాంబయ్య సహాయ కార్యదర్శి కన్నబోయిన అశోకు కార్యదర్శి దర్మల ప్రతాప్ క్రాంతి వీరస్వామి మాజీ ఉపసర్పంచ్ డబ్బేట అశోక్ తదితరులు పాల్గొన్నారు.



# కరీంనగర్‌కు రూ.1000 కోట్లు తెచ్చే దమ్ముందా..?

- కొట్లాడి తీసుకురా..రాష్ట్ర ప్రభుత్వంపై అవాకులు, చవాకులు మానుకో..
- రాష్ట్ర ప్రభుత్వం తీర్మానం చేస్తే అంత వణుకెందుకు..?
- ఓ పెద్ద ప్రాజెక్టు మంజూరు చేయించు..
- కరీంనగర్ అభివృద్ధికి కృషి చెయ్.. కాంగ్రెస్ పార్టీ కరీంనగర్
- పార్లమెంటరీ ఇంచార్జ్ వెలిచాల రాజేందర్ రావు



పార్లమెంటు ఇంచార్జి వెలిచాల రాజేందర్ రావు కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ ను ప్రశ్నించారు.

**కరీంనగర్, జులై 28(నినాదం న్యూస్ )**
కరీంనగర్ నియోజకవర్గ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం మెడలు వంచి రూ.1000 కోట్లు మంజూరు చేయించే దమ్ము ఉందా.. అని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ ఆదివారం ఆయన మీడియాకు ఒక ప్రకటన విడుదల చేశారు. ఇందులో కేంద్ర మంత్రి బండి సంజయ్ కు కొన్ని ప్రశ్నలు సంధించారు. కరీంనగర్ నియోజకవర్గ పై నిజంగా నీకు ప్రేమ ఉంటే వెయ్యికోట్ల కీలకమైన ప్రాజెక్టు మంజూరు చేయించాలని డిమాండ్ చేశారు. వేలాదిమంది యువతకు ఉపాధి కల్పించాలని సూచించారు. ఇలా చేస్తే కొట్లాడీ తెచ్చారని ప్రజలు భావిస్తారని హితవు పలికారు. ప్రజలు చెల్లిస్తున్న పన్నుల నుంచి పనులు చేస్తే దాన్ని అభివృద్ధి అన్నారని స్పష్టం చేశారు. ప్రజలు చెల్లిస్తున్న 100% పన్నుల నుంచి కేంద్ర ప్రభుత్వం 49 శాతం రాష్ట్రానికి కేటాయిస్తున్నదని తెలిపారు. వీటిని కూడా తమ కేంద్ర ప్రభుత్వమే చెల్లిస్తుందని జబ్బలు చర్చుకోవడం సరైనదిగా లేదని ధ్వజమెత్తారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పీఎం కిసాన్ సమ్మాన్ నిధి, పీఎం ఆవాస్ యోజన, హర్గర్ జల్ యోజన, పీఎం జెన్ ఆరోగ్య యోజన, పీఎం మత్స్య సంపద యోజన, అటల్ బీమా యోజన, పీఎం విశ్వకర్మ యోజనతో పాటు కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ పథకాల కింద కరీంనగర్ నియోజకవర్గంలో 10,000 మంది కైనా చేకూర్చారా చేకూర్చావా అని ప్రశ్నించారు. ఎంతమంది అం దించారో వివరాలు వెల్లడించాలని డిమాండ్ చేశారు. అనేక పథకాలు అమలవుతున్నాయని గొప్పలు చెప్పుకుంటున్నారని, ఆ పథకాలను పేదలకు అందించడంలో కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ పూర్తిగా వైఫల్యం చెందారని మండిపడ్డారు. కేంద్ర బడ్జెట్ లో తెలంగాణకు కేంద్ర ప్రభుత్వం పెద్ద గుండు సున్నా పెట్టిందని, దీన్ని ప్రజలంతా గమనిస్తున్నారని పేర్కొన్నారు. ఒక్క బడ్జెట్ పూర్తయిందని, మరో నాలుగు బడ్జెట్లే మిగిలి ఉన్నాయని, కరీంనగర్ అభివృద్ధికి పెద్ద ఎత్తున నిధులు మంజూరు చేయించాలని డిమాండ్ చేశారు. కరీంనగర్ అభివృద్ధి నిరోధకులుగా మారవద్దని, కేంద్ర మంత్రి పదవిలో ఉన్నారు గనుక ప్రజలకు ఉపయోగపడే అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. అదేవిధంగా మనోహరాబాద్ టు హైదరాబాద్, సిద్దిపేట టు సిరిసిల్ల వేములవాడ , కొత్తపల్లి రైల్వే లైన్ కోసం ప్రయత్నం చేయాలని వెలిచాల రాజేందర్ రావు బండి సంజయ్ కుమార్ కు సూచించారు. రాష్ట్ర అభివృద్ధికి నిర్మాణమైన సూచనలు అందించాలని వెలిచాల రాజేందర్ రావు బండి సంజయ్ కుమార్ కు సూచించారు.

## మల్కాజిగిరి ఎంపీ ఈటెల రాజేందర్‌కు శుభాకాంక్షల వెల్లువ



**జమ్మికుంట, జులై 28 (నినాదం న్యూస్) :**
మల్కాజ్గిరి పార్లమెంటు సభ్యులు మాజీ మంత్రి ఈటల రాజేందర్ వివాహ వార్షికోత్సవ సందర్భంగా హుజరాబాద్ నియోజకవర్గం బిజెపి నాయకులు వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఆదివారం ఈటల రాజేందర్ జమున దంపతుల పెళ్లిరోజు సందర్భంగా హైదరాబాదులో ఈటల ను కలిసి వారికి శుభాకాంక్షలు తెలిపినట్లు స్థానిక బిజెపి నేతలు కొమ్ము అశోక్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా అశోక్ మాట్లాడుతూ పార్లమెంటు సభ్యుడిగా ఎన్నికైన తర్వాత వచ్చిన వివాహ వార్షికోత్సవానికి హుజూరాబాద్ నియోజకవర్గం నుండి ఈటెల అభిమానులు భారీ ఎత్తున తరలి వెళ్లి వారికి శుభాకాంక్షలు తెలపడం జరిగిందని ఆయన అన్నారు. ఈటల రాజేందర్ ఎక్కడ ఉన్న ఆయన హుజరాబాద్ నియోజకవర్గ ప్రజల గుండెల్లో ఉంటాడని వారు ఈ సందర్భంగా తెలిపారు. అభిమానుల ఆనందోత్సవాల మధ్య కేక్ కట్ చేసి మిఠాయిలు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో నాయకులు కొప్పు అశోక్ ఎర్ర వెంకటేష్ తుపాకుల సతీష్ యాదవ్ సంగం సునీల్, చల్లూరు ధనుంజయ్ నారపాక అశోక్ ధనరాజ్ అరవింద్ అజయ్ అంజి తదితరులు పాల్గొన్నారు.

## ట్రాన్స్ కోలో పనిచేస్తున్న వారిని ఆర్టిజన్‌లుగా గుర్తించాలి



**జగిత్యాల,జూలై 28(నినాదం న్యూస్):** తెలంగాణ ట్రాన్స్ కో పని చేస్తున్న అన్మ్యాన్డ్ కార్మికులుగా విధులు నిర్వహిస్తున్న ఐ టి ఐ అర్హత కలిగి ఉన్న 1553 మంది కార్మికులను ఆర్టిజన్ లుగా గుర్తించి, ఉద్యోగ భద్రత కల్పించేందుకు తగు చర్యలు చేపట్టాలని ఆదివారం నాడు కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఒక లేఖ రాశారు. తెలంగాణ రాష్ట్రంలోని ఉత్తర తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ పరిధిలోని ఉమ్మడి వరంగల్, కరీంనగర్, ఆదిలాబాద్, నిజామాబాద్, ఖమ్మం జిల్లాలోని విద్యుత్ సబ్ స్టేషన్ల పరిధిలో రాష్ట్ర వ్యాప్తంగా 2013లో ఐటీఐ అర్హత కలిగి ఉండి, విద్యుత్ స్తంభం ఎక్కే సామర్థ్యం ఉన్న కార్మికులు 1607 మందిని అన్మ్యాన్డ్ కార్మికులుగా నియమించారని పేర్కొన్నారు. అనంతర కాలంలో అందులో కొందరు విధి నిర్వహణలో మరణించినప్పటికి ఇంకను టి ఎస్ ఎన్ పి డి సి పరిధిలో 1553 మంది కార్మికులుగా విధులు నిర్వహిస్తున్నారన్నారు. విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండ, విద్యుత్ సమస్యలు సత్వర పరిష్కారంలో ఫ్యూజ్ ఆఫ్ కాల్, బ్రేక్ డౌన్, 11 కెవి. 33 కెవి లైన్లలో లోపాలు సవరిస్తూ, లూజ్ వైర్లు సరిచేస్తూ, చెట్ల కొమ్మలు కొట్టేయడం వంటి అన్ని పనులు చేస్తూ, 24 గంటలు వినియోగదారులకు అందుబాటులో ఉంటూ సేవలందిస్తున్నారన్నారని వెల్లడించారు. విధి నిర్వహణలో కొంతమంది విద్యుదాఘాతంలో మృతిచెందగా, మరికొంతమంది ప్రమాదాల బారినపడి శాశ్వత అంగవైకల్యంతో బాధపడుతున్నారని అన్నారు. 24గంటలు విధులు నిర్వహిస్తున్నప్పటికి కేవలం రూ.11,731 వేతనం చెల్లిస్తుండగా, వివిధ జిల్లాల్లో వేతానాల చెల్లింపుల్లో వ్యత్యాసంతో సైతం చాలీచాలని వేతనాలతో కార్మికులు దుర్భర జీవితం గడుపు తున్నారన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని విద్యుత్ పంపిణీ సంస్థల్లో ఒకే రకమైన విధులు నిర్వహిస్తున్న కార్మికులకు వేర్వేరుగా పరిగణిస్తూ, ఉద్యోగ భద్రత కల్పించకపోవడంతో పాటు లో పోల్ టు పోల్ వర్కర్లను ఆర్టిజన్ లుగా గుర్తించి సంస్థ పరిధిలో అర్హత కలిగి ఉండి, కార్మికులుగా విధులు నిర్వహిస్తున్న వారిని ఆర్టిజన్ ల గుర్తించకపోవడం బాధాకరమని అన్నారు. విద్యుత్ సబ్ స్టేషన్లలో ఉద్యోగ విరమణ చేసిన ఉద్యోగులకు రూ.25000 వేతనం చెల్లిస్తూ, కొనసాగిస్తున్న నేపథ్యంలో అర్హత కలిగి ఉండి, క్షేత్రస్థాయిలో విద్యుత్ పంపిణీలో సమస్యలు తలెత్తకుండా, సత్వరమే విద్యుత్ సమస్యలు పరిష్కరించడంలో కీలక పాత్ర పోషిస్తున్న 1553మంది కార్మికులను ఆర్టిజన్ లుగా గుర్తించి, తెలంగాణ రాష్ట్రంలోని సంస్థల్లోని కార్మికులను ఆర్టిజన్ లుగా గుర్తించినట్లుగా విద్యుత్ పంపిణీ సంస్థల్లో పనిచేస్తున్న కార్మికులను సైతం ఆర్టిజన్ లుగా గుర్తించి, ఉద్యోగ భద్రత కల్పించేందుకు తగు చర్యలు చేపట్టాలని సిఎం రేవంత్ రెడ్డికి రాసిన లేఖలో జీవన్ రెడ్డి సూచించారు.

## పోలీసు మిత్రుల ఆత్మీయ సమ్మేళనం

- 35 ఏళ్ల సర్వీస్ తర్వాత ఒకచోట చేరిన మిత్రులు



**జగిత్యాల,జూలై 28(నినాదం న్యూస్):** పోలీసు మిత్రుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం నాడు జగిత్యాల పట్టణంలోని పొన్నాల గార్డెన్లో ఉల్లాసంగా.. ఉత్సాహంగా సాగింది. దాదాపు 35 ఏళ్లు పూర్తి చేసుకుని వివిధ జిల్లాల్లో పోలీస్ డిపార్టుమెంట్ లో విధులు నిర్వహిస్తున్నారు. అందులో కొందరు ఉన్నత అధికారులుగా పదోన్నతులు పొందగా ఒకరిద్దరు నక్సల్స్ పేల్చిన మందుపాతర, ఎన్ కౌంటర్ లలో అసువులు బాయగా, దీర్ఘకాలిక వ్యాధులతో మరికొందరు మరణించారు. వీరిలో కొందరు పదవీ విరమణ చేసిన వారు కూడా ఉన్నారు. సరిగ్గా 35 సంవత్సరాల పదవీకాలం పూర్తి చేసుకొని ఒకచోట చేరి ఆత్మీయ సమ్మేళనం నిర్వహించుకునుటకు ఆదివారం జగిత్యాల జిల్లా కేంద్రం వేదికయ్యింది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో 1989వ సంవత్సరానికి చెందిన పోలీస్ బ్యాచ్ 35 సంవత్సరాల సర్వీస్ పూర్తిచేసుకొని నేటి కార్యక్రమం ద్వారా 36 వ సంవత్సరం లోకి అడుగుపెట్టిన శుభ సందర్భంగా జగిత్యాల జిల్లా 1989 పోలీస్ బ్యాచ్ లోని జగిత్యాల డిఎస్బి లో విధులు నిర్వహిస్తున్న ఏఎస్సై రాజేషుని. శ్రీనివాస్, ఇంటెలిజెన్స్ హెడ్ కానిస్టేబుల్ వావిలాల గంగాధర్, కోరుట్ల ఎస్బి హెడ్ కానిస్టేబుల్ రషీద్, గొల్లపల్లి ఎస్బి హెడ్ కానిస్టేబుల్ బోయిని శ్రీనివాస్ ల ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని పొన్నాల గార్డెన్స్ లో ఆదివారం పోలీస్ మిత్రుల ఆత్మీయ సమ్మేళనంను నిర్వహించుకున్నారు. మొదట తమ తోటి మిత్రులు వివిధ సందర్భాలలో మరణించిన వారికి రెండు నిముషాలు మౌనం పాటించి నివాళులు అర్పించారు. అనంతరం ఉన్నత అధికారులుగా పదోన్నతులు పొందిన అదే బ్యాచ్ కు చెందిన జగిత్యాల ట్రాఫిక్ ఎస్సై రామచంద్రం, జగిత్యాల ఎస్సై సుధీర్ రావు, ఏఎస్సై లు అంజయ్య, కర్ణాకర్, కమటం మల్లయ్య తోసహ పలువురిని పుష్పగుచ్చం అందించి శాలువాలతో ఘనంగా సన్మానించి జ్ఞాపికలు అందజేశారు. అనంతరం 35 సంవత్సరాల సుదీర్ఘ అనుభవాలను సుఖ సంతోషాలను వారు ఒకరినొకరు పంచుకొని ఆనందంగా గడిపారు. అనిర్వచనీయమైన ఆనందాన్ని స్వంతం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో దాదాపు 50మంది 1989 బ్యాచ్ పోలీస్ మిత్రులు పాల్గొన్నారు.

## ఊర పండుగలో పాల్గొన్న ఎమ్మెల్యే ధన్ పాల్



**నిజామాబాద్ ప్రతినిధి, జులై 28 (నినాదం న్యూస్) :**
ఇందూరు నగరంలోని ఊర పండుగ సందర్భంగా నగర అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్త గ్రామ దేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్త మాట్లాడుతూ వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు పండి ప్రజలు ఎటువంటి రోగాల బారిన పడకుండా ఉండాలని ఆకాంక్షించారు. గ్రామ దేవతలు నగర ప్రజలను చల్లగా చూడాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బిజెపి కార్పొరేటర్లు, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రామచంద్రపూర్ కాలనీలో ఘనంగా పోచమ్మ బోనాలు



**కరీంనగర్, జులై 28(నినాదం న్యూస్):**
పోచమ్మ తల్లి బోనాలను ఘనంగా జరుపుకున్న రామచంద్రపురం కాలనీ వాసులు ఈరోజు ఉదయం 11 గంటలకు కాలనీవాసులు మహిళలు తమ కుటుంబ సభ్యులతో కలిసి భక్తిశ్రద్ధలతో పోచమ్మ తల్లికి బోనాలను సమర్పించడం జరిగింది ఈ కార్యక్రమంలో 13వ డివిజన్. కార్పొరేటర్ చొప్పరి జయ శ్రీ వేణు కాలనీవాసులు గుడిపాటి రమణారెడ్డి,సుతారి శ్రీనివాస్ ఇంద్రసేనారెడ్డి, భూపతి జగన్ రెడ్డి, నీలం అభిలాష్ రెడ్డి,రెడ్డి కోట మధుకర్ రెడ్డి, మండల సురేందర్ రెడ్డి,దామోదర్,కొత్త మహేందర్ రెడ్డి, నీలా మహేందర్ రెడ్డి, మల్లారెడ్డి, తిరుపతి రెడ్డి,నాగరాజు బొల్లి మురళి,మల్లేశం, నారాయణరెడ్డి, అనిత మంజుల. మమత లావణ్య, కవిత,సంగీత,పద్మ,భారతి,శోభ మౌనిక, డాక్టర్ పద్మ భూమయ్య, స్వప్న పాల్గొన్నారు.

## దీక్ష సేవా సమితి ఆర్థిక సహాయం

**కోరుట్ల జులై 28( నినాదం న్యూస్):**
కోరుట్ల పట్టణానికి చెందిన ఇందూరి నర్సింహచారి అనే నిరుపేద యువకుడు ఇటీవల అకాల మృతి చెందగా బాధిత కుటుంబానికి గజం శంకర్ ఆధ్వర్యంలో హనుమాన్ దీక్ష సేవ ఆధ్వర్యంలో కుటుంబానికి చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మృతుని ఆర్థిక పరిస్తులు తెలుసుకొని దీక్ష సభ్యుల కు తెలియజేయగా వారు స్పందించి మృతుని కుటుంబానికి 40 వేల రూపాయల డబ్బులతో పాటు జై హనుమాన్ దీక్ష సేవా సమితి నుండి 10 వేలు కలిపి మొత్తం 50 వేల రూపాయలను బాధితుడి చెల్లెలు పేరు మీద బ్యాంకులో డిపాజిట్ చేసి అండగా నిలిచారు.

# దేవుడు వరమిచ్చినా పూజారి అడ్డు...?

- ఇకనైనా రెవెన్యూ అధికారుల నిర్లక్ష్యం వీడేనా?
- గత ప్రభుత్వంలో ఇల్లు ఇచ్చినా ఈ ప్రభుత్వంలో పట్టించుకునే నాధుడే లేడు
- ఇంటి నిర్మాణానికి పర్మిషన్ ఇచ్చిన కేసముద్రం మండల ఎమ్మార్వో మళ్లీ ఆపడంలో మతలాబ్ ఏంటి?



**కేసముద్రం, జూలై 28, (నినాదం న్యూస్):**
గత ప్రభుత్వం దశాబ్ది ఉత్సవం లో భాగంగా కేసముద్రం మండలానికి చెందిన కేసముద్రం విలేజ్, కేసముద్రం స్టేషన్ భూక్యా రామ్ తండ ఈ మూడు గ్రామపంచాయతీలకు చెందిన నిరుపేద ప్రజలకు గత ప్రభుత్వం 45 మందికి ఇంటి స్థలాలుకేటాయించి పట్టాలు ఇచ్చింది. ఆ తరువాత అసెంబ్లీ ఎలక్షన్లో టిఆర్ఎస్ ప్రభుత్వం ఓడిపోయి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడంతో స్థానిక మండల కాంగ్రెస్ పార్టీ రాజకీయ నాయకులు వారి పలుకుబడితో గత ప్రభుత్వంలో ఇంటి స్థలము పొందిన లబ్ధిదారులను అడుగడుగు ఇబ్బందులకు గురి చేయడం జరిగింది. ఆ సందర్భంలో లబ్ధిదారులు తిరిగి తెలంగాణ రాష్ట్ర లోకాయుక్త ఆశ్రయించగా కోర్టు ఆదేశాల అనుసారం కేసముద్రం మండల ఎమ్మార్వో 13-06-2024 రోజున ఇంటి స్థలము పొందిన లబ్ధిదారులకు పొజిషన్ అలాట్మెంట్ చేసి ఇంటి నిర్మాణ అనుమతులు మంజూరు చేయడం జరిగింది. లబ్ధిదారులు తమ కేటాయించిన ఇంటి స్థలంలో తమ ఇంటి నిర్మాణ పనులను ప్రారంభించుకోవడం జరిగింది. ఇదంతా గమనిస్తున్న కాంగ్రెస్ పార్టీ రాజకీయ నాయకులు తమ పార్టీ కార్యకర్తలకు దక్కకుండా టిఆర్ఎస్ పార్టీకి చెందిన కార్యకర్తలు తీసుకున్నారని ఉద్దేశంతోటి స్థానిక మహబూబాబాద్ ఎమ్మెల్యే కి ఫిర్యాదు చేయడం జరిగింది. ఇట్టి విషయంలో ఎమ్మెల్యే కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లడంతో తిరిగి ఇంటి నిర్మాణ పనులు ఆపివేయవలసిందిగా కేసముద్రం మండల ఎమ్మార్వో లబ్ధిదారులకు ఆదేశాలు జారీచేసి నోటీసు బోర్డు పెట్టడం జరిగింది. దీనితో ఇంటి నిర్మాణాలు ప్రారంభించిన లబ్ధిదారులు లబోదిబోమంటూ రోడ్ ఎక్కడ జరిగింది. తాము లక్షలు డబ్బులను అప్పులు తెచ్చి, బంగారాన్ని తాకట్టు పెట్టి ఇంటి నిర్మాణాన్ని ప్రారంభించుకుంటే మమ్ములని రాజకీయ పలుకుబడి ఉన్న కాంగ్రెస్ నాయకులు మా ఇంటి నిర్మాణాన్ని ఆపడం ఏంటి అని లబోదిబోమంటూ మొత్తుకుంటున్నారు. ఇకనైనా కేసముద్రం మండల ఎమ్మార్వో,మహబూబాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే మురళి నాయక్,మరియు జిల్లా కలెక్టర్ ఈ నిరుపేదలకు పంపిణీ చేసిన ఇంటి స్థలంలో వారికి ఇంటి నిర్మాణం చేసుకునేలా వారికి న్యాయం చేయాలని కోరుకుంటున్నారు. లేకపోతే లబ్ధిదారులు వారికి ఆత్మహత్యలే శరణ్యం అని వారు వాపోయారు. బాధ్యత కుటుంబ సభ్యులు భూక్యా రమేష్, జాటోత్ యాకుబ్,బోడ విజేందర్, జాటోత్ వల్య,వాంకుడోతు వెంకన్న ,లకావత్ నరేష్ వాంకుడోతు భోజ్య, జాటోత్ వెంకన్న. తదితరులు పాల్గొన్నారు

## మృతుల కుటుంబాలను పరామర్శించి, బియ్యం అందజేత

**-మాజీ సర్పంచ్ గంట సంజీవరెడ్డి**



**కేసముద్రం జులై 28 (నినాదం న్యూస్):**
ఇటీవల కల్వల గ్రామంలో అనారోగ్యంతో మరణించిన కత్రోజు సోమయ్య, చెక్కల పూలమ్మ, రామిలి, ఆరేపు సోమయ్య ల కుటుంబాలను కల్వల గ్రామ మాజీ సర్పంచ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు గంట సంజీవరెడ్డి పరామర్శించి, కుటుంబానికి 50 కేజీల బియ్యాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గండి శ్రీనివాస్, పెరుమాండ్ల ఎల్లా గౌడ్, గంట బాలకృష్ణ రెడ్డి, కొంతం శ్రీనివాస్, భూక్య మాల్సూర్, బొడ్డు బిక్షం, ఓరుగంటి శ్రీనివాస్, మార్గం యాదగిరి, శేఖర్ రెడ్డి, పోడేటి దినేష్, చిలుకూరి రాజు, కొంతం శరత్, చింతనూరి రాజయ్య, శ్రీను, సమ్మయ్య, వీరస్వామి, శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

## పోచమ్మ బోనాలు సంస్కృతి సంప్రదాయాలకు ప్రతిరూపం

**-ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, మున్సిపల్ చైర్పర్సన్ అడువాల జ్యోతి**



**జగిత్యాల,జూలై 28(నినాదం న్యూస్):**
పోచమ్మ బోనాలు తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతిరూపమని మున్సిపల్ చైర్ పర్సన్ అడువాల జ్యోతి అన్నారు.మహాలక్ష్మి నగర్ లో పోచమ్మకు బోనాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రతీ ఇంటి నుంచి బోనాన్ని ఎత్తుకొని మహిళలు ఆలయానికి బయల్దేరారు. అనంతరం అమ్మవారికి నైవేద్యాన్ని సమర్పించారు. చైర్ పర్సన్ మాట్లాడుతూ వర్షాలు బాగా కురిపించి ప్రజలు సుఖసంతోషాలతో వర్ధిల్లేలా చూడాలని బోనాల నైవేద్యాన్ని సమర్పించారు.ఈ కార్యక్రమంలో కుల సంఘ నాయకుల పాల్గొన్నారు. కాగా ఈ వేడుకల్లో జగిత్యాల కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం

**మల్యాల ,జూలై 28 (నినాదం న్యూస్) :**



మల్యాల మండల కేంద్రంలోని బీసీ కాలనీకి చెందిన బెక్కెం లక్ష్మి అనే మహిళ ఆదివారం ఉదయం అకస్మాత్తుగా మరణించడంతో చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం 5 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు. పది రోజుల క్రితం పెద్దపులి వేషం వేసిన లక్ష్మి కుమారుడు లక్ష్మణ్ గుండెపోటుతో మరణించగా ఆదివారం లక్ష్మి మృతి చెందడంతో కుటుంబంలో విషాదం నెలకొంది. ఎమ్మెల్యే పంపించిన ఆర్థిక సహాయాన్ని కాంగ్రెస్ పార్టీ మల్యాల మండల శాఖ అధ్యక్షులు దొంగ ఆనందరెడ్డి మృతురాలి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు బత్తిని శ్రీనివాస్ గౌడ్ , ఎండి ఇమామ్, వీరబత్తిని ప్రతాప్,మ్యాక లక్ష్మణ్ ,అగంతపు వంశీ, శనిగారపు తిరుపతి , తాళ్ల హరినాథ్ ,కట్కూరి ప్రశాంత్, నల్లాల సాయి ,కోటపల్లి బాబు తదితరులు ఉన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక చేయూత..

**జమ్మికుంట, జులై 28 (నినాదం న్యూస్):**



కులవృత్తిని దైవంగా భావిస్తూ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పొట్టకూటి కోసం తాటి చెట్లు ఎక్కుతూ జీవనోపాధి పొందుతున్న గౌడన్న లకు ప్రమాదవశాత్తు ఏదైనా జరిగితే వారిని వెంటనే ప్రభుత్వం ఆదుకోవాలని సర్వాయి పాపన్న గీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు ముత్యం శంకర్ గౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు.వృత్తి రీత్యా తాడిచెట్లు ఎక్కి జీవనం సాగించే గౌడ కులస్తులు నిత్యం ప్రమాదాలు జరగడం కొంత బాధ కలిగిస్తుందని,ఇటీవల జమ్మికుంట మండల పరిధిలోని మడిపల్లి గ్రామంలో మాచర్ల నాగేశ్వర్ గౌడ్ మృతి తీవ్ర బాధను కలిగించిందని,వారికి అండగా నిలవాలని సర్వాయి పాపన్న గీత కార్మిక సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో వారి కుటుంబానికి 5000 రూపాయల ఆర్థిక సహాయాన్ని చేశారు.ప్రభుత్వం వెంటనే వారి కుటుంబానికి 10 లక్షల రూపాయల ఆర్థిక సహాయాన్ని చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి దొమ్మటి రాజమల్లు గౌడ్,జమ్మికుంట మండల అధ్యక్షుడు పూదరి విజయ్ గౌడ్,వీణవంక మండల అధ్యక్షుడు తిప్పని సమ్మయ్య గౌడ్,ఇల్లంతకుంట మండల అధ్యక్షుడు మోటాపోతుల దేవేందర్ గౌడ్,వీరస్వామి గౌడ్,సాంబయ్య గౌడ్,ఐలయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## చినుకు పడితే రోడ్డంతా చిత్తడే

**వెల్గటూర్, జూలై 28 (నినాదం న్యూస్):**



మండల కేంద్రానికి కూతవేటు దూరంలోనే ఉంది ఆ గ్రామం.. జిల్లా కేంద్రానికి వెళ్లే రహదారిని ఆనుకుని ఉంది ఆ గ్రామం.. కానీ ఆ గ్రామం కనీస మౌలిక సదుపాయాల లేమితో కొట్టుమిట్టాడుతోంది. మండలంలోని వెంకటాపూర్ గ్రామంలో అంతర్గత రహదారులు అధ్వానంగా తయారయ్యాయి.జగిత్యాల వెళ్లే రోడ్డు వద్ద బస్ స్టాప్ నుండి గ్రామంలోకి వెళ్లే ప్రధాన రహదారి ఏళ్ల తరబడి మట్టి రోడ్డుగానే కొనసాగుతోంది. చిన్నపాటి చినుకు పడితేనే బురదమయంగా మారి వాహనదారులకు, బాటసారులకు తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తుంది.భారీ వర్షాల కారణంగా మట్టి రోడ్డు గుండా గుంతల్లో నీరు చేరి వాహనదారులు ప్రమాదాల భారిన పడుతున్నారు.భారీ వర్షాల కారణంగా రోడ్డు మొత్తం బురధమయం కావడంతో రహదారి గుండా వెళ్లే ప్రజలకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి.గత తెరాస ప్రభుత్వ హయాంలో మొన్నటి శాసనసభ ఎన్నికలకు ముందు మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ 2023 అక్టోబర్ 8వ తేదీన సిఆర్ఆర్ నిధులు ఒక కోటి 40 లక్షల రూపాయలు అంచనా విలువతో జగిత్యాల రోడ్డు నుండి గ్రామపంచాయతీ కార్యాలయం మీదుగా ప్రభుత్వ పాఠశాల వరకు నూతన రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు.తదనంతరం ఎన్నికల కోడ్ అమలులోకి రావడంతో నూతన రోడ్డు నిర్మాణం శంకుస్థాపనకే పరిమితమైంది. అధికారులు,పాలకులు తమ ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని త్వరితగతిన నూతన రోడ్డు నిర్మాణం చేపట్టాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# అన్యాక్రాంతమైన ప్రభుత్వ భూములను కాపాడేది ఎవరు?

- కోట్ల రూపాయల విలువైన ప్రభుత్వ భూమిని కబ్జా చేసిన పట్టించుకోరా.?
- ప్రభుత్వ భూమి అన్యకాంతం లో అధికారుల వాటా ఎంత.?
- రెవెన్యూ లో అవినీతి తిమింగలాలు.? రికార్డులు మార్చిన వైనం
- కలెక్టర్ స్పందించేనా? ప్రభుత్వ భూమిని కాపాడే నా. ?



**జమ్మికుంట, జులై 28 (నినాదం న్యూస్) :**
జిల్లాలోనే అతిపెద్ద మున్సిపాలిటీగా పేరుపొందిన జమ్మికుంటలో భూ కబ్జాదారులు రోజురోజుకు పెరిగిపోతున్నారు. విలువైన ప్రభుత్వ భూమితో పాటు ప్రైవేట్ భూములను సైతం భూ భకాసురులు కోట్ల రూపాయల విలువైన భూములను కబ్జా చేసి కోట్లకు పడగలెత్తుతున్నారు. మున్సిపల్ పరిధిలోని సర్వే నెంబర్ 629,887, 286 తోపాటు పలు ప్రభుత్వ భూములలో కోట్లాది రూపాయల విలువైన భూములను కబ్జాలు చేసి అధికారులకు లంచాలు అందజేసి అక్రమంగా ధరణిలో ఎక్కించుకొని ఈ స్థలం మాదే అంటూ దౌర్జన్యాలకు దిగుతున్న సందర్భాలు అనేకం కనబడుతున్నాయి. గతంలో జమ్మికుంట తహసిల్దార్ కార్యాలయంలో పనిచేసిన కొంతమంది సిబ్బంది భూ కబ్జాదారుల కు సహకరించి రికార్డులను సైతం మార్చిన వైనం ఇక్కడ అప్పటి అధికారుల అండదండతో కిందిస్థాయి సిబ్బంది కూడా భూ భకాసురులకు సహకరించినట్లు స్పష్టమైన ఆధారాలు కనబడుతున్నాయి. ప్రభుత్వం మారిన కొంతమంది ప్రజాప్రతినిధుల పద్ధతులు మాత్రం మారడం లేదు. అధికారం ఉన్నప్పుడు కబ్జాలు చేసిన నాయకులు అధికారం కోల్పోయాక కూడా వారి ఆగడాలు ఆగడం లేదు. ప్రభుత్వ స్థలం కనబడితే చాలు కబ్జా చేసే వరకు వారు నిద్రపోవడం లేదు. జమ్మికుంట మున్సిపల్ పరిధిలో కోట్లాది రూపాయలను విలువైన భూమిలో అప్పటి రాజకీయ నాయకుల అండదండతో కొంతమంది అధికారుల సహకారంతో కోట్లాది రూపాయల విలువైన భూములను అక్రమార్గాన ఇంటి నెంబర్లు తీసుకొని ధరణిలో ఎక్కించుకొని ఈ స్థలం మాదే అంటూ అమ్మకాలు కొనసాగిస్తున్నారు. అంతేకాకుండా కొన్ని ప్రైవేటు స్థలాలను సైతం అప్పటి ప్రజాప్రతినిధులు ధరణి లోని లోపాలను వారికి అనుకూలంగా మార్చుకొని అక్రమ కబ్జాలకు పాల్పడుతున్నారు. సర్వే నెంబర్ 629లో 6 ఎకరాల ప్రభుత్వ భూమి ఉందని స్థానిక తహసిల్దార్ తెలిపినప్పటికీ ఆ భూమి కోర్టు వివాదం లో ఉందని అందులో మేము ఏమి చేయలేమని చేతులెత్తేయడం విస్మయానికి గురిచేసింది. దీనిపై దళిత సంఘాలు స్థానిక ఎమ్మార్వో కు దరఖాస్తు చేసిన ఫలితం శూన్యం. కోట్లాది రూపాయల విలువైన భూమి అన్యాక్రాంతమవుతున్న అధికార ప్రతిపక్ష పార్టీల నాయకులు కనీసం స్పందించకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. ఒకప్పుడు ఇదే స్థలంపై ఇప్పటి అధికార పార్టీ నాయకులు అప్పటి ప్రతిపక్ష నేత మీడియా సమావేశం ఏర్పాటు చేసి మరి ఆ స్థలాన్ని కాపాడాలని చూసి నేడు అధికారంలోకి వచ్చిన తర్వాత స్పందించకపోవడం హాస్యాస్పదంగా ఉందని స్థానికులు అంటున్నారు. గతంలో కరీంనగర్ సిపి కబ్జా దారులను పిలిచి మందలిచ్చినప్పటికీ కొన్ని రోజులు సైలెంట్ గా ఉన్న వాళ్లు మళ్లీ తమ దందాను సెటిల్మెంట్లను మొదలుపెట్టారు. ఇలాంటి నాయకులకు కొంతమంది అధికారులు సహకరిస్తూ ప్రభుత్వ భూములను కాజేస్తున్నారు. సర్వేనెంబర్ 629 లో ఉన్న ఆరు ఎకరాల ప్రభుత్వ భూమిని కాపాడాలని దళితులు నిరసన వ్యక్తం చేసిన కనీసం స్పందించడం లేని అధికారులను చూస్తుంటే ఈ వ్యవహారంలో ఎవరి వాటా ఎంత అనేది అంతుచిక్కడం లేదు. ఈ ప్రభుత్వ భూమిపై అధికారులు స్పందించకపోతే కరీంనగర్ కలెక్టరేట్ ముందు చేయడానికి సన్నద్ధమవుతున్నట్లు సమాచారం. కలెక్టర్ స్పందిస్తే తప్ప ప్రభుత్వ భూములకు న్యాయం జరిగేటట్టు కనబడడం లేదు. ప్రభుత్వ భూముల కబ్జా విషయంలో అప్పటి ప్రజాప్రతినిధుల పాత్ర బలంగా ఉందని ఒక్కొక్కరు తమ ఇష్టం వచ్చినట్లు ఆక్రమించుకొని బినామీల పేరుమీద రిజిస్ట్రేషన్ చేసుకున్నట్లు జోరుగా చర్చ జరుగుతుంది. అధికారులు స్పందించి వీటిపై సమగ్ర విచారణ జరిగితే విస్తుపోయే నిజాలతో పాటు కోట్లాది రూపాయల ప్రభుత్వ భూమి ప్రజలకు దక్కుతుంది.

## నిరుపేదల నివేషణ స్థలంలో డంపింగ్ యార్డ్



**జమ్మికుంట, జులై 28 (నినాదం న్యూస్):**
జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని ఆటోనగర్ సమీపంలో సర్వే నంబర్ 275, 76, 77, 78 లో 2006 సంవత్సరంలో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం సుమారు 300 ల నిరుపేద కుటుంబాలకు నివేషణ స్థలం మంజూరు చేసి పట్టాలు ఇచ్చింది. ఈ స్థలాలలో కొంతమంది ఆర్థిక స్తోమత కలిగిన వారు నిర్మాణాలు చేపట్టారు. స్తోమత లేని వారు జమ్మికుంటలో కిరాయిలలో జీవనం కొనసాగిస్తున్నారు. ఇదిలా ఉండగా గత బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన డంపింగ్ యార్డ నిర్మాణంలో భాగంగా నిరుపేదలకు పంపిణీ చేసిన నివేషణ స్థలాలను ఆక్రమించి ఆ స్థలంలో డంపింగ్ యార్డ్ నిర్మించి చెత్తను పారబోస్తున్నారు. విషయం తెలుసుకున్న సదరు బాధితులు అప్పటి బిఆర్ఎస్ ప్రభుత్వంలోని ప్రజా ప్రతినిధులు, అధికారుల చుట్టూ చెప్పులు అరిగేలా తిరిగిన ఎవరూ పట్టించుకోకపోగా, చీదరింపులకు గురయ్యామని తెలిపారు. ఈ సందర్భంగా నివేషణ స్థలాలు కోల్పోయిన పలువురు బాధితులు మాట్లాడుతూ 2006లో నిరుపేదలకు కేటాయించి ఇళ్ల స్థలాలు మంజూరు చేసింది. నేడు మళ్లీ నిరుపేదల సంక్షేమం కోరే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. కాబట్టి మాపై దయతలచి ఇక్కడినుండి డంపింగ్ యార్డ్ ను తక్షణమే తరలించాలి, మా నివేషణ స్థలాలు మాకు అప్పగించి న్యాయం చేయాలి లేనియెడల ఇక్కడే మేము టెంటు వేసుకొని నిరాహార దీక్షకు దిగుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో నాగిశెట్టి వెంకటేశ్వర్లు, చిట్టి పెద్దులు, ఎస్ సమ్మయ్య, శంకర్, అనిల్, గూడపు రమా, రాజలక్ష్మి, కనకం సరోజన, మల్లీశ్వరి, చిట్యాల విజయలక్ష్మి, ఇల్లందుల శారద పాల్గొన్నారు.

## బడ్జెట్‌లో కాకతీయ యూనివర్సిటీకి నిధులు పెంపు పట్ల హర్షం



**జమ్మికుంట, జూలై 28 (నినాదం న్యూస్):**
తెలంగాణ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు బట్టి విక్రమార్క ఇటీవల శాసనసభలో ప్రవేశపెట్టిన తెలంగాణ రాష్ట్ర బడ్జెట్ లో విద్యా శాఖకు రూ. 21,292 కోట్లు కేటాయించారు. గత ప్రభుత్వం విద్యారంగాన్ని నిర్లక్ష్యం చేస్తే ఈ ప్రభుత్వం విద్యకు అధిక ప్రాధాన్యత ఇవ్వటం విద్యాదికులకు మరింత సంతోషం కలిగింది. ఈ కేటాయింపుల్లో యూనివర్సిటీలలో మౌలిక వసతుల కల్పన కోసం 500 కోట్లు కేటాయించారు. వాటిలో తెలంగాణలో ఉస్మానియా యూనివర్సిటీ తరువాత రెండవ పెద్ద యూనివర్సిటీగా ఉండి దక్షిణాది తెలంగాణ గ్రామీణ ప్రాంత విద్యార్థినీ, విద్యార్థులకు కల్పవృక్షంగా ఉన్న కాకతీయ యూనివర్సిటీకి 135 కోట్లు కేటాయించటం హర్షణీయమైన కాకతీయ యూనివర్సిటీ అర్థశాస్త్ర విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ తడికమళ్ళ శేఖర్ సంతోషం వ్యక్తం చేశారు. గత ప్రభుత్వంలో కాకతీయ యూనివర్సిటీకి కేవలం 96 కోట్లు మాత్రమే కేటాయించి చేతులు దులుపుకున్నారు. ఈసారి బడ్జెట్ లో అధిక నిధులు కేటాయించడం వల్ల యూనివర్సిటీ అధికారులు ఈ నిధులను యూనివర్శిటీ లో మౌలిక వసతుల కల్పనకు, విద్యార్థులకు మెరుగైన ఆధునిక విద్య వసతులను కల్పించడానికి వినియోగించి, స్థానిక ప్రజాప్రతినిధుల ద్వారా మరిన్ని నిధులను సమీకరించి వాటిని యూనివర్సిటీ అభివృద్ధికి వినియోగించాలని డాక్టర్ శేఖర్ అభిప్రాయపడ్డారు.

## తొలగించని చెత్తతో దోమల బెడద

- చెత్తను తీస్తారా దోమల తో చావమంటారా
- ఆవేదన వ్యక్తం చేస్తున్న పట్టణ ప్రజలు



**జమ్మికుంట, జూలై 28 (నినాదం న్యూస్) :**
జమ్మికుంట పట్టణంలోని పాత వ్యవసాయ మార్కెట్ గేటు ప్రక్కన పేరుకుపోయిన చెత్తతో అవార్డు ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఒకవైపు పేరుకుపోయిన చెత్త దానితోపాటు వరసగా పడుతున్న వర్షాలతో అక్కడ దుర్గంధం వెదజల్లుతూ ఉండగా మరోవైపు దోమలతో ఇబ్బందులు పడుతున్నామని స్థానిక ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పట్టణంలో చాలా చోట్ల నీరు నిల్వ ఉండడంతో దోమల బెడద ఎక్కువగా ఉంటుందని అంతర్గత రోడ్ల విషయంలో మున్సిపల్ అధికారులు అశ్రద్ధ చేయడం వల్ల రోగాల బారిన పడాల్సి వస్తుందని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. మున్సిపల్ పరిధిలోని అంతర్గత రోడ్లలో పెద్ద పెద్ద గుంతలు ఏర్పడి వర్షం నీరు నిలిచి దోమల బెడద ఎక్కువగా తయారైందని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు స్పందించి పాత మార్కెట్ ఏరియా లైబ్రరీ దగ్గర ఉన్న రహదారులను చూసి కనీసం తాత్కాలిక మరమ్మత్తులు అయినా చేయాలని ప్రజలు కోరుకుంటున్నారు. మున్సిపాలిటీలో ఉన్న సమస్యలపై పాలకవర్గ స్పందించాలని రాబోయే వర్షాకాలం దృష్టిలో పెట్టుకొని ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాల్సిన బాధ్యత వారికి లేదా అని ప్రజల ప్రశ్నిస్తున్నారు.

## మొక్కలు ప్రాణ కోటికి జీవనాధారం



**జమ్మికుంట, జులై 28 (నినాదం న్యూస్) :**
మొక్కలు ప్రాణకోటికి జీవనాధారం అని మొక్కలు నాటడం ప్రతి ఒక్కరి బాధ్యత అని జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కల్లపల్లి రాజేశ్వరరావు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకొని నిర్వహిస్తున్న హరితహారం లో భాగంగా జమ్మికుంట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో చేపట్టిన మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఆదివారం పిఎసిఎస్ చైర్మన్ పొన్నగంటి సంపత్ ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కలపల్లి రాజేశ్వరరావు మాట్లాడుతూ, సొసైటీ ఆధ్వర్యంలో 2000 మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రారంభించడం సంతోషంగా ఉందని ఆయన అన్నారు. రాబోయే తరానికి మనము స్వచ్ఛమైన గాలిని అందించాలనే సదుద్దేశంతో ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం గొప్ప విషయం అని ఆయన అన్నారు. చెట్లను పెంచడం వలన ఆక్సిజన్ కొనుక్కోవలసిన అవసరం రాదని స్వచ్ఛమైన గాలి కావాలంటే చెట్లను పెంచాలని ఆయన సూచించారు. పిఏసిఎస్ చైర్మన్ సంపత్ మాట్లాడుతూ, మనిషికి గాలి నీరు ఎంతో అవసరమని స్వచ్ఛమైన గాలి కొరకు కచ్చితంగా మొక్కలను నాటి పెంచాలని ఆయన అన్నారు. మొక్కలను నాటే కార్యక్రమాన్ని ఒక యజ్ఞంల తీసుకోవాలని నాటిన ప్రతి మొక్కను సంరక్షించాల్సిన బాధ్యత మనదే అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ తిరుపతిరెడ్డి డి సి ఓ రామాంజనేయ స్వామి సొసైటీ డైరెక్టర్లు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జగిత్యాలలో వన మహోత్సవం

**జగిత్యాల,జూలై 28(నినాదం న్యూస్):** జగిత్యాల పట్టణంలోని మిషన్ కాంపౌండ్ గల సిఎస్ఐ వెస్లీ చర్చి ఆవరణలో ఆదివారం నాడు ఆరాధన అనంతరం వన మహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకొని ఆలయం సభ్యులు ఒక్కొక్కరు ఒక్కో మొక్కను నాటారు. ఈ సందర్భంగా ఫాస్ట్రేట్ చైర్మన్, ఆలయ గురువు జీవరత్నం మాట్లాడుతూ మొక్కలను నాటడం వల్ల కలిగే పర్యావరణ ప్రాముఖ్యతను వివరించారు. నాటిన ప్రతి ఒక్కరు సంరక్షించే బాధ్యతను తీసుకోవాలని సూచించారు.కాగా ఈ వన మహోత్సవ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో క్రైస్తవులు ఉత్సాహంగా పాల్గొని మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## బోనాల ఉత్సవాలలో పాల్గొన్న సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి

**కరీంనగర్, జులై 28(నినాదం న్యూస్):**



నగరంలోని రాంనగర్, మార్కం దేయ కాలనీల్లో మున్నూరుకాపు కుల స్థులు నిర్వహించిన పోచమ్మ బోనాల వేడుకల్లో సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి పాల్గొని బోనం ఎత్తుకొని అమ్మవారికి పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ, ప్రజలంతా సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండేలా చూడాలని అమ్మవారిని వేడుకున్నానని అన్నారు.అనంతరం చింతకుంటలోని ఎల్లమ్మ గుడి వద్ద ఎల్లమ్మ బోనాలలో పాల్గొని పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమాలలో కొట్టె ప్రభాకర్,మెరుగు స్వప్నశ్రీ,పిట్టల రవీందర్, శ్రవణ్ నాయక్,గుండాటి శ్రీనివాస్ రెడ్డి,నెల్లి నరేష్,పెద్దిగారి తిరుపతి,ఉప్పరి అజయ్,అల్వాల భరత్,కాంపల్లి కీర్తి కుమార్,సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## కాపువాడ కాపు బిడ్డలకు ఘన సన్మానం



**కరీంనగర్, జులై 28(నినాదం న్యూస్):**
ఆదివారం రోజున కాపువాడ సంఘంలో కాపువాడ ముద్దుబిడ్డలకు సన్మాన కార్యక్రమం కాపు వాడలో జరిగినది. సన్మాన గ్రహీతలు రత్నాకర్ కి రాష్ట్ర మున్నూరు కాపు లీగల్ సెల్ కన్వీనర్ గా నియమించడం జరిగినది, అదేవిధంగా కాపు వాడకు చెందిన సాధవేని మధుసూదన్ కామదేను డైరెక్టర్గా, ఆది మల్లేశం పటేల్ ని జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఎన్నుకోవడం జరిగింది, అదేవిధంగా కరీంనగర్ నగరపాలక సంస్థ మున్సిపల్ కాంట్రాక్ట్ అసోసియేషన్ కన్వీనర్గా దుగ్గు మహేందర్ రాకేష్ నియామకైనాడు, అదేవిధంగా కరీంనగర్ నగర వాటర్ ప్లాంట్స్ యూనియన్ కరీంనగర్ అధ్యక్షుడిగా కచ్చకాయల రాజేందర్ ప్రసాద్ నియాకమైనాడు అదేవిధంగా లయన్స్ క్లబ్ ఆఫ్ కరీంనగర్ కోశాధికారిగా లయన్ .బట్టు వినోద్ నియామకైనారు, కరీంనగర్ ప్రింటింగ్ ప్రెస్ అసోసియేషన్ సెక్రటరీగా కొత్త శ్రీనివాస్ బజ్జి నియమితులైనారు. అంతేకాకుండా బొల్లం లింగమూర్తి బీసీ జిల్లా అధ్యక్షునిగా నియమించబడ్డారు. ఈ సందర్భంగా కాపు బిడ్డలను ఘనంగా సన్మానించారు.

## ఘనంగా పోచమ్మ బోనాలు



**కరీంనగర్, జులై 28(నినాదం న్యూస్):**
మున్నూరు కాపు సంక్షేమ సంఘం వారి ఆధ్వర్యంలో ఘనంగా పోచమ్మ బోనాలను నిర్వహించారు. ఈ వేడుకలకు కరీంనగర్ డిప్యూటీ మేయర్ చల్లస్వరూపరాణి, మున్నూరుకాపు సంఘం తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చల్ల హరిశంకర్ .మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు రాజేందర్, అధ్యక్షులు నాంచారి రాజయ్య, ప్రధానకార్యదర్శి వేదంతం సత్యనారాయణ, ఉపాధ్యక్షులు చల్ల హరికృష్ణ, శ్రీరామ్ నరేందర్, కమిటీ సభ్యులు కుల పెద్దలు,మున్నూరు కాపు మహిళలు పెద్ద ఎత్తున పోచమ్మ బోనాల మహోత్సవంలో పాల్గొని అమ్మవారికి బోనాలను నైవేద్యంగా సమర్పించి మొక్కులు చెల్లించారు. ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ చల్ల స్వరూప రాణి హరిశంకర్ మాట్లాడుతూ, అమ్మవారి దయవల్ల సర్వజనులు సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. వర్షాలు సమృద్ధిగా కురిసి పాడిపంట వృద్ధి చెంది పిల్లజెల్లా చల్లంగుండాలని నగర ప్రజలు సుఖసంతోషాల తో ఉండాలని పోచమ్మ తల్లి ని వేడుకున్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

**కరీంనగర్, జులై 28(నినాదం న్యూస్):**
బొమ్మకల్ గ్రామంలోని కృష్ణానగర్ కు చెందిన కీర్తిశేషులు పోలాడి సాయికుమార్ లడ్డు ప్రమాదవశాత్తు, మరణించినందున వారి కుటుంబ సభ్యులకు పటేల్ మిత్ర సంగం బొమ్మకల్ తరపున రూపాయలు 19000- నగదు 25 కేజీల రైస్ అందజేసినారు.ఈ కార్యక్రమానికి ఆకిరెడ్డి యాదగిరి పటేల్ ప్రెసిడెంట్ పోగులు ఆంజనేయులు పటేల్ సెక్రటరీ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇంచార్జ్ పురముల్ల శ్రీనివాస్, పటేల్ ర్యాక మోహన్, పటేల్ చింతల కిషన్ పటేల్ దాది సుధాకర్,పటేల్ బట్టు రాజేందర్ పటేల్,మామిండ్ల కిరణ్ పటేల్ హాజరైనారు.

# డైట్ సోడాలతో ఆరోగ్యానికి ముప్పు



క్యాలరీలు తక్కువగా ఉండేందుకు డైట్ సోడాల్లో అస్పర్టేమ్, సుక్రలోజ్ వంటి కృత్రిమ స్వీటెనర్లను వాడుతుంటారు. కార్బొనేటెడ్ బెవరేజెస్ అయిన డైట్ సోడాలు రెగ్యులర్ సోడాల కంటే మంచివని చెబుతున్నా వీటిని తరచూ తీసుకుంటే మాత్రం ఆరోగ్యానికి హాని చేస్తుంది. డైట్ సోడాలను క్రమం తప్పకుండా తీసుకుంటే పలు అనారోగ్య సమస్యలు వెంటాడతాయని తాజా పరిశోధన హెచ్చరించింది.
క్యాలరీల వినియోగాన్ని నియంత్రించే శరీర సహజ సామర్ధ్యాన్ని కృత్రిమ స్వీటెనర్లు దెబ్బతీస్తాయి. ప్రేవుల్లో బ్యాక్టీరియను మార్చేస్తాయి. ఇన్సులిన్ సెన్సిటివిటీని ఏమార్చేస్తాయి. డైట్ సోడాలో ఉండే ఆర్టిఫిషియల్ స్వీటెనర్లతో ఆకలి పెరిగి తీపి పదార్ధాలను అధికంగా తీసుకునేలా ప్రేరేపిస్తాయి. దీంతో శరీర బరువు పెరిగే ప్రమాదం ఉంది. డైట్ సోడాలకు ప్రత్యామ్నాయంగా మంచినీరు, హెర్బల్ టీలు, సహజమైన ఫ్లేవర్డ్ వాటర్ తీసుకుంటే మేలు. మరోవైపు డైట్ సోడాలతో టైప్ 2 డయాబెటిస్ ముప్పు పొంచి ఉందని పరిశోధకులు హెచ్చరిస్తున్నారు. ఇక డైట్ సోడాలతో ఆరోగ్యానికి ఎలాంటి హాని కలుగుతుందో పరిశీలిస్తే.. ఊబకాయం, మధుమేహ ముప్పు, హృద్రోగ ముప్పు, కిడ్నీ దెబ్బతినే అవకాశం, ఎముకల బలహీనం దంత సమస్యలు, జీర్ణ సమస్యలు

# సమతులాహారంతో ఆరోగ్యానికి మేలు




ఆహారానికి సంబంధించి మనలో ఎన్నో అపోహలున్నాయి. గుడ్డు తింటే ఆరోగ్యానికి మేలని కొందరు చెబుతుంటే ఎగ్‌తో కొలెస్ట్రాల్ పెరుగుతుందని మరికొందరు చెబుతుంటారు. గుడ్డులో అధిక ప్రొటీన్‌తో ఆరోగ్యానికి మేలని కానీ పరిమితంగా తీసుకుంటే మంచిదని న్యూట్రిషనిస్టులు చెబుతున్నారు. ఆహారంలో మంచీ, చెడు అంటూ ఉండవని ఏమైనా మితంగా, సమతూకంతో సమతులాహారం తీసుకోవాలని న్యూట్రిషనిస్ట్ మామి అగర్వాల్ సూచిస్తున్నారు. ఇన్‌స్టాగ్రాంలో తన లేటస్ట్ వీడియోలో ఆహారానికి సంబంధించిన అపోహలను క్లియర్ చేసే వివరాలను ఆమె పంచుకున్నారు. ఈ వీడియోలో నాలుగు ఆహార పదార్ధాల గురించి ఆమె ప్రస్తావించారు. పోషకాలతో కూడిన నెయ్యిని సూపర్ ఫుడ్‌గా చెబుతుంటారు. అయితే మోతాదు మించితే మంచి ఆహారమైనా చెడుగా మారుతుంది. నెయ్యిని అధికంగా వేడి చేస్తే అనారోగ్యకర పదార్ధాలు పేరుకుపోయే ప్రమాదం ఉంది. నెయ్యిని డీప్ ఫ్రై చేయకుండా ఆహారం రుచి కోసం ఓ టేబుల్ స్పూన్ వాడటం మేలని, మితంగా దీన్ని తీసుకుంటే ఆరోగ్యానికి మేలు చేస్తుందని మామి అగర్వాల్ చెబుతున్నారు. ఇక రోజువారీ ఆహారంలో భాగమైన రైస్‌ను పూర్తిగా దూరం పెట్టాల్సిన అవసరం లేదు. బ్లడ్ షుగర్ లెవెల్స్ పెరగకుండా ప్రొటీన్, ఫైబర్‌తో బ్యాలెన్స్ చేసేలా చూసుకోవాలి. రైస్‌ను పరిమితంగా తీసుకుంటే ఆరోగ్యానికి జరిగే హాని ఏమీ లేదని చెప్పారు. ఇక ప్రొబయాటిక్స్, యాంటీ ఆక్సిడెంట్స్ సమృద్ధిగా ఉండే పచ్చళ్లను కూడా పరిమిత మోతాదులో తీసుకోవచ్చు. వీటిలో సోడియం అధికంగా ఉండటంతో మితంగా తినడం మేలని ఆమె సూచిస్తున్నారు. ఇక కొబ్బరి కూడా ఆరోగ్యానికి మేలు చేస్తుందని, ఇందులో ఉండే ఆరోగ్యకర కొవ్వులు, ఎంసీటీలు మంచివని పేర్కొన్నారు. ఇందులో పోషకాలు అధికంగా ఉన్నా క్యాలరీలు కూడా ఎక్కువే కావడంతో దీన్ని మితంగా తీసుకోవాలి. సమతులాహారంలో భాగంగా కొబ్బరిని పరిమిత మోతాదులో తీసుకుంటే చాలు. ఏ ఆహారం తీసుకున్నా అన్ని రకాల పోషకాలు ఉండేలా సమతులాహారం తీసుకుంటే ఆరోగ్యానికి మేలు చేస్తుందని చెప్పుకొచ్చారు.

## అవని

# అనివార్యమైన పులుల సంరక్షణ





29 జూలైన ప్రపంచ వ్యాప్తంగా అంతర్జాతీయ పులుల దినోత్సవం నిర్వహిస్తారు. పులుల ఆవాసాల రక్షణ, విస్తరణకు ప్రోత్సహిం చడానికి... పులుల పరిరక్షణపై అవగాహన ద్వారా పొందే మద్దతు కోసం 2010 నుండి ప్రతి సంవత్సరం ఈ దినోత్సవం నిర్వహిస్తున్నారు. 2010లో రష్యాలోని సెయింట్ పీటర్స్‌బర్గ్ నగరంలో జరిగిన పులుల సంరక్షణ సమావేశంలో ఈ అంతర్జాతీయ పులుల దినోత్సవం ప్రకటించ బడింది. పులుల సహజ ఆవాసాలను పరిరక్షించే విధంగా వ్యవస్థను ప్రోత్సహించడం, పులి సంరక్షణ గురించి ప్రజలలో అవగాహన పెంచి వారినుండి సహాయాన్ని అందుకోవడం ఈ దినోత్సవ ముఖ్యోద్ధేశ్యం. ఈ దినాన్ని పురస్కరిం చుకొని పులుల సంరంక్షకణ, వాటి సంతతి వృద్ధికి తీసుకోవాల్సిన జాగ్రత్తలు తదితర అంశాల గురించి ప్రణాళికలు ప్రభుత్వాలు సిద్ధం చేసుకుంటాయి. పులులు పుట్టాక... ఎక్కువ కాలం తమ తల్లి దండ్రులపై ఆధారపడవు. తమకు తమ కాళ్లపై తాము నిలబడటా నికి ఇష్టపడతాయి. రెండేళ్లు కాగానే విడిగా వెళ్లిపోతాయి. మగ పులులకు మూడేళ్ల తర్వాత సెక్సువల్ మెచ్యూరిటీ వస్తుంది. ఆడ పులులకు నాలుగేళ్ల తర్వాత అది వస్తుంది. పులులు 20 ఏళ్ల దాకా బతుకుతాయి. పులి పిల్లలు పుట్టినప్పుడు వాటికి కళ్లు కనపడవు. తమ తల్లు నుంచి వచ్చే వాసనను బట్టీ తల్లిని అనుసరిస్తాయి. పులి పిల్లల్లో సగం ఆకలితో చనిపోతాయి. చలికి వాతావరణ పరిస్థితులకు తట్టుకోలేక చనిపోతాయి. ప్రతీ పులికీ చారలు వేర్వేరుగా ఉంటాయి. మనుషుల్లో ఏ ఇద్దరికీ ఒకేలాంటి వేలి ముద్రలు ఉండనట్లే... ఏ రెండు పులులకూ ఒకేరకమైన చారలు ఉండవు. పులులు బాగా ఈదగలవు. ఆహారం కోసం చాలా దూరం ఈదుతూ వెళ్లగలవు. సింహాలు గుంపులుగా జీవిస్తాయి. పులులు విడివిడిగా జీవిస్తాయి. ప్రతీ పులీ తనకంటూ ప్రత్యేక ప్రాంతాన్ని ఎంచుకుంటుంది. బాగా పెరిగిన పులి 140 కేజీల నుంచి 300 కేజీల దాకా ఉంటుంది. పులులు గంటకు 65 కిలోమీటర్ల వేగంతో పరుగెడతాయి. పులుల పాదాల కింద మెత్తగా ఉండి, నడిచేటప్పుడు శబ్దం రాదు. వేటాడేటప్పుడు నిశ్చబ్దంగా వచ్చి పరుగెడతాయి. పులిని, 1986 నుండి ఐయుసిఎన్ రెడ్ జాబితాలో అంతరించిపోతున్న జాబితాలో చేర్చారు. గత 100 సంవత్సరాలలో, 97 శాతం అడవి పులులను ప్రపంచం కోల్పోయింది. 20వ శతాబ్దపు ప్రారంభంలో పులి లెక్కింపులో లక్ష ఉన్నట్లు తెలగా, 2013 లో 3274 కు తరువాత 2014 లో 3200 తగ్గిపోయాయి. మానవులు నగరాల విస్తరణ, వ్యవసాయం తదితర కారణాల వల్ల పులుల 93శాతం మేర సహజ ఆవాసం కోల్పోయాయి. అంతే కాకుండా, మానవ – వన్య ప్రాణి సంఘర్షణ, వాతావరణ మార్పు కూడా పులుల జనాభా క్షీణతకు, మనుగడ నష్టానికి కారణాలు. ప్రపంచ దేశాల్లో, అత్యధిక సంఖ్యలో 2226 పులులతో భారత దేశం ఉంది. భారత దేశం తర్వాత 500 పులులతో మలేషియా అనుసరిస్తున్నది. 2004 లో 440 పులులతో మూడో స్థానంలో ఉన్న బంగ్లాదేశ్, ట్కెగర్ సెన్సస్ 2015లో 106 కు పులుల జనాభా క్షీణతను చవిచూసింది. పులులు అంతరించి పోకుండా రక్షించడానికి 2010 లో రష్యాలోని సెయింట్ పీటర్స్బర్గ్ ట్కెగర్ సమ్మిట్ వద్ద పులుల దినోత్సవం స్థాపించ బడింది. ఈ సమ్మిట్ 2022 కల్లా ప్రపంచ పులుల జనాభా రెట్టింపు చేసేందుకు ప్రతినపూనింది. జాతీయ పులుల సంరక్షణ ప్రాధికార సంస్థ (నేషనల్ టైగర్ కన్జర్వేషన్ అథారిటీ– ఎన్‌టీసీఏ) దేశవ్యాప్తంగా పులులను లెక్కిస్తుంది. రాష్ట్రాల్లోని అన్ని అడవుల్లో నాలుగేళ్లకో సారి ఈ గణన జరుగుతుంది. వన్యప్రాణుల గణాంక సేకరణ దేశంలోని అన్ని అటవీ ప్రాంతాల్లో జరుగుతుంది. అటవీ సిబ్బంది రోజూ సుమారు నాలుగు కిలోమీటర్లు నడుచు కుంటూ వెళ్లి, పులులతో పాటు ఇతర వన్యప్రాణుల ఆధారాలను అన్వేషస్తారు. 2014 నుండి ఎన్‌టీసీఏ వన్యప్రాణుల లెక్కింపులో అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన కెమెరాలను వాడుతోంది. వీటిని వన్యప్రాణులు తిరిగే ప్రదేశాల్లో ఎదురెదురుగా చెట్లకు అమరుస్తారు. ఒకటి నుంచి రెండు అడుగుల ఎత్తులో ఉంచే ఈ కెమెరాలు 24 గంటలూ వాటంతటవే పనిచేస్తాయి. చిత్రాల్లోని జంతువుల ఎత్తు, చారలు, నడకను పరిగణన లోకి తీసుకొని వాటి సంఖ్యను లెక్క గడతారు. భారత దేశంలో దాదాపు 3 వేల పులులు ఉన్నాయని లెక్కలు చెపు తున్నాయి. పులుల ఆవాసానికి ప్రపంచంలోనే భారత దేశం అనువైన ప్రాంతం. దేశంలో క్రమంగా పులుల జనాభా పెరిగి పోతోంది. 2006లో 1,411, 2010లో 1,726, 2014 లో 2,226 పులులు ఉండగా, 2018లో ఆ సంఖ్య 2,967కు చేరుకుంది. ప్రతి నాలుగేండ్లకు ఒకసారి పులుల గణన చేపడుతారు. 2014లో అవిభాజ్య ఆంధ్ర ప్రదేశ్‌లో పులుల సంఖ్య 68 కాగా, 2018 నాటికి ఏపీ, తెలంగాణల్లో కలిపి వీటి సంఖ్య 74కు చేరింది. ఏపీలో 48, తెలంగాణలో 26 పులులు ఉన్నట్లు రికార్డులు చెపుతున్నాయి. దేశం లోని అతిపెద్ద అభయారణ్యాల్లో ఒకటైన నాగార్జునసాగర్ – శ్రీశైలం పులుల అభయారణ్యంలో 2006లో 95 పులులు ఉండేవి. 2010లో వీటి సంఖ్య 72కు, 2014 నాటికి 68కి తగ్గింది. అయితే, 2018 లెక్కల్లో ఈ సంఖ్య పెరిగింది. రాచ ఠీవికి పెట్టింది పేరైన పులి భారతదేశ జాతీయ జంతువు. 1972లోనే పులిని జాతీయ జంతువుగా ప్రకటించిన భారత్ మరుసటి ఏడాది ప్రాజెక్ట్ టైగర్‌ను ప్రారంభించింది. పులుల్ని వేటాడే వారికి కఠిన శిక్షలు పడేలా చట్టాలు తెచ్చింది. వాటి సంరక్షణ కోసం భారీగా ఖర్చు చేస్తోంది. దేశంలో 48 పులి అభయారణ్యాలను ఏర్పాటు చేశారు. అంతర్జాతీయ పులుల దినోత్సవం సందర్భంగా ఆలిండియా టైగర్ ఎస్టిమేషన్ రిపోర్ట్ ప్రకారం తెలంగాణ అడవుల్లో 26 పులులు ఉన్నట్లు తేలింది. గతంలో 20 పులులు ఉన్నట్లు ఓ అంచనా ఉండగా, రాష్ట్ర ప్రభుత్వం, అటవీశాఖ చేపట్టిన అటవీ రక్షణ చర్యల వల్లే పులుల సంఖ్య పెరిగేందుకు దోహద పడ్డాయి. తెలంగాణలో పులుల సంఖ్య పెంచే కార్యక్రమాలను రాష్ట్ర అటవీ శాఖ ఆధ్వర్యంలో చర్యలు చేపడు తున్నారు. రాష్ట్రంలో కవ్వాల్, అమ్రాబాద్ రెండు అభయారణ్యాలున్నాయి. రాబోవు రోజుల్లో పులుల అభివృద్ధికి మరిన్ని కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయడమే కాకుండా వాటి రక్షణ కోసం వ్యవస్థను కట్టుదిట్టం చేయడానికి, చర్యలు తీసుకుంటున్నారు. పులి చర్మం, గోళ్ల కోసం వాటిని చంపే వారి పట్ల శిక్షలను కఠిన తరం చేసేందుకు కార్యాచరణ అనుసరిస్తున్నారు.

రామ కిష్టయ్య సంగన భట్ల... 9440595494

## నినాదం మార్కెట్

# ఆగస్టు ఒకటో తేదీన భారత్ మార్కెట్లోకి పోకో ఎం6 ప్లస్..



ప్రముఖ స్మార్ట్ ఫోన్ల తయారీ సంస్థ పోకో తన పోకో ఎం6 ప్లస్‌ఫోన్ ను త్వరలో భారత్ మార్కెట్లో ఆవిష్కరించనున్నది. ఈ–కామర్స్ ప్లాట్ ఫామ్ ఫ్లిప్ కార్ట్ ద్వారా ఆవిష్కరిం చనున్న పోకో ఎం6 ప్లస్ ఫోన్ ఆగస్టు ఒకటో తేదీన మార్కెట్లో లాంచ్ చేస్తారు. మరో ఈ–కామర్స్ ప్లాట్ ఫామ్ అమెజాన్ వెబ్ సైట్లోనూ లిస్టయిన పోకో ఎం6 ప్లస్ ఫోన్ ధర రూ.14,999 పలుకుతుందని భావిస్తున్నారు. శక్తిమంతమైన ఫీచర్లతో వస్తున్న మిడ్ రేంజ్ స్మార్ట్ ఫోన్ ఇది. పోకో ఎం6 ప్లస్ ఫోన్ 240 టచ్ శాంప్లింగ్ రేట్, 120 హెర్ట్జ రీఫ్రెష్ రేటుతో 6.79 అంగుళాల కలర్ ఎల్‌సీడీ స్క్రీన్ విత్ 16 మిలియన్ కలర్స్ తో వస్తోంది. ఈ ఫోన్ స్క్రీన్ 1080ఐ2460 పిక్సెల్స్ రిజొల్యూషన్ తో వస్తోంది. 850 నిట్స్ పీక్ బ్రైట్ నెస్ కలిగి ఉంటుంది. పోకో ఎం6 ప్లస్ 5జీ ఫోన్ క్వాల్ కామ్ స్నాప్ డ్రాగన్ 4 జెన్ 2 అడ్వాన్స్డ ఎడిషన్ విత్ 2.2 గిగా హెర్ట్జ ఒక్టాకోర్ ప్రాసెసర్ కలిగి ఉంటుంది. ఆండ్రాయిడ్ 14 బేస్డ హైపర్ ఓఎస్ కస్టమ్ యూఐ వర్షన్ పై పని చేస్తుంది. బెటర్ గేమింగ్, మల్టీ మీడియా ఎక్స్ పీరియన్స్ కోసం అడ్రెనో జీపీయూతో గ్రాఫిక్స్ హ్యాండిల్ చేయబడతాయి. ఈ ఫోన్ 4జీబీ ర్యామ్ విత్ 128 జీబీ ఇంటర్నల్ స్టోరేజీ కలిగి ఉంటుంది. హైబ్రీడ్ స్లాట్ ద్వారా ఒక టిగా బైట్ వరకూ స్టోరేజీ కెపాసిటీ పెంచుకోవచ్చు. 2.4 గిగాహెర్ట్జ నుంచి 5గిగా హెర్ట్జ డ్యుయల్ బాండ్ వై–ఫై, బ్లూటూత్ వీ5.0, యూఎస్బీ –సీ విత్ యూఎస్బీ ఆన్ ది గో, ఐఆర్ బ్లాస్టర్ కనెక్టివిటీ కలిగి ఉంటుంది. హై క్వాలిటీ వాయిస్ కాల్స్ కోసం ఓల్ట్ తోపాటు జీపీఆర్ఎస్, ఎడ్జ్, 3జీ, 4జీ, 5జీ నెట్ వర్క్‌కు మద్దతుగా ఉంటుంది. 108 మెగా పిక్సెల్ పీడీఏఎఫ్ ఎఫ్/1.8 వైడ్ యాంగిల్ లెన్స్, 2–మెగా పిక్సెల్ ఎఫ్/2జ4 మాక్రో లెన్స్ విత్ ఆటో ఫోకస్ కెమెరాలు ఉంటాయి. ఫోటో, పోర్ట్రైట్, నైట్, వీడియో, 50ఎంపీ మోడ్, టైం ల్యాప్స్ తదితర మోడ్స్ లో కెమెరా సిస్టమ్ పని చేస్తుంది. ఈది 1080పీ ఏ 30 ఎఫపీఎస్ ఫుల్ హెచ్డీ రికార్డింగ్ కెపాసిటీ వస్తుంది. ఇక సెల్ఫీలూ వీడియో కాల్స్ కోసం 13– మెగా పిక్సెల్ సెన్సర్ కెమెరా ఉంటుంది. జీపీఎస్ విత్ ఏజీపీఎస్, గ్లోనాస్, బైదూ మద్దతుగా సైడ్ మౌంటెడ్ ఫింగర్ ప్రింట్ సెన్సర్, ఫేష్ అన్ లాక్ ఫీచర్‌తోపాటు యాక్సెలరోమీటర్, ఎలక్ట్రానిక్ కంపాస్, ఐఆర్ బ్లాస్టర్ వంటి సెన్సర్లు ఉన్నాయి. పోకో ఎం6 ప్లస్ 5జీ ఫోన్ 33వాట్ల ఫాస్ట్ చార్జింగ్ మద్దతుతో 5030 ఎంఏహెచ్ కెపాసిటీ గల నాన్ రిమూవబుల్ లి–పో బ్యాటరీతో వస్తోంది.

# రిలయన్స్‌కు భారీ నష్టం




గతవారం దేశీయ స్టాక్ మార్కెట్లలో ట్రేడింగ్ ముగిసిన తర్వాత టాప్–10 సంస్థల్లో ఆరు సంస్థల మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ.1,85, 186.51 కోట్లు పెరిగింది. భారతీయ జీవిత బీమా సంస్థ (ఎల్ఐసీ), ఇన్ఫోసిస్ భారీగా లబ్ధి పొందాయి. గతవారం బీఎస్ఈ బెంచ్ మార్క్ సెన్సెక్స్ 728.07 (0.90 శాతం) లబ్ధితో ముగిసింది. ఎల్ఐసీ మార్కె ట్ క్యాపిటలైజేషన్ రూ.44,907.49 కోట్లు వృద్ధి చెంది రూ.7,46, 602.73 కోట్లకు చేరుకున్నది. ఇన్ఫోసిస్ ఎం–క్యాప్ రూ.36, 665.92 కోట్లు పుంజుకుని రూ.7,80,062.35 కోట్ల వద్ద స్థిర పడింది. ఐటీసీ ఎం–క్యాప్ రూ.35,363.32 కోట్ల లబ్ధితో రూ.6,28, 042.62 కోట్ల వద్ద ముగిసింది. టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టీసీఎస్) మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ.30,826.1 కోట్ల లబ్ధితో రూ.15, 87,598.71 కోట్లకు చేరుకున్దని. భారతీ ఎయిర్ టెల్ ఎం–క్యాప్ రూ.30,282.99 కోట్లు వృద్ధితో రూ.8,62,211.38 కోట్ల వద్ద నిలిచింది. హెచ్డీఎఫ్సీ బ్యాంక్ మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ.8,140.69 కోట్ల లబ్ధితో రూ.12,30,842.03 కోట్ల వద్ద స్థిర పడింది. మరోవైపు రిలయన్స్ ఇండస్ట్రీస్ మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ.62,008.68 కోట్ల పతనంతో రూ.20,41,821.06 కోట్ల వద్ద నిలిచింది. ఐసీఐసీఐ బ్యాంక్ ఎం–క్యాప్ రూ.28,511.07 కోట్ల నష్టంతో రూ.8,50,020.53 కోట్లతో సరిపెట్టుకున్నది. భారతీయ స్టేట్ బ్యాంక్ (ఎస్బీఐ) ఎం–క్యాప్ రూ.23,427.1 కోట్ల నష్టంతో రూ.7,70149.39 కోట్ల వద్ద ముగిసింది. హిందూస్థాన్ యూనీ లివర్ (హెచ్‌యూఎల్) ఎం–క్యాప్ రూ.3,500.89 కోట్ల పతనంతో రూ.6,37,150.41 కోట్ల వద్ద నిలిచింది. గతవారం ట్రేడింగ్ ముగిసిన తర్వాత బీఎస్ఈ టాప్ టెన్ సంస్థల్లో రిలయన్స్ మొదటి స్థానంలో కొనసాగుతున్నది. తర్వాతి స్థానాల్లో టీసీఎస్, హెచ్డీఎఫ్సీ బ్యాంక్, భారతీ ఎయిర్ టెల్, ఐసీఐసీఐ బ్యాంకు, ఇన్ఫోసిస్, భారతీయ స్టేట్ బ్యాంక్, భారతీయ జీవిత బీమా సంస్థ (ఎల్ఐసీ), హిందూస్థాన్ యూనీ లివర్ (హెచ్‌యూఎల్), ఐటీసీ నిలిచాయి.

# నిఫ్టీ 25 వేలు దాటుతుందా ?

గత వారం బడ్జెట్ తర్వాత స్టాక్ మార్కెట్లో క్షీణత కనిపించింది. అయితే శుక్రవారం ఒక్క రోజులో కోలుకుంది. దీనికి ప్రధాన కారణాలు అమెరికా జీడీపీ గణాంకాలు. శుక్రవారం స్టాక్ మార్కెట్‌లో కనిపించిన పెరుగుదల ఇన్వెస్టర్లు, నిపుణుల్లో ఆశలు రేకెత్తించింది. స్టాక్‌మార్కెట్‌లో ఏర్పడిన ఊపును వచ్చే వారం నిఫ్టీ 25,000 మార్కును దాటుతుందని నిపుణులు భావిస్తున్నారు. వచ్చే వారం దేశీయ మార్కెట్ దిశను పలు అంశాలు నిర్ణయిస్తాయని జియోజిత్ ఫైనాన్షియల్ సర్వీసెస్‌కు చెందిన వినోద్ నాయర్ మీడియా నివేదికలో తెలిపారు. త్రైమాసిక ఫలితాల డేటా, అమెరికా ఫెడ్, బీఓఈ ద్రవ్య విధానాలు, అమెరికా ఉద్యోగాల డేటా, యూరోజోన్ జీడీపీ డేటాతో సహా ప్రపంచ ఆర్థిక నవీకరణలు కూడా ఇందులో ఉన్నాయి. అయితే, తదుపరి సూచికల కోసం గ్లోబల్ మార్కెట్ ట్రెండ్స్, ముడి చమురు ధరలలో హెచ్చు తగ్గులపై కూడా ఇన్వెస్టర్లు ఓ కన్నేసి ఉంచుతారని నిపుణులు అంటున్నారు. ఈ వారం గెయిల్, అదానీ పవర్, బ్యాంక్ ఆఫ్ బరోడా, భెల్, కోల్ ఇండియా, మహీంద్రా అండ్ మహీంద్రా, మారుతీ, టాటా స్టీల్, అదానీ ఎంటర్‌ప్రైజెస్, టాటా మోటార్స్ త్రైమాసిక ఫలితాలను ప్రకటించనున్నాయి. దీని ప్రభావం స్టాక్ మార్కెట్‌పై కూడా కనిపిస్తోంది. కంపెనీల త్రైమాసిక ఫలితాలు ఎలా వస్తాయనే దానిపై స్టాక్ మార్కెట్ పరిస్థితి ఆధారపడి ఉంటుంది. వారంలోని ఆగస్టు 1వ తేదీన, పీఎంఐ తయారీ డేటా కూడా స్టాక్ మార్కెట్ ముందు అందుబాటులో ఉంటుంది. దీని ప్రభావం మార్కెట్‌పై కూడా కనిపిస్తోంది. జూలై 26 నాటికి ఈక్విటీలో ఎఫ్‌పిఐ పెట్టుబడులు రూ.33,688 కోట్లుగా ఉన్నాయి. ఇదే కాలంలో అప్పుల్లో ఎఫ్ పీఐ పెట్టుబడులు రూ.19222 కోట్లుగా ఉన్నాయని మీడియా నివేదికలో చీఫ్ ఇన్వెస్ట్‌మెంట్ స్ట్రాటజిస్ట్ డాక్టర్ వీకే విజయకుమార్ తెలిపారు. ప్రస్తుత సంవత్సరంలో ఇప్పటివరకు ఈక్విటీలో ఎఫ్‌పిఐ పెట్టుబడులు రూ.36,888 కోట్లు కాగా, డెట్‌లో రూ.87,846 కోట్ల పెట్టుబడులు వచ్చాయి. ప్రపంచంలోనే అత్యుత్తమ పనితీరు కనబరుస్తున్న మార్కెట్‌లలో భారతదేశం ఒకటి కాబట్టి, వాల్యుయేషన్‌లు పెరుగు తున్నప్పటికీ ఎఫ్ఐఐలు భారతదేశంలో అమ్మకాలను కొనసాగించలేవు. అమెరికా ఫెడరల్ రిజర్వ్ తన పాలసీని జూలై 31న ప్రకటించనుంది. స్టాక్ మార్కెట్ ఈ ప్రకటనపై ఒక కన్ను వేసి ఉంచుతుంది. మరోవైపు, బ్యాంక్ ఆఫ్ ఇంగ్లండ్ కూడా అదే దిశలో చూసేందుకు ప్రయత్నిస్తోంది. ఫెడ్ తర్వాత, బీఐఐ కూడా తన రేట్లను ప్రకటిస్తుంది.

## ఆగస్టులో 13 రోజులూ
# బ్యాంకులకు సెలవులు..

గతంతో పోలిస్తే ఇప్పుడు ప్రతి ఒక్కరూ బ్యాంకు లావాదేవీలు నిర్వహిస్తున్నారు. అత్యాధునిక టెక్నాలజీతో చెల్లింపులన్నీ ఆన్‌లైన్‌లోనే సాగుతున్నాయి. రూపాయి నుంచి రూ.లక్షల వరకూ క్షణాల్లో డిజిటల్ పేమెంట్స్ రూపంలో తేలిగ్గా జరుగుతున్నాయి. అయినా కస్టమర్లు ఒక్కోసారి బ్యాంకు శాఖను సంప్రదించాల్సి రావచ్చు. ప్రస్తుత ఉరుకులు పరుగుల జీవితంలో ప్రతి నిమిషం కూడా విలువైనదే. కనుక బ్యాంకుకు వెళ్లాల్సి వచ్చినప్పుడు సదరు బ్యాంకు శాఖ తెరిచి ఉంటుందా..? లేక సెలవు పెట్టాలా? అన్న విషయాలు తెలుసుకున్నాకే బ్యాంకుకు వెళ్లే పని చూసుకోవాలి. ఇక 2024లో మరో నెల మరో మూడు రోజుల్లో చరిత్ర కాలగర్భంలో కలిసిపోతున్నది. గురువారం నుంచి ఆగస్టు నెల ప్రారంభం కానున్నది, వచ్చే నెలలో ఐదు ఆదివారాలు, రెండు శనివారాలు కలిపి మరో ఆరు రోజులకు బ్యాంకులకు జాతీయ సెలవు. ఇవి కాకుండా మరో ఏడు రోజులు దేశవ్యాప్తంగా వేర్వేరు ప్రాంతాల్లో సెలవులు ఉన్నాయి.. ఆ సెలవుల గురించి ముందస్తుగా బ్యాంకులు సమాచారం ఇస్తాయి. ఆగస్టు 2024లో బ్యాంకుల శాఖలకు సెలవులు ఇలా ఆగస్టు 3 (శనివారం) – కెర్ పూజ – త్రిపురలో బ్యాంకులకు సెలవు ఆగస్టు 8 (గురువారం) – టెండాంగ్ లో రమ్ ఫాత్ – సిక్కింలో బ్యాంకులకు సెలవు. ఆగస్టు 3 (శనివారం)– ప్యాట్రియట్ డే – మణిపూర్ లో బ్యాంకుల మూత.

ఆగస్టు 4 (ఆదివారం) –దేశమంతా సెలవు
ఆగస్టు 10 (శనివారం) – రెండో శనివారం సందర్భంగా దేశమంతా బ్యాంకులకు సెలవు.
ఆగస్టు 11 (ఆదివారం) – దేశమంతా సెలవు
ఆగస్టు 15 (గురువారం) – దేశ స్వాతంత్ర్య దినోత్సవం లేదా పార్సీ నూతన సంవత్సరం – దేశంలోని బ్యాంకులన్నింటికీ సెలవు.
ఆగస్టు 18 (ఆదివారం) – దేశమంతా బ్యాంకులకు సెలవు
ఆగస్టు 19 (సోమవారం) – రక్షా బంధన్ / ఝులానా పౌర్ణమి / బిర్ బిక్రమ్ కిశోర్ మానిక్యా బహదూర్ జయంతి – త్రిపుర, గుజరాత్, ఒడిశా, ఉత్తరాఖండ్, రాజస్థాన్, ఉత్తరప్రదేశ్, హిమాచల్ ప్రదేశ్ రాష్ట్రాల్లో బ్యాంకులకు సెలవు.
ఆగస్టు 20 (మంగళవారం) – శ్రీ నారాయణ గురు జయంతి – కేరళలో బ్యాంకులకు సెలవు.
ఆగస్టు 24 (శనివారం) – నాలుగో శనివారం సందర్భంగా దేశవ్యాప్తంగా సెలవు.
ఆగస్టు 25 (ఆదివారం) – దేశవ్యాప్తంగా బ్యాంకులకు సెలవు
ఆగస్టు 26 (సోమవారం)
ఆగస్టు 31 (ఆదివారం) – దేశవ్యాప్తంగా బ్యాంకులకు సెలవు.

ఈ రాష్ట్రాల్లో మూడు రోజుల వీకెండ్... ఆగస్టు 26న సోమవారం జన్మాష్టమి సందర్భంగా బ్యాంకులకు సెలవు ప్రకటించింది ఆర్బీఐ. దీంతో ఆగస్టు 24న నాలుగో శనివారం, 25న ఆదివారం తర్వాత సోమవారం కూడా సెలవు కావడంతో వరుసగా మూడు రోజులు బ్యాంకులకు సెలవు. గుజరాత్, ఒడిశా, చండీగఢ్, తమిళనాడు, ఉత్తరాఖండ్, సిక్కిం, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, రాజస్థాన్, జమ్ము, ఉత్తరప్రదేశ్, బెంగాల్, బీహార్, ఛత్తీస్ గఢ్, జార?ండ్, మేఘాలయ, హిమాచల్ ప్రదేశ్, శ్రీనగర్ పరిధిలో ఆగస్టు 24,25, 26 తేదీల్లో వరుసగా బ్యాంకులకు సెలవు ప్రకటించింది ఆర్బీఐ.

## బిడ్డ నువ్వు లేక నేను లేను

- కొడుకు మరణించిన పక్షం రోజులకు తల్లి మరణం
- మల్యాలలో విషాదం




**మల్యాల ,జూలై 28 (నినాదం న్యూస్) :**
చిన్ననాటి నుండి అల్లారుముద్దుగా పెంచుకున్న కొడుకు తన కళ్ళముందే అకాల మరణం చెందడంతో జీర్ణించుకోలేని ఆ తల్లి పక్షం రోజులుగా కొడుకును తలచుకుంటూ ఆదివారం ఉదయం అకస్మాత్తుగా మృతి చెందిన సంఘటన మల్యాల మండల కేంద్రంలో ఆదివారం జరిగింది. వివరాల్లోకి వెళితే మల్యాల మండల కేంద్రంలోని బీసీ కాలనీకి చెందిన బెక్కం లక్ష్మణ్-లక్ష్మి లకు కుమారుడు లక్ష్మణ్ ఉన్నాడు. లక్ష్మణ్ కు వివాహం జరిగి ఇరువురు పిల్లలు ఉండడంతో కుటుంబంతో ఆనందంగా ఉంటున్నారు. అయితే చేసిన కాయ కష్టం తో చీకు చింత లేకుండా ఉన్న కుటుంభంలో విధి వక్రీకరించడంతో ఒక్కసారిగా ఆనందం ఆవిరైపోయింది. లక్ష్మణ్-లక్ష్మి ల కుమారుడు లక్ష్మణ్ 15 రోజుల క్రితం పెద్దపులి వేషం వేసి గుండెపోటుతో మరణించాడు. అయితే అప్పటినుండి కొడుకు మరణాన్ని జీర్ణించుకోలేని లక్ష్మి సరిగా భోజనం చేయకుండా ఎప్పుడు తన కుమారుని తలుచుకుంటూ ఆవేదన చెందుతున్నది. అయితే కొడుకు మరణించిన బాధతో ఉన్న లక్ష్మి అతన్ని తలుచుకుంటూ ఆదివారం ఒక్కసారిగా కుప్ప కూలిపోయి మరణించింది. ఇప్పటికే కుమారుని కోల్పోయి పుట్టెడు దుఃఖంతో ఉన్న ఆ కుటుంబంలో తల్లి కూడా మరణించడంతో తీవ్ర విషాదం నెలకొంది. 15 రోజుల క్రితం ఎలాంటి చీకుచింత లేకుండా ఆనందంగా ఉన్న కుటుంబం విధి చిన్నచూపు చూడడంతో 15 రోజులలో తల్లి, కుమారుడు మరణించడం కుటుంబ సభ్యులు రోదించిన తీరు అక్కడివారిని కలచివేసింది.

## వన భోజనాలు జరుపుకున్న ఆర్టీసి రిటైర్డ్ ఉద్యోగుల సంఘం



**కరీంనగర్, జులై 28(నినాదం న్యూస్ ):**
ఆర్టిసి రిటైడ్ ఉద్యోగుల సంఘము ఆధ్వర్యంలో ఆషాడ మాసం పురస్కరించుకొని ఆదివారం రోజున వనభోజనాలు నిర్వహించారు.రిటైడ్ ఉద్యోగుల సంఘము అసోసియేషన్ సెక్రటరీ బచన్ సింగ్ ఆధ్వర్యంలో ఓ ప్రైవేట్ వేడుక మందిరం లోనిర్వహించిన కార్యక్రమం లో మోదటగా అసోసియేషన్ సమస్యలను చేర్చించుకొన్నారు. అనంతరం అసోసియేషన్ సభ్యులు వన దేవతల ప్రతిమలకు పూజలు చేసి ఆనందగా జరుపుకోన్నారు. అందరు ఉద్యోగులు కలసి భోజనాలు చేసి అనందంగా వనభోజనాలు ముగించుకొన్నారు. ఈ కార్యక్రమం లో ఆర్టిసి ఉద్యోగ సంఘము నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పోచమ్మ తల్లి బోనమెత్తిన చిన్నారి సుంక సహస్ర

**సుల్తానాబాద్, జులై 28 (నినాదం న్యూస్ ):**
ఆషాడ మాసం సందర్భంగా సుల్తానాబాద్ మం డల కేంద్రం లో గాంధీనగర్ సీనియర్ జర్నలిస్ట్ సుంక మహేష్ కూతురు చిన్నారి సుంక సహస్ర బోన మేత్తుకుంది.ప్రతి సంవత్సరం ఆషాడ మా సంలో నిర్వహించే బోనాల పండుగను పురస్క రించుకొని బోనమేత్తుకొని పోచమ్మ గుడికి చేరు కొని బోనం చెల్లించి,మొక్కులు సమర్పించారు. పట్టణ ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండా లని,పాడిపంటలతో ప్రజలంతా సుభిక్షంగా ఉం డాలని కోరుతూ పోచమ్మ తల్లికి ప్రత్యేక పూజ లు నిర్వహించిన చిన్నారి. ఈ కార్యక్రమంలో సత్యమ్మ,వాసవి,సాయి సత్యక్,శ్యామ్,రమ్య, రుత్విక్ సాయి,అన్విత్ సాయిలు పాల్గొన్నారు.



## భారీ వర్షాలకు కూలిన ఇల్లు

**మంథని జూలై 28 (నినాదం న్యూస్):**
ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు మంథని మండలం విలోచవరం గ్రామానికి చెందిన తాటి అనసూర్య ఇల్లు పాక్షికంగా దెబ్బతిని గోడ కూలిన సంఘటన ఆదివారం చోటుచేసుకుంది. ప్రమాదం జరిగినప్పుడు ఇంటిలో ఎవరు లేకపోవడంతో భారీ నష్టం తప్పింది. నిరుపేద కుటుంబానికి చెందిన ఆమె ఇల్లు గోడ పూర్తిగా కూలడంతో బాధితురాలు ప్రభుత్వాన్ని ఆదుకోవాలని కోరారు.



## మహిళ నైట్ వాచ్ మెన్ పోస్ట్ లకు దరఖాస్తులు ఆహ్వానం

### -ఓదెల ఎంఈఓ ఆరెపల్లి రాజయ్య

**సుల్తానాబాద్, జూలై 28 (నినాదం న్యూస్):**
మహిళ నైట్ వాచ్ మన్ పోస్టు లకు దరఖాస్తులు ఆహ్వానిస్తు న్నామని పెద్దపల్లి జిల్లా ఓదెల మం డల ఎంఈఓ ఆరెపల్లి రాజయ్య తెలిపారు.పెద్ద పల్లి జిల్లా ఓదెల మండలంలోని తెలంగాణ స్టేట్ మోడల్ స్కూల్ లో గర్ల్స్ హాస్టల్ నందు నైట్ వా చ్ మెన్ పోస్టుకు గానుపూర్తిస్థాయిలో దరఖాస్తు లు కాంట్రాక్ట్ ప్రాతిపదికన అర్హత కలిగిన మహి ళా అభ్యర్థుల నుండి దరఖాస్తులు కోరుచున్నా మని అన్నారు.ఆసక్తి కలిగిన మహిళలు తేదీ 29 నుండి 3 తేదీ వరకు దరఖాస్తు చేసుకోవాల న్నారు.మహిళా అభ్యర్థులు ఓదెల మండలా నికి చెందినవారై ఉండాలని,తమ యొక్క బ యోడేటా ఫారం తో పాటుగా ఆధార్,కులము, ఆదాయ ధ్రువీకరణ పత్రాలతో పాటుగా పదవ తరగతి ఉత్తీర్ణత సర్టిఫికెట్ జత చేసి కస్తూర్బా స్పెషల్ ఆఫీసర్ కి ఉదయం 10 నుండి సాయం త్రం 4 గంటల్లోగా దరఖాస్తులు సమర్పించాలని తెలియజేశారు.



# ఘోర రోడ్డు ప్రమాదం : ఒకరు మృతి

సిర్పూర్, జూలై 28(నినాదం న్యూస్)
సిర్పూర్ నియోజకవర్గం లోని కౌటాల మండలం ముత్తం పేట, శిర్షా క్రాస్ రోడ్డు సమీపంలో శనివారం రాత్రి ఘోర రోడ్డు ప్రమాదం సంభవించింది. ఈ రోడ్డు ప్రమాదంలో కౌటాల మండలం సదాశివపేట గ్రామానికి చెందిన తక్కలపల్లి అంజన్న (20) మృతి చెందాడు. అతివేగంగా చెట్టును గుద్దుకొని కారు నుజ్జునుజ్జయింది. ఈ దుర్ఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. సదాశివపేట గ్రామానికి చెందిన గోగార్ల విజయ్ తో కలిసి మృతుడు అంజన్న కారులో వెళ్తున్నట్టు తల్లిదండ్రులకు చెప్పాడు. డోర్ పెల్లికి చెందిన ఒక పూజారిని దింపి రావడానికి విజయ్ తనతో పాటు అంజన్నను తన కారులో డోర్పెల్లి గ్రామానికి తీసుకెళ్లాడు. శనివారం సాయంత్రం డోరుపల్లి నుంచి కౌటాలకు తిరిగి వస్తుండగా విజయ్ కారును అతివేగంగా నడపడంతో ముత్యంపేట, శిర్షా క్రాస్ రోడ్డు సమీపంలో అదుపుతప్పి రోడ్డు పక్కన ఉన్న చెట్టుకు, మైలురాయికి ఢీ కొట్టింది. ఈ ఘటనలో కారు నుజ్జునుజ్జు కాగా, ఇంజన్ కూడా వేరై రోడ్డుకు ఆవులి వైపున పడిపోయింది. ఈ ఘటనలో అపస్మారక స్థితిలో ఉన్న అంజన్నను మొదట సిర్పూర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మెరుగైన వైద్యం కోసం కాగజ్నగర్ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించగా అప్పటికే అంజన్న మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. తీవ్ర గాయాల పాలైన విజయ్ ను మెరుగైన వైద్యం కోసం హైదరాబాదుకు తరలించారు. సంఘటన స్థలాన్ని కౌటాల ఎస్సై మధుకర్ సందర్శించి శవాన్ని పోస్టుమార్టం కోసం సిర్పూర్ సమాజిక ఆసుపత్రికి తరలించారు. మృతుని తండ్రి తక్కలపెల్లి శ్రీనివాస్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై మధుకర్ తెలిపారు.




## ఆపదలో ఆప్తులు...సామాజిక సేవే వారి మార్గం

**సుల్తానాబాద్, జూలై 28 (నినాదం న్యూస్):**
ఆపదలో ఆప్తులు,సామాజిక సేవ వారి మార్గం, సహాయానికి మారు పేరు అల్లం భాగ్యలక్ష్మి స త్యనారాయణ అనడం తప్పు కాదేమో.. ఎవరై నా కష్టాల్లో ఉన్నారని తెలియడం ఆలస్యం క్ష ణం ఆలోచించకుండా సహాయం చేస్తారు.వీళ్ళ వాలకం చూస్తుంటే సహాయం చేయడానికి పు ట్టారేమో అనిపిస్తుంది.ఏ కష్టం వచ్చినా పిలిస్తే పలికే దేవుళ్ళుఅల్లం భాగ్యలక్ష్మి సత్యనారాయ ణ. మానవత్వానికి నిలువెత్తు నిదర్శనం,నిస్వా ర్థ సమాజ సేవకు చేతుల అందిస్తారు.ఎవరైనా కష్టాల్లో ఉన్నారని తెలిస్తే కరుణతో అక్కున చే ర్చుకొని సహాయం అందిస్తారు.రోజురోజుకు మా నవత విలువలు,బంధాలు బంధుత్వాలు కను మరుగవుతున్న వేళ ఆపదలో నేనున్నా అంటూ తనకు ఉన్నదాంట్లో అడిగిన వారికి లేదనకుండా సాయం చేయడంలో ముందుంటారు. ఎందరికో ఆపదలో ఆదుకున్న పుణ్య దంపతులు సుల్తా నాబాద్ మున్సిపల్ కేంద్రంలోని గాంధీనగర్ లో నివాసం ఉంటున్నా రు.మానవత్వానికి మరో పేరు అల్లం దంపతులు,మరోసారి మానవత్వా న్ని చాటు కున్నారు.వివరాలకు వెళ్తే పెద్దపల్లి జి ల్లా ఎలిగేడు మండలం బురామియా పేట్ గ్రా మానికి చెందిన అక్కినపల్లి. శ్రీనివాస్ శ్రీలత దం పతులు జీవనోపాధి కోసం సుల్తానాబాద్ కు వ చ్చారు.శ్రీనివాస్ గత నెల 12న రాజీవ్ రహదారి గుండా వెళుతూ ఉండగా వాహనం వచ్చి ఢీకొట్ట దంతో మరణించాడు.ఈ సంఘటన తెలుసుకు న్న సామాజిక కార్యకర్తలు అల్లందంపతులు తం డ్రి మరణంతో అనాధలైన ఆడపిల్లలకు పోస్ట్ ఆ ఫీస్ లో 10వేలు రూపాయలు డిపాజిట్ చేసి పా స్ బుక్ లు అందించారు.ఈ కార్యక్రమంలో యు వ సం కల్ప ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు తుమ్మ రాజ్ కుమార్ తో పాటు శ్రీనివాస్ కుటుం బ సభ్యులు ఉన్నారు.



## రైస్ మిల్లు లారీ డ్రైవర్‌ల వేతనాలు పెంచాలంటూ ఆందోళన

- వేల్పుల కుమారస్వామి, ఎరవెల్లి ముత్యం రావు
- రైస్ మిల్లర్ల నిర్లక్ష్య వైఖరికి నిరసనగా ఆందోళనలే

**సుల్తానాబాద్, జూలై 28 (నినాదం న్యూస్):**
రైస్ మిల్లు లారీ డ్రైవర్ ల వేతనాలు పెంచాలం టూ సోమవారం నుండి ఆందోళనలు చేపట్టామ ని సిఐటియు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు వేల్పు ల కుమార్ స్వామి ఎరవెల్లి ముత్యంరావు అన్నా రు. ఆదివారం సుల్తానాబాద్ మండల కేంద్రంలో ని పూసల పెద్దమ్మ ఆలయం వద్ద రైస్ మిల్లు లా రీ డ్రైవర్స్ యూనియన్ సమావేశం పోగుల తి రుపతి అధ్యక్షతన నిర్వ హించారు.ఈ సమావే శానికి సీఐటీయూ జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు వేల్పుల కుమారస్వామి,ఎరవెల్లి ముత్యం రావు లు హాజరై మాట్లాడుతూ డ్రైవర్ల వేతనాలు పెం చి,సమస్యలు పరిష్కరించే విషయంలో నిర్లక్ష్యం వహిస్తున్న రైస్ మిల్లు యాజమానుల నిర్లక్ష్య వై ఖరికి నిరసనగా సోమవారం నుండి నిరసనలు, ఆందోళనలు చేయాలని డ్రైవర్లకు పిలుపుని చ్చారు.చాలీచాలని జీతాలతో డ్రైవర్ల కుటుంబా పోషణ ఇబ్బందికరంగా మారిందని ఆయన అ న్నారు.ఈ విషయమై పలుమార్లు విన్నవించిన పట్టించుకోవడంలేదని,రైస్ మిల్లు యాజమాను ల లారీలపై పనిచేస్తున్న డ్రైవర్ల వేతనాలు పెంచే ది,సమస్యలు పరిష్కరించేది ఎవరని ప్రశ్నించా రు.పని చేయించుకోవడం యాజమానుల వం తు అయితే వేతనాలు పెంచేది ఎవరని ప్రశ్నిం చారు.ఇప్పటికైనా రైస్ మిల్లు యాజమానులు ఆలోచించి డ్రైవర్ల వేతనాలు పెంచి,సమస్యలు పరిష్కరించాలని కోరారు.లేదంటే సీఐటీయూ ఆధ్వర్యంలో ఆందోళనలు ఉధృతం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సుల్తానాబాద్ మం డల కన్వీనర్ తాండ్ర అంజయ్య, రైస్ మిల్ లారీ డ్రైవర్ యూనియన్ అధ్యక్షులు పోగుల తిరుప తి కార్యదర్శి జంగం తిరుపతి రెడ్డి,మంజూర్ బేగు,మాతంగి శంకర్,సంతోష్,నాసర్, సంపత్ , మునీర్,మజర్, వాజీద్,తదితర లారీ డ్రైవర్ పాల్గొన్నారు.



## కెనాల్‌కు బుంగ... నీట మునిగిన పంటలు

**మంథని జూలై 28 (నినాదం న్యూస్):**
మంథని మండలము లోని కన్నాల గ్రామ శివారులో కెనాల్ కు బుంగ పడడం తో పలువురి రైతులకు చెందిన పంట పొలాలు నీట మునిగాయి. గుండారం రిజర్వాయర్ నుండి డీ 83 ఎల్ సిక్స్ కెనాల్ ద్వారా వచ్చే ఎస్సారెస్పీ కాల్వకు బుంగ పడటంతో కన్నాల గ్రామానికి చెందిన గుడిసె గట్టయ్య యాదవ్, రాజయ్య, కుమార్ కు చెందిన దాదాపుగా 10 ఎకరాల వరకు పంటలు నీట మునిగాయి. రైతులు గత మూడు రోజుల క్రితం నాటు వేశారు. ఒక్కసారిగా కెనాల్ నుండి నీరు రావడం తో పొలాలు పూర్తిగా నీట మునిగాయి. గతంలో కూడా ఎన్నోసార్లు కాల్వకు రిపేర్లు చేయాలని అడిగినా కూడా అధికారులు పట్టించుకోలేదని ఇప్పటికైనా ప్రభుత్వం రైతులకు నష్టం నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేస్తున్నారు. అదికారులు స్పందించి కెనాల్ కు మరమ్మత్తులు చేసి భవిష్యత్తులో మా పొలాలు మునగకుండా చేయాలని ఈ ప్రాంత రైతులు కోరుతున్నారు.



## హైటెక్ సిటీ కాలనీలో రహదార్లు అస్తవ్యస్తం




**మంచిగా టౌన్ జూలై 28 (నినాదం న్యూస్):**
మంచిర్యాల పట్టణం ప్రాంతంలో గల హైటెక్ సిటీ కాలనీలో నివసించే ప్రజలు దాదాపు అందరూ ఉన్నతమైన స్థాయిలో ఉండే వ్యక్తులు జీవనం సాగిస్తుంటారు. కానీ హైటెక్ సిటీలోని కాలనీలలో వివిధ మార్గాలు పగుళ్లతో వర్షపు నీటితో దర్శనమిస్తున్నాయి. హైటెక్ సిటీ కాలనీలో చెన్నూర్ ఎమ్మెల్యే వివేక్ సైతం నివాసం కలిగి ఉన్నారు. అలాగే భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షుడు వెర్రబెల్లి రఘునాథ్ సైతం నివాసగృహం కలిగి ఉన్నారు. ఇలాంటి ప్రముఖులు జీవించి కాలనీలలో రహదారి మార్గాలు ఈ దుస్థితిలో ఉంటే సామాన్య ప్రజలు జీవనం సాగించే కాలనీలో రహదారుల పరిస్థితి ఎలా ఉంటుందో ఊహించుకోవచ్చు. హైటెక్ సిటీ కాలనీకి వెళ్లడానికి రెండు మార్గాలు కలిగి ఉన్నాయి. స్థానిక మంచిర్యాల బస్టాండ్ వెనుక భాగం నుండి టూ టౌన్ సబ్ స్టేషన్ గుండా మార్గం ద్వారా హైటెక్ సిటీ కాలనీకి వెళ్ళవచ్చు. కానీ సబ్ స్టేషన్ ఆవరణలో రోడ్డు మార్గాలు గుంతలతో పగుళ్ళతో వర్షపు నీటితో నిండి ప్రమాదానికి ఆస్కారం ఇచ్చేలా ఉండడం గమనార్హం. ప్రతిరోజు వందల సంఖ్యలో ప్రజలు ఈ మార్గం గుండా ప్రయాణిస్తుంటారు. సామాన్య ప్రజలకు వాహనదారులకు అస్తవ్యస్తమైన రోడ్డు మార్గాల ద్వారా ప్రయాణించడం వలన ప్రమాదాలు జరిగితే ఆ ప్రమాదానికి బాధ్యులెవరు? పురపాలక సంఘం కమిషనర్? లేక? పురపాలక సంఘం చైర్పర్సన్? స్థానిక ఎమ్మెల్యే నా? ఈ విషయం ప్రజా ప్రతినిధులు వారితో పాటుగా పురపాలక సంఘం అధికారులు ప్రజలకు సమాధానం చెప్పాల్సిన అవసరం ఉంది. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు అధికారులు నిద్ర మేల్కొని రహదారి మరమ్మత్తులపై చర్యలు తీసుకుంటారని ప్రజలు ఆశిస్తున్నారు.

## భారీ వర్షాలకు కుప్ప కూలిన ఇళ్లు



**మంథని జూలై 28 (నినాదం న్యూస్):**
గత పది రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు మంథని మండలం కన్నాల గ్రామానికి చెందిన పోయిల రాయమల్లు, పోయిల రాములు కు చెందిన ఇళ్ళు కుప్ప కులాయి. ఇళ్ళు కూలిన సమయంలో ఇళ్లలో ఎవరు లేకపోవడంతో భారీ ప్రమాదం తప్పింది. నిరుపేద కుటుంబానికి చెందిన వీరి ఇళ్ళు కుప్ప కూలడం తో రోడ్డున పడ్డారని ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## నష్ట పరిహారం చెల్లించాలని మంత్రికి వినతి



**మంథని జూలై 28 (నినాదం న్యూస్):**
నేషనల్ గ్రీన్ హైవేలో భాగంగా భూములు కోల్పోతున్న ముత్తారం రైతులు రాష్ట్ర ఐటీ పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి శ్రీ దుద్దిళ్ళ శ్రీధర్ బాబును ఆదివారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా హైవే లో భాగంగా భూములు కోల్పోయిన రైతులు ఒక్కో ఎకరానికి 20 లక్షల రూపాయలు నష్టపరిహారం చెల్లించాలని వినతి పత్రం అందజేశారు. స్పందించిన మంత్రి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష కు ఫోన్ చేసి మంథని రామగిరి మండలాలకు సంబంధించిన రైతులకు నష్టపరిహారం చెల్లించే విదంగా ముత్తారం మండలం రైతులకు చెల్లించాలని తెలిపారు. దీనికి కలెక్టర్ సానుకూలంగా స్పందించినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు చొప్పరి సదానందం,మండల అధ్యక్షులు దొడ్డ బాలాజీ,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జంగ మోహన్ రెడ్డి, రైతులు పాల్గొన్నారు..

## ప్రతి మొక్కను కంటికి రెప్పలా కాపాడాలి -ఎఫ్.ఆర్.ఓ శ్రీనివాస్.



**మంథని జులై 28( నినాదం న్యూస్):**
ప్రతి మొక్కను కంటికి రెప్పలా కాపాడుకోవాలని మంథని ఎఫ్ఆర్ఓ శ్రీనివాస్ కోరారు. ఆదివారం మంథని మండలం వెంకటాపూర్ బిసి సంక్షేమ రెసిడెన్షియల్ పాఠశాలలో వన మహోత్సవ కార్యక్రమంలో మొక్కలు నాటారు. సందర్భంగా ఎఫ్ ఆర్ వో వి. శ్రీనివాస్ మాట్లాడుతూ పర్యావరణం పరిరక్షణ కొరకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని ఆయన సూచించారు ఈ కార్యక్రమంలో సెక్షన్ ఆఫీసర్ సోనీ కిరణ్ బీట్ ఆఫీసర్లు రామ్మూర్తి మెగా రాజు ప్రదీప్ పవన్ కుమార్, పంచాయతీ కార్యదర్శి సాగర్, పాఠశాల ప్రిన్సిపాల్ సిబ్బంది,అంగన్వాడీ టీచర్లు ఆశ వర్కర్లు, డ్వాక్రా గ్రూప్ మహిళలు గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## 21వ వార్డులో ఘనంగా బోనాల ఉత్సవాలు



**బెల్లంపల్లి జులై 28 (నినాదం న్యూస్):**
మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలోని 21వ వార్డు బూడిదగడ్డ బస్తీలోని ప్రజలు బోనాల జాతరను ఆదివారం ఘనంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా మహిళలు,పురుషులు,చిన్నారులు మంగళ స్నానాలు ఆచరించిన అనంతరం తమ తమ తొలి బోనాలు వండి బస్తీ వాసులు పోచమ్మ తల్లికి మొక్కులు చెల్లించుకున్నారు. వర్షాకాలంలో తమ ఇండ్లలోని పెద్దలకు,చిన్నారులకు ఎలాంటి వ్యాధు లు ప్రబలకుండా కాపాడాలని భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వార్డులోని పెద్దలు,చిన్నారులు,మహిళలు,వృద్ధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రహదారులను నాణ్యతతో నిర్మిస్తాం

రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచారశాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



**ఖమ్మం:**రాష్ట్రంలో పేదల అభివృద్ధే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తున్నదని రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచారశాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. ఖమ్మం జిల్లా కూసుమంచి మండలంలో సుమారు రూ.2.5 కోట్ల ఖర్చుతో నిర్మించనున్న కిష్టాపురం- తురకగూడెం, తురకగూడెం- చితల్‌తండా రహదారుల నిర్మాణాలకు, పాలేరులో సైడ్‌డ్రైన్ నిర్మాణానికి ఆదివారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లోని రహదారులను నాణ్యతతో నిర్మిస్తున్నట్లు తెలిపారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేసేందుకు కాంగ్రెస్ పార్టీ చిత్తశుద్ధితో పనిచేస్తున్నట్లు పేర్కొన్నారు. అనంతరం కూసుమంచిలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో 37మందికి రూ.8.16 లక్షల విలువైన సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. సీనియర్ కాంగ్రెస్ నాయకుడు నాగడ్ల నర్సింహారావు అనారోగ్యంతో మృతి చెందడంతో ఆదివారం జుజ్జుల్‌రావుపేటలోని ఆయన నివాసానికి వెళ్లి నివాళి అర్పించారు. కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు. ఆయా కార్యక్రమాల్లో అదనపు కలెక్టర్ మధుసూదన్‌నాయక్, ఎంపీపీలు బానోత్ శ్రీనివాస్, బోడా మంగీలాల్, ఇతర నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డి చెప్పినవన్నీ అసత్యాలే : కొప్పుల ఈశ్వర్



**హైదరాబాద్ :** వ్యవసాయ మోటర్లకు మీటర్ల గురించి సీఎం రేవంత్ రెడ్డి చెప్పినవన్నీ అసత్యాలే. స్మార్ట్ మీటర్ల ఒప్పందంతో విద్యుత్ వినియోగదారునికి గుదిబండగా మారనుందని గతం నుంచి కేసీఆర్ చెబుతూనే ఉన్నారని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు. అ సెంబ్లీలో స్మార్ట్ మీటర్లపై రేవంత్ రెడ్డి చేసిన అసత్యాలపై స్పందించారు. గతంలో ఆర్థికంగా రూ.30 వేల కోట్ల నష్టాన్ని భరిస్తూ కేంద్రం తెచ్చిన రైతు కంటక ప్రతిపాదనని బీఆర్ఎస్ ప్రభుత్వం తీవ్రంగా వ్యతిరేకించిందని గుర్తు చేశారు. కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు కేంద్ర ప్రభుత్వం కేసీఆర్ మేడపై కత్తి పెట్టి వ్యవసాయ పంపు సెట్లకు మీటర్లు బిగించాలని, ఎన్ని రకాలుగా ఒత్తిళ్ల కు గురిచేసినా తెలంగాణ రాష్ట్రంలో ఎట్టి పరిస్థితులో మోటర్లకు మీటర్లు పెట్టబోమని కరాఖండిగా తెల్చిచెప్పారన్నారు. సీఎం రేవంత్ రెడ్డి కావాలనే కేసీఆర్, బీఆర్ఎస్ పార్టీ పై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ గెలిస్తే మోటర్లకు మీటర్లు పెడతా రనే మాట నేడు నిజం కాబోతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ కుట్రలను తిప్పికొట్టి తెలంగాణను కాపాడుకోవాలన్నారు.

## ఢిల్లీలో జరిగింది...
# తెలంగాణలో కూడా జరగవచ్చు

### గోషామహల్ బీజేపీ ఎమ్మెల్యే రాజా సింగ్



**గోషామహల్:** ఢిల్లీలో జరిగిన ప్రమాదం తెలంగాణలో కూడా జరుగవచ్చని, తెలంగాణ ప్రభుత్వం దీనిపై దృష్టి పెట్టాలిని కోరుకుంటున్నానని గోషా మహల్ బీజేపీ ఎమ్మెల్యే రాజా సింగ్ అన్నారు. ఢిల్లీలో రావుస్ స్టడి సర్కిల్ లో సెల్లర్లో మునిగి ముగ్గురు చనిపోయారని తెలిపారు. తెలంగాణకు చెందిన తనీయా ఈ ఘటనలో మృతి చెందారని ఆవేదన వ్యక్తం చేశారు. తనియా కుటుంబ సభ్యులకు సపోర్ట్ చేయాలని తెలంగాణ ముఖ్యమంత్రిని కోరుతున్నా.. ఢిల్లీలో మాదిరిగా ఇల్లీగల్ కోచింగ్ సెంటర్లు హైదరాబాద్ లో నడుస్తున్నాయని తెలిపారు. గోషా మహల్‌లో ఇల్లీగల్ బిల్డింగ్స్ అనేకం ఉన్నాయని అన్నారు. టౌన్ ప్లానింగ్ విభాగంపై దృష్టి పెట్టాలన్నారు. గోషామహల్ లో ఇల్లీగల్ గోడౌన్స్ ఉన్నాయని పేర్కొన్నారు. టౌన్ ప్లానింగ్ అధికారులు.. బిల్డింగ్ ల దగ్గర నిలబడి డబ్బులు వసూలు చేస్తున్నారని తెలిపారు. టౌన్ ప్లానింగ్ విభాగంలో అవినీతిని కట్టడి చేయడానికి సీఎం రేవంత్ చర్యలు తీసుకోవాలని తెలిపారు. హైదరాబాద్ టౌన్ ప్లానింగ్ విభాగంపై రాజా సింగ్ మాట్లాడుతూ.. హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ అవినీతి కార్పొరేషన్ అన్నారు. టౌన్ ప్లానింగ్ అధికారులు లంచాలకు మరిగి ఇష్టారీతిన అనుమతులు ఇస్తున్నారని మండిపడ్డారు. ఢిల్లీలో కోచింగ్ సెంటర్ సెల్లార్ మునిగి ముగ్గురు చనిపోవడం బాధాకరం అన్నారు. అందులో తెలుగమ్మాయి కూడా ఉండటం ఇంకా బాధాకరం అని తెలిపారు. తాన్య కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉండాలని కోరారు. హైదరాబాద్ లోనూ ఇల్లీగల్ కోచింగ్ సెంటర్లు చాలా ఉన్నాయని, టౌన్ ప్లానింగ్ అధికారులు డబ్బులు తీసుకొని చూసి చూడనట్టు వదిలేస్తున్నారని అన్నారు. తన నియోజకవర్గంలో ఇల్లీగల్ నిర్మాణాలు నేను చూపిస్తా అన్నారు. కొత్తగా డైనమిక్ లేడీ కమిషనర్ వచ్చారు కొంచెం టౌన్ ప్లానింగ్ మీద దృష్టి పెడితే బాగుంటుందన్నారు. తెలంగాణలోను ఢిల్లీ లాంటి ప్రమాదాలు జరగకుండా సీఎం రేవంత్ రెడ్డి టౌన్ ప్లానింగ్ విభాగంపై ఫోకస్ పెట్టాలని కోరారు. ఢిల్లీలో కురిసిన వానలకు పాత రాజేంద్రనగర్‌లోని ఓ కోచింగ్ సెంటర్ బేస్‌మెంట్ ఒక్కసారిగా నీటితో నిండిపోయి ముగ్గురు విద్యార్థినులు మృతి చెందిన ఘటన తెలిసిందే..

## రోడ్లు బాగు చేయకుంటే పోరాటాలను ఉధృతం చేస్తాం

- నీరు నిలిచిన రోడ్ల పైన చేపలు పడుతూ సిపిఎం ఆధ్వర్యంలో వినూత్న నిరసన
- సిపిఎం నగర కార్యదర్శి గుడికందుల సత్యం



**కరీంనగర్, జులై 28(నినాదం న్యూస్):** స్థానిక కట్టరాంపూర్ లోని ఆటో స్టాండ్ నుండి కోతి రాంపూర్ వెళ్లే దారి చిరుజల్లులకే రోడ్ల పైన నీరు నిలిచి చెరువులను తలపిస్తున్నా యని సిపిఎం నగర కార్యదర్శి గుడికందుల సత్యం అన్నారు. సిపిఎం నగర కమిటీ ఆధ్వర్యంలో పాడైన రోడ్లపైన చేపలు పడుతూ విన్నూత్న నిరసన కార్యక్రమం చేప ట్టడం జరిగింది.ఈ సందర్భంగా సిపిఎం నగర కార్యదర్శి గుడికందుల సత్యం మాట్లాడుతూ, స్మార్ట్ సిటీగా ఎంపికైన కరీంనగర్‌లో చిరుజ ల్లులకు రోడ్లన్నీ జలమయం అవుతున్నాయని, 9వ డివిజన్ 32, 11 డివిజన్ లలో రోడ్లు బాగు చేస్తామని రెండు సంవత్సరాల క్రితం ఆగమే ఘాలమీద తవ్వి వదిలేసారని దీని మూలంగా రోడ్లన్నీ చెరువులను తలపిస్తున్నాయని అన్నారు. స్థానిక కట్టారాంపూర్ ప్రజల ఓట్లతో గెలిచిన ప్రజా ప్రతినిధులు రోడ్లు బాగు చేయడంలో నిర్లక్ష్యంగా వ్యవహ రిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. స్మార్ట్ సిటీగా ఎంపికైన కరీం నగర్‌కి సంవత్సరానికి కేంద్ర ప్రభుత్వం 100 కోట్లు, రాష్ట్ర ప్రభుత్వం 100 కోట్లు కేటాయిస్తున్నామని గొప్పలు చెప్పుకుంటున్నా రని, మరిది ఈ 200 కోట్లు ఎవరి జేబులు నింపుకుంటున్నారని ప్రశ్నించారు. కరీంనగర్ పట్టణంలో ఎమ్మెల్యే, కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ నగర అభివృద్ధికి నిధులు తీసుకురావడంలో విఫలమ య్యారని ఆగ్రహం వ్యక్తం చేశారు. స్మార్ట్ సిటీ నిధులను పక్కదారి పట్టిస్తూ కాంట్రాక్టర్లు, ప్రజాప్రతినిధులు కుమ్మక్కై జేబులు నింపుకుం టున్నారని అన్నారు. నాసిరకమైన రోడ్లు వేయడం ద్వారా కేబుల్ బ్రిడ్జి పలుమార్లు రోడ్డు పాడైందని,నగరంలో సుభాష్ నగర్, కిషన్ నగర్, ఆటోనగర్, తదితర ప్రాంతాలలో రోడ్లు అధ్వానంగా ఉన్నాయని, డ్రైనేజీ సౌకర్యం సరిగా లేదని పేరు గొప్ప ఊరు దిబ్బ అన్నట్టుగా కరీంనగర్ అభివృద్ధికి నోచుకోవడం లేదని అన్నారు. తక్షణమే నగర మేయర్, మున్సిపల్ అధికారులు స్పందించి రోడ్లను బాగు చేయాలని,ఎంపీ, కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ నగరంలోని రోడ్లను లేదంటే నగరవాసులను కలుపుకొని సిపిఎం ఆధ్వర్యంలో ప్రజా పోరాటాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నగర కమిటీ సభ్యులు పున్నం రవి, నాయకులు కోనేటి నాగమణి, గాజుల కనకరాజు,రాంపల్లి శ్రీనివాస్,ద్యావా అన్నపూర్ణ, రోజా, స్వరూప, లావణ్య,అనిల్,కృష్ణ, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

### ఆషాఢ బోనాలు తెలంగాణ
## సంస్కృతి ప్రతీకలు

రాష్ట్ర ప్రభుత్వం తరపున అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించిన డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్ రెడ్డి





**హైదరాబాద్, (నినాదం న్యూస్) :**ఆషాఢ బోనాలు తెలంగాణ సంస్కృతికి ప్రతికలుగా నిలుస్తున్నాయని గ్రేటర్ హైదరాబాద్ డిప్యూటీ మేయ ర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రాశస్త్యం కల్పించిందని చెప్పారు. అన్ని ఆలయాలకు ప్రభు త్వం తరపున ఆర్థిక సహాయ సహకారాలు ప్రతి ఒక గుడి కి దక్కు తుందన్నారు. ఆషాఢ బోనాల సందర్భంగా నాచారం లోని శ్రీ మహం కాళి దేవాలయం అమ్మవారికి టీ టీ యు సి రాష్ట్ర అధ్యక్షుడు మోతె శోభన్ రెడ్డితో కలిసి గ్రేటర్ హైదరాబాద్ నగర డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్ రెడ్డి గారి చేతుల మీదుగా పట్టు వస్త్రాలు సమ ర్పించారు. ఈ సందర్భంగా దేవాదాయ శాఖ మరియు ఆలయ కమి టీ సభ్యులు వారికి ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం డిప్యూటీ మేయర్ మాట్లాడుతూ.. మహంకాళి అమ్మవారి ఆశీస్సులు హైదరా బాద్ ప్రజలతోపాటు తెలంగాణవ్యాప్తంగా ఉండాలని ఆకాంక్షించారు. ఆ తల్లి ఆశీస్సులతో ప్రజలకు ఆయురారోగ్యాలతో పాటు అష్టైశ్వ ర్యాలు సమకూరాలని ప్రార్థించారు. ఈ సందర్భంగా డిప్యూటీ మేయ ర్ దంపతులు అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్ర మంలో దేవాదాయ శాఖ అధికారులు రామ దేవి, ఇనస్పెక్టర్ ప్రణీత్ ,టెంపుల్ కమిటీ సభ్యులు చైర్మన్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



*తెలంగాణ రాష్ట్ర సంస్కృతికి ప్రతీకగా బోనాల పండుగ సంబరాలు, ఆషాఢ మాసం లో ప్రతి ఒక్క ఆడపడుచుకు ఎంతో ప్రీతికరమని తెలి సింది, ఇందులో భాగంగా ఈరోజు బోనాల పండుగ సందర్భం గా తార్నాక లోని డిప్యూటీ మేయర్ క్యాంప్ కార్యాలయం నుండి హనుమాన్ నగర్ శ్రీ నల్లపోచము దేవాలయం వరకు కాలనీ వాసులతో కలిసి బోనాలు వస్త్రాలు తీసుకొని అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించిన గ్రేటర్ హైదరాబాద్ నగర డిప్యూటీ మేయర్ శ్రీమతి మోతే శ్రీలత శోభన్ రెడ్డి ఈ కార్యక్రమంలో హనుమాన్ నగర్ కాలనీ ప్రెసిడెంట్ మరియు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.*

## లక్కీ భాస్కర్ టైటిల్ ట్రాక్ విడుదల..



వివిధ భాషలలో సినిమాలు చేస్తూ, దేశవ్యాప్తంగా తనకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదిం చుకున్నారు మలయాళ స్టార్ దుల్కర్ సల్మాన్. తెలుగులోనూ “మహానటి”, “సీతా రామం” వంటి ఘన విజయాలను సొంతం చేసుకున్న ఆయన, ఇప్పుడు “లక్కీ భాస్కర్” అనే మరో వైవిధ్యమైన చిత్రంతో అలరించడానికి సిద్ధమవుతున్నారు. బ్లాక్ బస్టర్ డైరెక్టర్ వెంకీ అట్లూరి దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని, ప్రముఖ నిర్మాణ సంస్థ సితార ఎంటర్‌టైన్ మెంట్స్ భారీ స్థాయిలో నిర్మిస్తోంది. ”లక్కీ భాస్కర్” సినిమాలో బ్యాంక్ క్యాషియర్‌గా మును పెన్నడూ చూడని కొత్త లుక్‌లో దుల్కర్ సల్మాన్ కనిపిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన టీజర్, “శ్రీమతి గారు” గీతం విశేషంగా ఆకట్టుకొని, సినిమాపై అంచనాలను పెంచాయి. తాజాగా ఈ చిత్రం నుంచి టైటిల్ ట్రాక్ విడుదలైంది. జులై 28న దుల్కర్ సల్మాన్ పుట్టిన రోజు సందర్భంగా “లక్కీ భాస్కర్” నుంచి టైటిల్ ట్రాక్‌ను చిత్ర బృందం ఆవిష్కరించింది. గీత రచయిత రామజోగయ్య శాస్త్రి మరోసారి తన కలం బలం చూపించారు. “శభాష్ సోదరా.. కాలరెత్తి తిరగరా.. కరెన్సీ దేవి నిను వరించెరా” అంటూ తనదైన సాహిత్యంతో గీతాన్ని మరోస్థాయికి తీసుకెళ్లారు. కథానాయకుడి పాత్రను ఆవిష్కరించడంతో పాటు, శ్రోతలలో స్ఫూర్తి నింపేలా సాహిత్యాన్ని అందించారు. ప్రముఖ సంగీత దర్శకుడు జి.వి. ప్రకాష్ కుమార్ ఈ పాట కోసం 1980ల నాటి ఇండి-రాక్‌ని ప్రస్తుత తరానికి తగ్గట్టుగా స్వరపరిచారు. ఈ గీతం ప్రస్తుత గీతాలకు భిన్నంగా సరికొత్త అనుభూతిని ఇస్తుంది. వయసు, భాషతో సంబంధం లేకుండా సంగీత ప్రియులందరినీ ఆకట్టుకునేలా ఉంది. 1980-90ల కాలంలో, అసాధారణ విజయాన్ని సాధించిన ఒక సాధారణ బ్యాంక్ క్యాషియర్ యొక్క ప్రయాణాన్ని ”లక్కీ భాస్కర్” చిత్రంలో చూడబోతున్నాం. దుల్కర్ సల్మాన్ సినీ ప్రయాణంలో మరొక చిరస్మరణీయమైన చిత్రంలా నిలిచేలా దర్శకుడు వెంకీ అట్లూరి ఈ సినిమాని మలుస్తున్నారు. ఈ చిత్రంలో దుల్కర్ సల్మాన్ సరసన మీనాక్షి చౌదరి కథానా యికగా నటిస్తున్నారు. శ్రీకర స్టూడియోస్ సమర్పణలో సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూ న్‌ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య నిర్మిస్తున్న ఈ సినిమా సెప్టెంబర్ 7న ప్రపంచవ్యాప్తంగా భారీ స్థాయిలో విడుదల కానుంది.

## తెలుగు ఫిల్మ్ ఛాంబర్ కొత్త అధ్యక్షుడిగా భరత్ భూషణ్




తెలుగు ఫిల్మ్ ఛాంబర్ బైలా ప్రకారం ప్రస్తుత అధ్యక్షులు దిల్‌రాజు పదవి కాలం ముగి సింది. ఆ పదవికి ఈసారి అధ్యక్షుడిగా భరత్ భూషణ్ ఎన్నికయ్యారు. ఈ సారి ఫిల్మ్ ఛాంబర్ అధ్యక్ష పదవిని పంపిణీ రంగం నుంచి ఇచ్చారు. గతేడాది సినీ నిర్మాత అయిన దిల్ రాజుకు అవకాశం ఇచ్చారు. దిల్ రాజు పదవీ కాలం ముగియడంతో ఎన్నికలు నిర్వ హించారు. ఏడాదికోసారి తెలుగు ఫిల్మ్ ఛాంబర్ ఎన్నికలు నిర్వహిస్తుంటారు. మొత్తం సభ్యులు 48 మంది సభ్యులు, ఓటింగ్ లో పాల్గొన్న 46 మంది సభ్యులు తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. అందులో భరత్ భూషణ్ (29 ఓట్లు), ఠాగూర్ మధు (17 ఓట్లు)తో భరత్ భూషణ్ డిస్ట్రిబ్యూటర్ సెక్టార్ నుంచి అధ్యక్షుడిగా సభ్యులు ఎన్నుకున్నారు. మరోవైపు ఉపాధ్యక్ష పదవికి అశోక్‌కుమార్, వైవీఎస్ చౌదరి పోటీ పడుతున్నారు.ఉపాధ్యకుడు గా అశోక్ కుమార్ (28 ఓట్లు), వైవీఎస్ చౌదరి (18 ఓట్లు) నిర్మాతల నుంచి ఉపాధ్యక్షుడి ఎన్నికల జరుగుతున్నాయి. అధ్యక్ష, ఉపాధ్యక్షుడిని 48 మంది సభ్యులు ఎన్నుకుంటారు. ప్రొడ్యూసర్లు, ఎగ్జిబిటర్లు, డిస్ట్రిబ్యూటర్లు, స్టూడియో సెక్టార్‌లోని సభ్యులు తమ ఓటు హక్కును వినియోగించుకుంటున్నారు.

# ధనుష్ ‘రాయన్’ పైరసీ

### తమిళ్ రాకర్స్ అడ్మిన్ అరెస్ట్



సినీ ఇండస్ట్రీని ప్రస్తుతం పైరసీ అనే భూతం పట్టిపీడిస్తున్న విషయం తెలిసిందే. దీన్ని వదిలించేందుకు ఎంతమంది ప్రయత్నించినా.. సరైన పరిష్కారం దొరకట్లేదు. స్టార్ హీరోల సినిమాల నుంచి చిన్నసినిమాల వరకు ఈ పైరసీ భూతం తీవ్ర ప్రభావం చూపిస్తోంది. తాజాగా ధనుష్ నటించిన రాయన్ సినిమాకు కూడా పైరసీ బెడద తాకగా రాయన్‌ను పైరసీ చేస్తున్న తమిళ్ రాకర్స్ సభ్యుడిని తమిళనాడు పోలీసులు అరెస్ట్ చేశారు. ధనుష్ రాయన్ సినిమా పైరసీ వీడియోలు నెట్టింట హల్ చల్ చేస్తున్నాయి. దీంతో ఈ విషయంపై చిత్రబృందం సైబర్ పోలీసులకు కంప్లయిట్ ఇవ్వగా.. సైబర్ పోలీసులు దీని వెనుక తమిళ రాకర్స్ మాఫియా ఉన్నట్లు గుర్తించారు. అయితే తమిళనాడులో కాకుండా కేరళలో ఈ పైరసీని చేస్తున్నట్లు సమాచారం రావడంతో థియేటర్‌కు వెళ్లగా రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. తమిళ్ రాకర్స్ సైట్ అడ్మిన్ జెబ్ స్టీఫెన్‌రాజ్ తన ఫోన్‌లో రాయన్ చిత్రాన్ని రికార్డ్ చేస్తుండగా కేరళ సైబర్ క్రైమ్ పోలీసులు ఈరోజు అరెస్ట్ చేశారు. అనంతరం తమిళనాడు పోలీసులకు అప్పగించారు. మదురైకి చెందిన జెబ్ స్టీఫెన్‌రాజ్ కొత్త సినిమాలను అక్రమంగా ఇంటర్నెట్‌లో విడుదల చేసే తమిళ రాకర్స్‌లో సభ్యుడు. కేరళలోని తిరువనంతపురంలోని ఏరియాస్ థియేటర్‌లో సినిమా రికార్డింగ్ చేస్తుండగా జెబ్ స్టీఫెన్‌రాజ్‌ను కేరళ పోలీసులు అరెస్ట్ చేశారు. అయితే ఈ కేసు విచారణలో అతడు సంచలన విషయాలను వెల్లడించాడు. అతడు థియేటర్‌లో పైరసీ చేసే విధానంపైనా పోలీసులకు కీలక వివరాలు అందించారు. సినిమా విడుదల రోజే ఆరు నుంచి ఏడు వెనక వైపు సీట్లను తమిళ్ రాకర్స్ సైట్ సభ్యులు బుక్ చేస్తారని, మొబైల్ ఫోన్ బ్రైట్‌నెస్ తగ్గించి సీటుపై కప్ హోల్డర్‌పై మొబైల్ ఫోన్ పెట్టుకుని థియేటర్ వెనుక సీట్లో కూర్చుని సినిమాని కాపీ చేస్తారని పోలీసులు వెల్లడించారు.

# సౌత్ సినిమాల్లో బోల్డ్ సీన్స్ ఉండవు




లక్ష్మీ రాయ్.. ఈ అమ్మడు గుర్తుందా..? ఇప్పుడంటే లు స్పీడ్ తగ్గించింది కానీ ఒకానొక సమయంలో ఈ అమ్మడు తన అందాలతో అదరగొట్టింది. కాంచనమాల కేబుల్ టి.వి. అనే తో టాలీవుడ్ కు పరిచయం అయ్యింది. ఈ లో హీరోయిన్ గా నటించింది. లక్ష్మీ రాయ్.. ఈ అమ్మడు గుర్తుందా..? ఇప్పుడంటే లు స్పీడ్ తగ్గించింది కానీ ఒకానొక సమయంలో ఈ అమ్మడు తన అందాలతో అదరగొట్టింది. కాంచనమాల కేబుల్ టి.వి. అనే తో టాలీవుడ్ కు పరిచయం అయ్యింది. ఈ లో హీరోయిన్‌గా నటించింది. ఆలాగే నీకు నాకు, బాలయ్య బాబు అధినాయకుడు ల్లో నటించి ఆకట్టుకుంది. కానీ ఈ బ్యూటీ నటించిన లన్నీ ఆశించిన స్థాయిలో ఆకట్టుకోలేకపోయాయి. దాంతో స్పెషల్ సాంగ్స్ లో మెరిసింది ఈ ముద్దుగుమ్మ మెగాస్టార్ చిరంజీవి హీరోగా నటించిన ఖైదీ నెంబర్ 150 లో స్పెషల్ సాంగ్ లో మెరిసింది. వేర్ ఈజ్ ది వెంకటలక్ష్మీ, సిండ్రెల్లా , జనతాబార్ అనే ల్లో చేసింది. వీటితో పాటు తమిళ్ లో లారెన్స్ కాంచన లో నటించి ఆకట్టుకుంది. ప్రస్తుతం ఈ అమ్మడు చేతిలో ఆఫర్స్ పెద్దగా లేవు. కానీ సోషల్ మీడియాలో ఈ చిన్నది కుమ్మేస్తుంది. వరుసగా తన హాట్ హాట్ ఫోటోలు షేర్ చేస్తూ కుర్రకారుకు హీటు పుట్టిస్తుంది. కాగా తాజాగా లక్ష్మీ రాయ్ చేసిన కామెంట్స్ వైరల్‌గా మారాయి. ఓ ఇంటర్వ్యూలో లిప్ లాక్ సీన్ పై ఓ ప్రశ్నకు అదిరిపోయే సమాధానం ఇచ్చింది. సౌత్ ల్లో బోల్డ్ లిప్ లాక్ సీన్స్ తీయడం లేదని, బాలీవుడ్‌లో అలాంటి బోల్డ్ సీన్ లో నటించానని రాయ్ లక్ష్మి చెప్పుకొచ్చింది. ఈ కామెంట్స్ ఇప్పుడు వైరల్ అవుతున్నాయి.

## నినాదం సినిమా

## ఈ దేశాన్ని పీడిస్తుంది దరిద్రం కాదు సార్

### రవితేజ మిస్టర్ బచ్చన్ టీజర్



మాస్ మహారాజా రవితేజ టైటిల్ రోల్‌లో నటిస్తోన్న చిత్రం ‘మిస్ట ర్ బచ్చన్’ హరీష్ శంకర్ దర్శకత్వం వహిస్తున్నాడు. ఈ మూవీ టీజర్‌ను మేకర్స్ విడుదల చేశారు. ప్రేమాలయం సినిమాలో పాపులర్ పాటతో షురూ అయింది టీజర్. రవితేజ, భాగ్య శ్రీ బోర్సేలవ్ ట్రాక్ సన్నివేశాలు ఎంటర్‌టైనింగ్ సాగుతున్నాయి. ఈ దేశాన్ని పీడిస్తుంది దరిద్రం కాదు సార్.. నల్లధనం అంటూ సీరి యస్ మోడ్‌లో చెబుతున్న డైలాగ్స్ సినిమాపై క్యూరియాసిటీ పెంచుతున్నాయి. సక్సెస్,ఫెయిల్యూర్ చుట్టాల్లాంటివి.. వస్తుం టాయ్.. పోతుంటాయ్.. యాటిట్యూడ్ ఇంటిపేరు లాంటిది.. అది పోయేదాకా మనతోనే ఉంటుందని మాస్ మహారాజా స్టైల్ లో సాగుతున్న డైలాగ్స్ ఇంప్రెసివ్‌గా ఉన్నాయి. ఈ మూవీకి మిక్కీ జే మేయర్ మ్యూజిక్ అందిస్తుండగా.. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ పతాకంపై టీజీ విశ్వప్రసాద్ నిర్మిస్తున్నారు. రవితేజ బాలీ వుడ్ సూపర్ స్టార్ అమితాబ్‌బచ్చన్‌కు వీరాభిమాని అని తెలి సిందే. మాస్ మహారాజా తాజా చిత్రానికి మిస్టర్ బచ్చన్ టైటిల్ పెట్టడంతో సినిమాపై అంచనాలు పెరిగిపోతున్నాయి. ఈ చిత్రం లో కథానుగుణంగా రవితేజ బిగ్ బీ అభిమానిగా కనిపించ నున్నాడని సమాచారం.

Printed, Published & Owned by B. Srinivas, Printed at Sree Seshasai EnterprisesPlot no. 98/1, Co-operative Industrial Estate,Gandhi Nagar, near Balanagar Medchel -Malkajgiri Dist.Hyderabad 500037 (T.S). Published at Plot S11, 3rd Floor, Ballard estate Margadarshi building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B. Srinivas, RNI NO. APTEL /2003/11288, CELL : +91 80742 79741